# మరో ఉదయం

TELUGU DAILY & NEWS CHANNEL

సంపుటి : 09 సంచిక : 25 పేజీలు : 08, వెల రూ. 5రూ/ గురువారం - 16 - జనవరి- 2025

## మంత్రి లోకేష్‌తో మంచు మనోజ్ భేటీ

విద్య, ఐటీశాఖ మంత్రి నారా లోకేష్‌తో మంచు మనోజ్ భేటీ అయ్యారు. కాగా.. గత రోజులుగా మంచు ఫ్యామిలీలో జరిగిన పరిణామాలు తీవ్ర రచ్చకు దారి తీసిన విషయం తెలిసిందే.

మోహన్ బాబు తనయులు మంచు మనోజ్, మంచు విష్ణు మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితి నెలకొంది.



చిత్తూరు, : హీరో మంచు మనోజ్ బుధవారం నారావారిపల్లెకు చేరుకున్నారు. విద్య, ఐటీశాఖ మంత్రి నారా లోకేష్‌తో మంచు మనోజ్ భేటీ అయ్యారు. కాగా.. గత రోజులుగా మంచు ఫ్యామిలీలో జరిగిన పరిణామాలు తీవ్ర రచ్చకు దారి తీసిన విషయం తెలిసిందే. మోహన్ బాబు తనయులు మంచు మనోజ్, మంచు విష్ణు మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితి నెలకొంది. నిన్నటి నుంచి మోహన్ బాబు కాలేజీ వద్ద, నారావారిపల్లె వరకు మిగతా 2లో

## అప్పుడు తీసుకున్న నిర్ణయాన్ని కాంగ్రెస్ గుర్తు చేసుకోవాలి



దిల్లీ ఎన్నికల నేపథ్యంలో ఇండియా కూటమిలో భాగమైన కాంగ్రెస్ , ఆమ్‌ఆద్మీ పార్టీల మధ్య విభేదాలపై కూటమి నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఇక్కడ ఆప్‌నకు బలం ఉంది కాబట్టి ఇండియా నేతలు ఆప్‌నకు మద్దతిస్తే బాగుంటుందన్న అభిప్రాయం వ్యక్తం చేశారు.

దిల్లీ: దిల్లీ ఎన్నికల నేపథ్యంలో ఇండియా కూటమిలో భాగమైన మిగతా 2లో

నౌకాదళంలోకి ఐఎన్ఎస్ సూరత్, నీలగిరి, వాఘ్‌షీర్..

## జాతికి అంకితం చేసిన మోదీ

భారత నౌకాదళ అమ్ముల పొదిలో మరో మూడు అస్త్రాలు చేరాయి.

అధునాతన యుద్ధ నౌకలు, ఐఎన్ఎస్ సూరత్, ఐఎన్ఎస్ నీలగిరి, జలాంతర్గామి ఐఎన్ఎస్ వాఘ్‌షీర్‌లను బుధవారం నౌకాదళంలో చేర్చుకున్నారు.

ముంబయిలోని నేవల్ డాక్యార్డ్లో జరిగిన ఈ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ హాజరై.. యుద్ధ నౌకలను జాతికి అంకితం చేశారు.



ముంబయి: భారత నౌకాదళ అమ్ముల పొదిలో మరో మూడు అస్త్రాలు చేరాయి. అధునాతన యుద్ధ నౌకలు, ఐఎన్ఎస్ సూరత్, ఐఎన్ఎస్ నీలగిరి, జలాంతర్గామి ఐఎన్ఎస్ వాఘ్‌షీర్‌లను బుధవారం నౌకాదళంలో చేర్చుకున్నారు. మిగతా 2లో

## చిన్న గ్రూపులుగానే దాడులు చేయండి



రష్యా తరఫున ఉక్రెయిన్‌పై యుద్ధం చేసేందుకు బరిలోకి దిగిన ఉత్తర కొరియా సైనికులకు వారి దేశం నుంచి స్పష్టమైన ఆదేశాలు అందుతున్నాయి.

రష్యా తరఫున ఉక్రెయిన్‌పై యుద్ధం చేసేందుకు బరిలోకి దిగిన ఉత్తర కొరియా సైనికులకు వారి దేశం నుంచి స్పష్టమైన ఆదేశాలు అందుతున్నాయి.దీనికి సంబంధించిన పత్రాలను ఇటీవల ఉక్రెయిన్ దళాలు స్వాధీనం చేసుకొని.. కొన్నింటిని 'రేడియో ఫ్రీ ఆసియా'కు చూపించాయి. తమ ప్రభుత్వం నుంచి వచ్చిన మౌఖిక ఆదేశాలను వారు పత్రాలపై రాసుకొన్నట్లు భావిస్తున్నారు. మిగతా 2లో

## ఎట్టకేలకు దక్షిణ కొరియా అధ్యక్షుడి అరెస్ట్

మార్షల్ లాను ప్రకటించి పీకల మీదికి తెచ్చుకున్న యూన్ సుక్ యోల్

ఈ తెల్లవారుజామున అరెస్ట్ చేసిన అధికారులు

అరెస్ట్ అయిన తొలి సిట్టింగ్ అధ్యక్షుడిగా యూన్ రికార్డు



అభిశంసనకు గురైన కొరియా అధ్యక్షుడు యూన్ సుక్ యోల్ అరెస్టయ్యారు. గతేడాది డిసెంబర్ 3న మార్షల్ లా ప్రకటించి చట్టాన్ని ఉల్లంఘించారన్న ఆరోపణలపై మిగతా 2లో

## రాష్ట్రంలో రెడ్‌బుక్ పాలన



- తీవ్రంగా గాయపడిన ఆఫీసు సిబ్బంది
- గుంటూరులోని పెదకూరపాడు మాజీ ఎమ్మెల్యే , వైఎస్సార్‌సీపీ నేత నంబూరు శంకరరావు కార్యాలయంపై రాత్రి 7 గంటల సమయంలో కంభంపాడు గ్రామానికి చెందిన కొందరు విచక్షణారహితంగా దాడి చేశారు.
- ఒక్కసారిగా శంకరరావును, ఆయన కుటుంబ సభ్యులను దుర్భాషలాడుతూ రెచ్చగొట్టే ప్రయత్నం చేశారు.

గుంటూరు : గుంటూరులోని పెదకూరపాడు మాజీ ఎమ్మెల్యే , మిగతా 2లో

## సేంద్రియ సాగుకు తానే శ్రీకారం చుట్టా

**కాలం మారినా తరగని అనుబంధాల సంపద మనది**

**కనుమ శుభాకాంక్షలు తెలిపిన చంద్రబాబు, లోకేశ్**

కనుమ పండుగను పురస్కరించుకుని ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలకు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ శుభాకాంక్షలు తెలిపారు.

కనుమ పండుగ మీ కుటుంబంలో సంతోషం నింపాలన్న చంద్రబాబు

పశువులను పూజించే పండుగ కనుమ అన్న లోకేశ్

కొత్త వ్యవస్థకు శ్రీకారం చుడితే దుష్ప్రచారం చేస్తున్నారు

వైసీపీ నేతలు బురదచల్లే కార్యక్రమాలు మానుకోవాలని హితవు

సేంద్రియ సాగుకు తానే శ్రీకారం చుట్టానని వెల్లడి


ఇప్పుడు ప్రపంచ దేశాలన్నీ ప్రకృతి సేద్యం వైపు చూస్తున్నాయని అన్నారు.

రాష్ట్రంలో సేంద్రియ సాగుకు తానే శ్రీకారం చుట్టానని తెలిపారు.

ఏపీలో సేంద్రియ సాగును మరింత ప్రోత్సహిస్తామని చెప్పారు.

రాష్ట్రంలో సేంద్రియ సాగును మరింత ప్రోత్సహిస్తామని స్పష్టీకరణ

జర్నలిస్ట్ గోపాల ప్రసాద్ మృతి పట్ల సీఎం చంద్రబాబు సంతాపం



సీనియర్ పాత్రికేయులు గోశాల ప్రసాద్ మృతి పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్‌సంతాపం ప్రకటించారు.ఈ సందర్భంగా విడివిడిగా ప్రత్యేక ట్వీట్లు చేశారు. సీఎం చంద్రబాబు.. నాలుగు దశాబ్దాల పాటు జర్నలిస్టుగా, రాజకీయ విశ్లేషకునిగా సేవలందించి సమాజ హితం కోసం పాటుపడిన గోశాల ప్రసాద్ విచారకరమని అన్నారు. అలాగే గత ప్రభుత్వ విధ్వంసకర పాలనపై దైర్యంగా గళమెత్తిన ప్రసాద్ లోతైన విశ్లేషణలతో తనదైన ముద్ర వేస్తూ ప్రజాపక్షాన పనిచేసారని కొనియాడారు. ఇక ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ.. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.అలాగే నారాలోకేష్ స్పందిస్తూ.. గోశాల ప్రసాద్ మృతి దిగ్భ్రాంతికి గురిచేసిందని, నాలుగు దశాబ్దాలుగా వివిధ దినపత్రికల్లో పనిచేసిన ప్రసాద్ అందరికీ సుపరిచితులని తెలిపారు. అలాగే టీవీ చర్చా కార్యక్రమాల్లో పాల్గొని తనదైన విశ్లేషణలతో గత ప్రభుత్వ విధ్వంస విధానాలను తీవ్రంగా నిరసించారని, ప్రజల పక్షాన నిలిచి వారి అభ్యున్నతికి కృషిచేశారని కీర్తించారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరకుంటూ.. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానని ఎక్స్ లో రాసుకొచ్చారు.

సీనియర్ పాత్రికేయులు గోశాల ప్రసాద్ మృతి పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్‌సంతాపం ప్రకటించారు.ఈ సందర్భంగా విడివిడిగా ప్రత్యేక ట్వీట్లు చేశారు. మిగతా 2లో

## మోహన్ భగవత్ టెర్రరిస్టులా మాట్లాడుతున్నారు



- ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ చేసిన వ్యాఖ్యలపై.. ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో మండిపడ్డారు.
- అయోధ్య రామమందిర ప్రతిష్టాపన రోజే నిజమైన స్వాతంత్ర్యం పొందామని అన్నారు.
- దీంతో ఆయన వ్యాఖ్యలపై దేశ వ్యాప్తంగా ఉన్న కాంగ్రెస్ నేతలు తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు.

ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ చేసిన వ్యాఖ్యలపై.. ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో మండిపడ్డారు.


## మోకాళ్లపై కూర్చొని నిరసన తెలిపిన మంత్రి పొన్నం



- హుస్నాబాద్ నియోజకవర్గం భీమదేవరపల్లి మండలం కొత్తకొండ వీరభద్ర స్వామి సంక్రాంతి జాతరలో మంత్రి పొన్నం ప్రభాకర్ నిరసన తెలిపారు.
- జాతర సందర్భంగా కొందరు పోలీసు ఉన్నతాధికారులు ఏర్పాట్లు సరిగా చేయకుండా నిర్లక్ష్యం వహించారని పలువురు భక్తులు ఫిర్యాదు చేశారు.

హన్మకొండజిల్లా: హుస్నాబాద్ నియోజకవర్గం భీమదేవరపల్లి మండలం కొత్తకొండ వీరభద్ర స్వామి సంక్రాంతి జాతరలో మంత్రి పొన్నం ప్రభాకర్ నిరసన తెలిపారు. మిగతా 2లో

## టీజీ ఎప్‌సెట్ తేదీలు ఖరారు.. మే 2 నుంచి 5 వరకు ఇంజినీరింగ్ పరీక్షలు



Telangana Council of Higher Education
(A Statutory Body of the Government of Telangana)
Opp: Mahavir Hospital, Mahavir Marg, Masabtank, Hyderabad- 500028.
Ph : 040-35175435
Website: www.tgche.ac.in, E-mail: secretary@tgche.ac.in, secretarytgche@gmail.com

PROF. SRIRAM VENKATESH
SECRETARY

15th January 2025

PRESS NOTE

Schedule of TG Common Entrance Tests-2025 (TG CETs-2025)
For admissions into Professional Courses

Prof. V. Balakista Reddy, Chairman, TGCHE, the Competent Authority has announced the following dates for conduct of Computer Based Tests (CBTs) of TG Common Entrance Tests (TG CETs-2025) to be conducted for the academic year 2025-26 in the State of Telangana.

Schedule of Computer Based Tests (CBTs)

| S. No | Name of the CET | Course | Conducting University | Date(s) of Test |
|---|---|---|---|---|
| 1. | TG EAPCET | B.E, B.Tech, B.Pharm, B.Plg, Pharm-D | JNTUH | 29th & 30th April 2025 (Agriculture & Pharmacy) 2nd to 5th May 2025 (Engineering) |
| 2. | TG ECET | 2nd year lateral entry into B.E, B.Tech, B.Pharm | Osmania | 12th May 2025 |
| 3. | TG Ed.CET | B.Ed | Kakatiya | 1st June 2025 |
| 4. | TG LAWCET | 3 year and 5 year LLB | Osmania | 6th June 2025 |
| 5. | TG PGLCET | LLM | | |
| 6. | TG ICET | MBA & MCA | MGU | 8th & 9th June 2025 |
| 7. | TG PGECET | ME, M.Tech, M.Pharm M.Plg,M.Arch.&Pharm-D(PB) | JNTUH | 16th to 19th June 2025 |
| 8. | TG PECET | U.G.D.P.Ed & B.P.Ed | Palamuru | 11th to 14th June 2025 (Physical Efficiency & Skill Test) |

Detailed Notification containing schedule, eligibility to apply, registration fee payable etc., will be announced by the concerned CET Conveners in due course of time.

SECRETARY

To
All the Electronic & Print Media with a request to publish the same

తెలంగాణ ఉన్నత విద్యామండలి కీలక ప్రకటన విడుదల చేసింది.

2025-26 విద్యాసంవత్సరానికి సంబంధించి ఆయా కోర్సుల్లో ప్రవేశాల నిమిత్తం నిర్వహించే ప్రవేశ పరీక్షల తేదీలను ఖరారు చేసింది.

హైదరాబాద్ : తెలంగాణ ఉన్నత విద్యామండలి కీలక ప్రకటన విడుదల చేసింది. మిగతా 2లో

## అందుకే కౌశిక్‌రెడ్డిని అరెస్ట్ చేశారు

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బీఆర్ఎస్ నేతలపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిను రేవంత్ ప్రభుత్వం అక్రమంగా అరెస్ట్ చేసిందని మండిపడ్డారు.

ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని రైతు కూలీ[redacted]



అమలు చేయాలని మాజీమంత్రి బీఆర్ఎస్ నేత హరీష్ రావు డిమాండ్ చేశారు.

ఉమ్మడి మెదక్ జిల్లా సమీక్షా సమావే[redacted]్చువల్ గా

హాజరైన హరీష్ రావు.. పలు కీలక వ్యాఖ్యలు చేశారు.

హైదరాబాద్ :ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని రైతు కూలీలందరికీ అమలు చేయాలని మాజీమంత్రి బీఆర్ఎస్ నేత హరీష్ రావు డిమాండ్ చేశారు.

మిగతా 2లో

## తచిన్న గ్రూపులుగానే దాడులు చేయండి

మొదటి పేజీ తరువాయి

వీటితోపాటు వారి కుటుంబసభ్యుల ఫొటోలను గుర్తించారు. తాము చూసుకోవడానికి వీలుగా వాటిని తెచ్చుకొన్నట్లు భావిస్తున్నారు. న్యూయార్క్‌లో పనిచేసే కొరియా డెస్క్ డైరెక్టర్ లీ సియోంగ్‌మిన్ మాట్లాడుతూ.. ఉత్తర కొరియా సైన్యంలో అంతర్గత పరిస్థితులను తెలిపే కీలక పత్రాలుగా అవి ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈ పత్రాల్లో ఆ దేశానికి చెందిన 94వ బ్రిగేడ్ యుద్ధ అనుభవం, పాఠాలు ఉన్నాయి. పెద్దపెద్ద బృందాలుగా ఏర్పడి దాడులు చేయొద్దని వాటిల్లో స్పష్టంగా ఉంది. ఇద్దరు లేదా ముగ్గురు సైనికులు గ్రూప్‌గా ఏర్పడి ఆపరేషన్లు నిర్వహించాలని స్పష్టంగా ఉంది. ఇలా చేస్తే ప్రత్యర్థి శతఘ్ని దళాల ప్రభావం గణనీయంగా తగ్గిపోతుందని అందులో వివరించారు. పోరాటం జరుగుతున్న వేళ సహచరులు గాయపడినా పట్టించుకోవద్దని.. ముందుకే వెళ్లాలని వాటిల్లో ఉన్నాయి.బందీలుగా మారడం కంటే.. ఆత్మాహుతి దాడులను మార్గంగా ఎంచుకొంటున్నారు. తాజాగా ఇలాంటి ఘటనను ఉక్రెయిన్ స్పెషల్ ఆపరేషన్ ఫోర్స్ దళాలు బయటపెట్టాయి. కస్క్ రీజయన్‌లోని మంచు భూముల్లో ఆ దళాలు మృతదేహాల కోసం గాలిస్తున్నప్పుడు ఇలాంటి ఘటనలు చోటుచేసుకొంటున్నాయి. ఒకచోట దాదాపు డజను మంది ఉత్తర కొరియా సైనికుల మృతదేహాలు కనిపించాయి. ఉక్రెయిన్ దళాలు అక్కడికి వెళ్లి పరిశీలించగా.. వారిలో ఒకరు జీవించే ఉన్నట్లు గుర్తించారు. అతడు కీవ్ బలగాలు దగ్గరకు వచ్చినపుడు చేతిలోని గ్రనేడ్‌ను పేల్చుకొని ఆత్మహుతికి పాల్పడ్డాడు. రష్యా కోసం ఉక్రెయిన్ దళాలు ఏ స్థాయిలో పనిచేస్తున్నాయనే విషయాన్ని ఈ ఘటన చెబుతోంది. ఉ.కొరియా సైనికులు బందీలుగా మారకుండా చూసుకోవాలని స్పష్టంగా చెప్పి బ్రెయిన్ వాష్ చేసినట్లు తెలుస్తోంది. ఈ ఆత్మాహుతి దాడులు కీవ్‌కు కొత్త తలనొప్పులు తెచ్చిపెడుతున్నాయి. ఆత్మహత్య చేసుకోవడం తమ దేశ సైనికులు చేసే పనే అని ఉ.కొరియా నుంచి 2022లో పారిపోయి వచ్చిన కిమ్ అనే యువకుడు వెల్లడించాడు. అతడు ఉత్తర కొరియా సైన్యం కోసం రష్యాలో దాదాపు ఏడేళ్లపాటు పనిచేశాడు. కుటుంబాలను వదిలివచ్చే యువకులంతా కిమ్ జోంగ్ ఉన్ కోసం ప్రాణాలు వదిలేందుకు సిద్ధపడినవారేనని అతడు ఓ ఆంగ్ల వార్తా సంస్థకు తెలిపాడు. అంతేకాదు.. యుద్ధ బందీలుగా దొరికిన వారిని ఉత్తర కొరియాలో ద్రోహులుగా చూస్తారు.

## ఎట్టకేలకు దక్షిణ కొరియా అధ్యక్షుడి అరెస్ట్

మొదటి పేజీ తరువాయి

బుధవారం అధికారులు ఆయనను అరెస్ట్ చేశారు. కొన్ని వారాలుగా ఆయన తన హిల్‌సైడ్ రెసిడెన్స్‌లో ప్రైవేటు సెక్యూరిటీని పెట్టుకుని నివసిస్తున్నారు. నేడు అక్కడే ఆయనను అరెస్ట్ చేసిన అధికారులు ఇంటి నుంచి భారీ భద్రత మధ్య తీసుకెళ్తున్న దృశ్యాలు సోషల్ మీడియాకెక్కాయి. ఈ తెల్లవారుజామున యూన్ ఇంటికి దాదాపు 3 వేల మందికిపైగా పోలీసులు, అవినీతి నిరోధక విచారణాధికారులు చేరుకున్నారు. ఈ క్రమంలో యూన్‌ను అదుపులోకి తీసుకోకుండా ఆయన మద్దతుదారులు నిలువరించే ప్రయత్నం చేశారు. యూన్‌ను అక్రమంగా అదుపులోకి తీసుకోవడంతోపాటు బహిరంగంగా అవమానిస్తున్నారంటూ అధికారులతో ఆయన లాయర్లు వాగ్వివాదానికి దిగారు. కాగా, అధికారంలో ఉన్న దక్షిణ కొరియా అధ్యక్షుడిని అదుపులోకి తీసుకోవడం ఇదే తొలిసారి.అత్యంత శక్తిమంతమైన ప్రజాస్వామ్య దేశాలలో ఒకటైన దక్షిణ కొరియాలో అధ్యక్షుడు యూన్ అకస్మాత్తుగా ప్రకటించిన మార్షల్ లా ప్రజలను దిగ్భ్రాంతికి గురిచేసింది. దేశంలో రాజకీయ గందరగోళానికి గురిచేసింది. దీంతో డిసెంబర్ 14న చట్ట సభ్యులు ఆయనకు వ్యతిరేకంగా ఓటు వేసి పదవి నుంచి అభిశంసించారు.

## మోకాళ్లపై కూర్చొని నిరసన తెలిపిన మంత్రి పొన్నం

మొదటి పేజీ తరువాయి

జాతర సందర్భంగా కొందరు పోలీసు ఉన్నతాధికారులు ఏర్పాట్లు సరిగా చేయకుండా నిర్లక్ష్యం వహించారని పలువురు భక్తులు ఫిర్యాదు చేశారు. ఈ విషయాన్ని వీరభద్రస్వామి ఆలయ కమిటీ మంత్రి దృష్టికి తీసుకెళ్లింది. దీంతో అలిగిన మంత్రి పోలీసు అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేశారు. ఆలయ గెస్ట్‌హౌజ్ వద్ద నేలపై కూర్చొని అధికారుల తీరుపై నిరసన తెలిపారు. అనంతరం జరిగిన మీడియా సమావేశంలోనూ మోకాళ్లపై నిలబడి తన అసహనాన్ని వెల్లడించారు. కాగా,హైదరాబాద్ ఇంఛార్జ్‌గా మంత్రిగా ఉన్న పొన్నం ప్రభాకర్ గతేడాది హైదరాబాద్‌లో బోనాల ఉత్సవాల సందర్భంగా బల్కంపేట రేణుక ఎల్లమ్మ ఆలయంలో అధికారులపై అలిగి గుడిలోనే బైఠాయించారు.తనకు, జీహెచ్‌ఎంసీ మేయర్‌కు ప్రోటోకాల్ పాటించలేదని అధికారులపై తన నిరసనను తెలిపారు. అనంతరం అధికారులు బుజ్జగించిన తర్వాత పొన్నం అలకవీడడం గమనార్హం. సొంత హుస్నాబాద్ నియోజకవర్గంలోని కొత్తకొండ జాతరలోనూ తాజాగా పొన్నం అధికారులపై బహిరంగంగానే తన అసహనాన్ని తెలపడం చర్చనీయాంశమైంది.

## టీజీ ఎప్‌సెట్ తేదీలు ఖరారు..
## మే 2 నుంచి 5 వరకు ఇంజినీరింగ్ పరీక్షలు

మొదటి పేజీ తరువాయి

2025-26 విద్యాసంవత్సరానికి సంబంధించి ఆయా కోర్సుల్లో ప్రవేశాల నిమిత్తం నిర్వహించే ప్రవేశ పరీక్షల తేదీలను ఖరారు చేసింది. ఈ మేరకు పరీక్ష తేదీలను ఉన్నత విద్యామండలి వెల్లడించింది.బీఈ, బీటెక్, బీ ఫార్మసీ, ఫార్మ్ డీ వంటి కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే టీజీ ఎప్‌సెట్ పరీక్షలను ఏప్రిల్, మే నెలలో నిర్వహించనున్నారు. అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సులకు సంబంధించి ఏప్రిల్ 29, 30 తేదీల్లో, ఇంజినీరింగ్ కోర్సులకు మే 2 నుంచి 5వ తేదీ వరకు కంప్యూటర్ బేస్డ్ విధానంలో నిర్వహించనున్నారు.టీజీ ఈసెట్ ప్రవేశ పరీక్షను మే 12, టీజీ ఎడ్‌సెట్‌ను జూన్ 1, టీజీ లాసెట్, ఎల్ఎల్ఎం కోర్సులకు జూన్ 6, ఐసెట్ పరీక్షలను జూన్ 8, 9 తేదీల్లో, టీజీ పీజీఈసెట్ పరీక్షలను జూన్ 16 నుంచి 19 వరకు, టీజీ పీఈసెట్ ప్రవేశ పరీక్షలను జూన్ 11 నుంచి 14 వరకు నిర్వహించనున్నట్లు ఉన్నత విద్యామండలి ప్రకటించింది.ఈ ఏడాది తెలంగాణ కామన్ ఎంట్రన్స్ పరీక్షల షెడ్యూల్ విడుదలైంది. ఈ మేరకు రాష్ట్ర ఉన్నత విద్యామండలి బుధవారం(జనవరి15) ఒక ప్రకటన విడుదల చేసింది. ఏప్రిల్ 29, 30 న అగ్రికల్చర్, ఫార్మసీ మే 2 నుంచి 5వరకు ఇంజనీరింగ్, మే 12న ఈ సెట్, జూన్ 1న ఎడ్ సెట్,జూన్ 6న లా సెట్, పీజీ ఎల్.సెట్‌జూన్ 8,9 న ఐసెట్,జూన్ 16 నుంచి 19 వరకు పీజీ ఈసెట్,జూన్ 11 నుంచి 14 వరకు పీ సెట్ పరీక్షలు నిర్వహించనున్నారు. ఈ పరీక్షలకు జేఎన్‌టీయూ(హెచ్),ఉస్మానియా యూనివర్సిటీ, కాకతీయ యూనివర్సిటీలు కన్వీనర్‌లుగా వ్యవహరించనున్నాయి. పలు ఉన్నత విద్య కోర్సుల్లో ప్రవేశానికి ఈ పరీక్షలు ప్రతి ఏటా నిర్వహిస్తారు.

## మోహన్ భగవత్
## టెర్రరిస్టులా మాట్లాడుతున్నారు

మొదటి పేజీ తరువాయి

ఇటీవల మోహన్ భగవత్ ఓ సమావేశంలో మాట్లాడుతూ.. అయోధ్య రామమందిర ప్రతిష్టాపన రోజే నిజమైన స్వాతంత్ర్యం పొందామని అన్నారు. దీంతో ఆయన వ్యాఖ్యలపై దేశ వ్యాప్తంగా ఉన్న కాంగ్రెస్ నేతలు తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు. ఇందులో భాగంగా ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల స్పందిస్తూ..మోహన్ భగవత్ టెర్రరిస్టులా మాట్లాడుతున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. వీరు చేస్తున్న దేశద్రోహ వ్యాఖ్యలను ప్రజలు గమనించాలని కోరారు. అలాగే బీజేపీ, దేశ స్వాతంత్ర్యం కోసం ఎలాంటి పోరాటాలు చేయలేదని, అందుకే 1947 లో కాకుండా రామ్ మందిర్ కట్టినప్పుడు ఈ దేశానికి స్వాతంత్రం వచ్చిందని మాట్లాడుతున్నారని ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల తీవ్ర మండిపడ్డారు.

## రాష్ట్రంలో రెడ్‌బుక్ పాలన

మొదటి పేజీ తరువాయి

వైఎస్సార్‌సీపీ నేత నంబూరు శంకరరావు కార్యాలయంపై రాత్రి 7 గంటల సమయంలో కంభంపాడు గ్రామానికి చెందిన కొందరు విచక్షణారహితంగా దాడి చేశారు. ఒక్కసారిగా శంకరరావును, ఆయన కుటుంబ సభ్యులను దుర్భాషలాడుతూ రెచ్చగొట్టే ప్రయుత్నం చేశారు. కార్యాలయంలోనే ఉన్న కార్యకర్త నరేంద్రపై విచక్షణ రహితంగా కర్రలు, రాళ్లతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. కార్యాలయం ఆవరణలో ఉన్న ఫ్లెక్సీలను చించివేసి శంకరరావు , ఆయన సతీమణిపై దుర్భాషలాడుతూ తీవ్రంగా భయభ్రంతులకు గురిచేశారు.ఈ విషయమై శంకరరావు నల్లపాడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. తీవ్రంగా గాయపడిన నరేంద్రను గుంటూరు జీజీహెచ్‌కి తరలించారు. నంబూరు శంకరరావు మాట్లాడుతూ ఇలాంటి దాడులు ప్రజాస్వామ్యంలో సరికాదన్నారు. కావాలనే దాడులకు పాల్పడ్డారని ఇకపై ఇలాంటివి సహించేదే లేదన్నారు. ఇదిలా ఉండగా, పల్నాడు జిల్లా పెదకూరపాడు నియోజకవర్గంలో అధికారంలోకి రాకముందు నుంచి తెలుగుదేశం అరాచాకాలకు అడ్డు లేకుండాపోయింది. పెదకూరపాడు నియోజకవర్గ సీటు దక్కించుకున్న భాష్యం ప్రవీణ్ గెలిచిన తరువాత పెద్ద ఎత్తున , ఇసుక మాఫియా నడుపుతూ ప్రత్యర్థిపై దాడులకు పురిగొలుపుతున్నారు.

## అప్పుడు తీసుకున్న నిర్ణయాన్ని కాంగ్రెస్ గుర్తు చేసుకోవాలి

మొదటి పేజీ తరువాయి

కాంగ్రెస్ , ఆమ్‌ఆద్మీ పార్టీల మధ్య విభేదాలపై కూటమి నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇక్కడ ఆప్‌నకు బలం ఉంది కాబట్టి ఇండియా నేతలు ఆప్‌నకు మద్దతిస్తే బాగుంటుందన్న అభిప్రాయం వ్యక్తం చేశారు. కూటమిని ఏర్పాటు చేసే సమయంలో అన్ని పక్షాలు ఏం నిర్ణయం తీసుకున్నాయో వాటిని కాంగ్రెస్ మరోసారి గుర్తు చేసుకోవాలని కోరారు. తమ ప్రత్యర్థి అయిన భాజపాను ఓడించడానికి అవకాశం ఉన్న చోట ప్రాంతీయ పార్టీలకు తమ మద్దతు ఇవ్వాలని కూటమి నేతలు చేసుకున్న ఒప్పందం ఇప్పుడు ఏమయ్యిందని ప్రశ్నించారు. దిల్లీలో ఆప్ బలంగా ఉంది కాబట్టి తమ మద్దతు దానికే అని స్పష్టం చేశారు. భాజపాను ఓడించడమే తమ లక్ష్యమన్నారు.తృణమూల్ కాంగ్రెస్ సీనియర్ నేత అభిషేక్ బెనర్జీ మాట్లాడుతూ అఖిలేశ్ యాదవ్ మాటలతో ఏకీభవిస్తున్నట్లు తెలిపారు. "ఇండియా కూటమిని ఏర్పాటు చేసిన సమయంలో ప్రాంతీయ పార్టీలు బలంగా ఉన్న చోట అవి భాజపాతో పోటీపడాలని..ఇతరులు కలగజేసుకోకూడదని నిర్ణయించాం. అదే విధంగా దిల్లీలో భాజపాను ఆప్ ఓడించగలదని నమ్ముతున్నాం కాబట్టి వారికి మద్దతివ్వాలనుకుంటున్నాం" అని అభిషేక్ పేర్కొన్నారు. ఇతర పార్టీ నేతలుసైతం ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.లోక్‌సభ, హరియాణా అసెంబ్లీ

# సేంద్రియ సాగుకు తానే శ్రీకారం చుట్టా

మొదటి పేజీ తరువాయి

సీఎం చంద్రబాబు.. నాలుగు దశాబ్దాల పాటు జర్నలిస్టుగా, రాజకీయ విశ్లేషకునిగా సేవలందించి సమాజ హితం కోసం పాటుపడిన గోశాల ప్రసాద్ విచారకరమని అన్నారు. అలాగే గత ప్రభుత్వ విధ్వంసకర పాలనపై ధైర్యంగా గళమెత్తిన ప్రసాద్ లోతైన విశ్లేషణలతో తనదైన ముద్ర వేస్తూ ప్రజాపక్షాన పనిచేసారని కొనియాడారు. ఇక ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ.. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.అలాగే నారాలోకేష్ స్పందిస్తూ.. గోశాల ప్రసాద్ మృతి దిగ్భ్రాంతికి గురిచేసిందని, నాలుగు దశాబ్దాలుగా వివిధ దినపత్రికల్లో పనిచేసిన ప్రసాద్ అందరికీ సుపరిచితులని తెలిపారు. అలాగే టీవీ చర్చా కార్యక్రమాల్లో పాల్గొని తనదైన విశ్లేషణలతో గత ప్రభుత్వ విధ్వంస విధానాలను తీవ్రంగా నిరసించారని, ప్రజల పక్షాన నిలిచి వారి అభ్యున్నతికి కృషిచేశారని కీర్తించారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరకుంటూ.. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానని ఎక్స్ లో రాసుకొచ్చారు.కనుమ పండుగను పురస్కరించుకుని ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలకు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ శుభాకాంక్షలు తెలిపారు. "రాష్ట్ర ప్రజలందరికి కనుమ పండగ శుభాకాంక్షలు. కమ్మని విందుల కనుమ పండుగ మీ కుటుంబంలో సంతోషం నింపాలి. వ్యవసాయదారుల జీవితాలతో విడదీయరాని అనుబంధం పెనవేసుకొన్న పశు సంపదను పూజించే పవిత్ర కర్తవ్యాన్ని కనుమ పండుగ మనకు బోధిస్తుంది. కాలం మారినా తరగని అనుబంధాల సంపద మనది. ఆ విలువలను కాపాడుకుంటూ ముందుకు సాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ మరొక్కమారు కనుమ పండుగ శుభాకాంక్షలు తెలుపుతున్నాను" అని ట్వీట్ చేశారు. "తెలుగు ప్రజలందరికీ కనుమ పండుగ శుభాకాంక్షలు. అన్నదాతలకు అత్యంత ప్రీతిపాత్రమైనది కనుమ. రైతన్నలు ఏడాది పొడవునా తమ కష్టంలో పాలుపంచుకునే పశువులను పూజించే పండుగ కనుమ. మీ ఇల్లు ధాన్యరాశులతో నిండుగా, పాడిపంటలతో పచ్చగా, ఎల్లప్పుడూ సంతోషంగా ఉండాలని కోరుకుంటున్నాను. మీ కుటుంబసభ్యులంతా కలిసి గొప్పగా జరుపుకోవాలి. ఈ కనుమ పండుగ మీ అన్ని ప్రయత్నాలలో విజయాన్ని, ఆనందాన్ని తీసుకురావాలని ఆకాంక్షిస్తూ అందరికీ కనుమ పండుగ శుభాకాంక్షలు" అని తెలిపారు.సీఎం చంద్రబాబు నారావారిపల్లెలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వైసీపీ నాయకులపై ధ్వజమెత్తారు. వైసీపీ నేతలు అసత్య ప్రచారాలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. తమ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలుపై ఎక్కడైనా, ఎవరితోనైనా చర్చకు సిద్ధం అని చంద్రబాబు సవాల్ విసిరారు. కొత్త వ్యవస్థకు శ్రీకారం చుడితే దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. "సోషల్ మీడియాలో ప్రభుత్వంపై బురదజల్లుతు న్నారు. వైసీపీ హయాంలో రూ.9 వేల కోట్ల నిధులను అనవసరంగా విద్యుత్ కోసం కట్టబెట్టారు. ఐదేళ్లు రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు. ఇప్పుడు మాపై నిరాధారమైన ఆరోపణలు చేస్తారా? అభివృద్ధి, సంక్షేమానికి సంబంధించిన ప్రతి లెక్క పక్కాగా ఉంది. మేం నిర్దిష్టమైన లక్ష్యంతో ముందుకెళుతున్నాం" అని చంద్రబాబు స్పష్టం చేశారు. ఇప్పుడు ప్రపంచ దేశాలన్నీ ప్రకృతి సేద్యం వైపు చూస్తున్నాయని అన్నారు. రాష్ట్రంలో సేంద్రియ సాగుకు తానే శ్రీకారం చుట్టానని తెలిపారు. ఏపీలో సేంద్రియ సాగును మరింత ప్రోత్సహిస్తామని చెప్పారు. ప్రకృతి సాగుద్వారా ఆహార ఉత్పత్తులకు మంచి ధర వస్తుందని అన్నారు. టెక్నాలజీ ద్వారా... మనం తినే ఆహార నాణ్యతను తనిఖీ చేసుకునే అవకాశం వచ్చిందని చంద్రబాబు పేర్కొన్నారు. ఆరోగ్యంపై ప్రజలకు అవగాహన బాగా పెరిగిందని, ఆహార అలవాట్లు వేగంగా మారిపోతున్నాయని అన్నారు. ప్రస్తుతం సాగు విధానంలో పెనుమార్పులు వస్తున్నా యని... చిరుధాన్యాలు, పండ్ల సాగు పెరుగుతోందని వివరించారు. చీడపీడల నుంచి పంటలను రక్షించుకునే పద్ధతులు మారాయని తెలిపారు. మామిడి పంట రక్షణకు ఆధునిక విధానాలు వచ్చాయని వెల్లడించారు. డ్రోన్ల ద్వారా చీడపీడలను గుర్తించే సాంకేతికత వచ్చిందని వివరించారు. రాష్ట్రంలో మైక్రో ఇరిగేషన్ విధానాన్ని మరింత ప్రోత్సహిస్తామని చెప్పారు. ఇక, పాల దిగుబడి పెరిగేలా చర్యలు తీసుకుంటామని, పశువులకు ఎక్కడిక్కడ షెడ్లు నిర్మిస్తామని, పశువుల మేత కోసం గడ్డి పెంచే క్షేత్రాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. సంక్షేమ పథకాల పంపిణీలో మోసాలకు తావు లేకుండా టెక్నాలజీ వినియోగిస్తామని అన్నారు.

# అందుకే కౌశిక్‌రెడ్డిని అరెస్ట్ చేశారు

మొదటి పేజీ తరువాయి

ఉమ్మడి మెదక్ జిల్లా సమీక్షా సమావేశానికి వర్చువల్ గా హాజరైన హరీష్ రావు.. పలు కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఆయన.. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయబోయే ఇందిరమ్మ రైతు భరోసా పథకానికి షరతులు విధించకుండా రైతు కూలీలందరికీ అమలు అయ్యేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారుఅలాగే గుంట భూమీ ఉన్న రైతులను రైతు కూలీలుగా గుర్తించకపోవడం శోచనీయమని, రాష్ట్రంలో ఎకరంలోపు భూమి ఉన్న రైతులు 24,5700 మంది ఉన్నారని తెలిపారు. ఈ పథకంలో కోతలు లేకుండా రైతు కూలీలందరికీ 12 వేల రూపాయలు ఇవ్వాలని అన్నారు. అంతేగాక నియోజకవర్గానికి 3500 ఇండ్లకు లబ్ధిదారుల ఎంపిక ఎవరు చేస్తారో ప్రభుత్వం చెప్పాలని, గ్రామసభలు పెట్టి లబ్ధిదారులను ఎంపిక చేయాలని సూచించారు. గత ప్రభుత్వ హయాంలో మంజూరై పూర్తికాని ఇళ్ళకు కూడా నిధులు విడుదల చేయాలని బీఆర్ఎస్ నేత కోరారు. ఇక ప్రభుత్వం అమలు చేయబోయే పథకాలు పేదలకు చేసేలా ఉండాలని, ఆ దిశగా ప్రభుత్వం విధివిధానాల రూపకల్పన చేయాలని హరీష్ రావు అన్నారు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బీఆర్ఎస్ నేతలపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిను రేవంత్ ప్రభుత్వం అక్రమంగా అరెస్ట్ చేసిందని మండిపడ్డారు. కౌశిక్ రెడ్డికి బెయిల్ రావడం పట్ల హరీష్‌రావు హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ భవన్‌లో హరీష్‌రావు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాజకీయ ప్రేరేపిత కేసుల్లో తొందరపాటు పనిచేయదని తెలంగాణ డీజీపీ ఈ విషయం గుర్తు పెట్టుకోవాలని చెప్పారు. బెయిలబుల్ సెక్షన్స్‌లో అర్ధరాత్రి అరెస్టులు చేయడం దారుణమని హరీష్‌రావు ధ్వజమెత్తారు.

### కౌశిక్ రెడ్డిపై అక్రమ కేసులు..

ఇలాంటి కేసుల్లో నాయకులు చెబితే వినడం కాదు, చట్టాలకు లోబడి పని చేయాలని సూచించారు. బెయిలబుల్ కేసులని తెలిసి రాత్రంతా ఇబ్బంది పెట్టారని మండిపడ్డారు. బెయిలబుల్ సెక్షన్లకు స్టేషన్ బెయిల్ ఇవ్వాలని సుప్రీంకోర్టు అనేక సార్లు చెప్పిందని.. కానీ కావాలనే పండుగ పూట డెకాయిట్ నో, టెర్రరిస్ట్ నో అరెస్ట్ చేసినట్లుగా పెద్ద సంఖ్యలో పోలీసులు వెళ్లి అరెస్టు చేయడం దుర్మార్గమని విరుచుకుపడ్డారు. పొలిటికల్ మోటివ్ కేసుల్లో ఎలా వ్యవహరించాలో అనేదానిపై పోలీసులకు డైరెక్షన్ ఇవ్వాలని డీజీపీని కోరుతున్నానని అన్నారు. ఎప్పుడు పడితే అప్పుడు, ఎక్కడ పడితే అక్కడ పండుగ అని కూడా చూడకుండా అరెస్టులు చేయడం మానుకోవాలని సూచించారు. కౌశిక్ రెడ్డి మీద 28 కేసులు ఉన్నాయి. అరెస్టు చేయాలని అంటున్నారు. అసలు ఈ కేసులు ఎవరు పెట్టారని ప్రశ్నించారు. రేవంత్ ప్రభుత్వం రాకముందు కౌశిక్ రెడ్డి మీద ఒక్క కేసు కూడా లేదని గుర్తుచేశారు. రేవంత్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న కౌశిక్ రెడ్డిపై అక్రమ కేసులు బనాయించింది మీరు కాదా అని నిలదీశారు. 28 కేసులు మీరు పెట్టినవే కదా అని ప్రశ్నించారు. కలెక్టర్ ఆహ్వానం మేరకు కౌశిక్ రెడ్డి మీటింగ్‌కు వెళ్లారని... పిలవని పేరంటానికి ఆయన వెళ్లలేదని స్పష్టం చేశారు. మీటింగ్‌లో సభ్యుడిగా నువ్వే పార్టీ తరపున మాట్లాడుతున్నావు అని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌ను ప్రశ్నించాడు. ఇందులో తప్పేముందని హరీష్‌రావు అన్నారు.

రేవంత్ ప్రభుత్వానిది కక్ష సాధింపు.

ఒక కౌశిక్ రెడ్డి కాదు, ఈ రాష్ట్ర ప్రజలందరూ అడుగుతున్నారు. పార్టీ మారిన పదిమంది శాసనసభ్యులను ప్రతి ఒక్కరూ అడుగుతూనే ఉంటారని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచి, బీఆర్ఎస్ పార్టీ బట్టలిప్పుతా అని సంజయ్ అంటే ఎలా ఊరుకుంటారని నిలదీశారు. నువ్వే పార్టీ తరుపున మాట్లాడుతున్నావని సంజయ్‌ను అడిగారు. ఇలా ప్రశ్నించడంలో కౌశిక్ రెడ్డి తప్పేం లేదని అన్నారు. దీనికి మూడు కేసులు పెడతారా. ఒక సంఘటన మీద ముగ్గురు వేర్వేరు ఫిర్యాదులు తీసుకుని కేసులు పెడతారా అని ప్రశ్నించారు. రేవంత్ కక్ష సాధింపు చర్యలకు ఇది నిదర్శనం కాదా? అని అడిగారు. ఒకే కేసులో మూడు ఎఫ్ఐఆర్‌లు పెట్టి, రాత్రంతా పోలీస్ స్టేషన్లో పెట్టడం కక్ష సాధింపే కదా అని చెప్పారు. రేవంత్ రెడ్డి ప్రోద్భలంతో రాజకీయ కుట్రలో భాగంగా పెట్టిన కేసులు ఇవని చెప్పారు. ఒక్కరోజైనా కౌశిక్ రెడ్డిని జైల్లో పెట్టాలనే పగా, ప్రతికారం, కుట్రతో చేసిన అరెస్టే తప్ప మరొకటి కాదని అన్నారు. న్యాయస్థానాల మీద తమకు నమ్మకం ఉందని... కౌశిక్ రెడ్డికి బెయిల్ ఇవ్వడం చాలా సంతోషమని చెప్పారు. ఇలాంటి చర్యలు ఇప్పటికైనా మానుకోవాలని డీజీపీని అప్పీల్ చేస్తున్నానని అన్నారు. పండుగ పూట పోలీసులను కూడా ఇబ్బందులు పెట్టడం, టెన్షన్ పెట్టడం సరికాదన్నారు. మీ కింది స్థాయి పోలీసులను, అధికారులను కూడా ఇబ్బంది పెడుతున్నారని చెప్పారు. ముఖ్యమంత్రి చెప్పాడని ఈ రకంగా అక్రమ అరెస్టులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఎమ్మెల్యే సంజయ్.. కౌశిక్ రెడ్డిని కూడా నెట్టారని ఆయనపై ఎందుకు కేసు నమోదు చేయలేదని హరీష్‌రావు ప్రశ్నించారు.

### తెలంగాణ రాష్ట్రంలో శాంతిభద్రతలు విఫలం..

కౌశిక్ రెడ్డి మీదనే ఎందుకు కేసు నమోదు చేశారని నిలదీశారు. మీ పక్షపాత వైఖరి స్పష్టంగా కనిపిస్తున్నదన్నారు. రేవంత్ రెడ్డి ఏడాది పాలన పగా, ప్రతీకారంతోనే కొనసాగుతున్నదని మండిపడ్డారు. ముఖ్యమంత్రి, పోలీసులు చేయాల్సిన పని రాష్ట్రంలో శాంతిభద్రతలు కాపాడటమని చెప్పారు. పోలీసులు తన పని తాను చేయకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజకీయ కక్ష సాధింపు చర్యలకు వినియోగించుకుంటున్నారని ధ్వజమెత్తారు. తెలంగాణ రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణిస్తున్నాయని.. 23శాతం క్రైమ్ రేట్ పెరిగిందని అన్నారు. %చీజ=దీ% రిపోర్టు ప్రకారం హైదరాబాద్ ఎల్లో జోన్‌లో ఉందని... ఇదే పద్ధతి కొనసాగితే హైదరాబాద్ రెడ్ జోన్‌లోకి వెళ్లే ప్రమాదముందని హెచ్చరించారు. తెలంగాణకు పెట్టుబడులు రాకుండా పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. హోంమంత్రిగా కూడా ముఖ్యమంత్రినే ఉండి తన బాధ్యతలు నిర్వర్తించడంలో పూర్తిగా ఫెయిల్ అయ్యారని మండిపడ్డారు. ఇప్పటికైనా కక్షపూరిత రాజకీయాలు మానుకొని పరిపాలనపై దృష్టి పెట్టాలని రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి హితవు పలికారు. మంత్రులు, మీడియా ముందు కాంగ్రెస్ పార్టీ కోసం పని చేస్తానని బహిరంగంగా సంజయ్ ప్రకటించారని గుర్తుచేశారు. అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఎమ్మెల్యే సంజయ్ మీద చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తక్షణమే సంజయ్‌ను అనర్హుడిగా ప్రకటించే బాధ్యత స్పీకర్ మీద ఉందన్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలు బీఆర్ఎస్ ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోవాలని ఎలా అంటారని హరీష్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

### సుప్రీంకోర్టులో పిటిషన్ వేశాం..

చర్యలు తీసుకోవాల్సింది పార్టీ మారిన పదిమంది ఎమ్మెల్యేలపైన అని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కూడా సంజయ్‌ను తమ పార్టీలోకి తీసుకోవద్దని చెబుతున్నాడు కదా అన్నారు. ఇంతకంటే స్పీకర్‌కి ఆధారాలు ఏం కావాలన్నారు. స్పీకర్ తక్షణమే ఎమ్మెల్యే సంజయ్‌పై అనర్హత వేటు వేయాలని డిమాండ్ చేశారు. ఫిరాయింపుల విషయంలో బీఆర్ఎస్ పార్టీ సుప్రీంకోర్టులో పిటిషన్ వేసిందని గుర్తుచేశారు. తెలంగాణ హైకోర్టులో అనర్హత పిటిషన్ పెండింగ్‌లో ఉండటంతో ఆలస్యం అవుతుందని సుప్రీంకోర్టుకు వెళ్లామన్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై మూడు నెలల్లోగా నిర్ణయం తీసుకోవాలని గతంలో సుప్రీంకోర్టు తీర్పులు ఇచ్చిందని గుర్తుచేశారు. సుప్రీంకోర్టులో తమకు న్యాయం జరుగుతుందని నమ్ముతున్నామన్నారు. త్వరలోనే సుప్రీంకోర్టు నుంచి ఆదేశాలు వస్తాయని... న్యాయం నిలబడుతుందని స్పష్టం చేశారు. అనర్హత వేటు ఫిరాయింపు ఎమ్మెల్యేలపై పడుతుందని చెప్పారు. నిజాయితీ ఉంటే ఎమ్మెల్యేగా రాజీనామా చేసి, ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ తరుపున గెలిచి సంజయ్ మాట్లాడాలని హరీష్‌రావు డిమాండ్ చేశారు.

# మంత్రి లోకేష్‌తో మంచు మనోజ్ భేటీ

మొదటి పేజీ తరువాయి

మంచు ఫ్యామిలీకి సంబంధించిన ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. ఓవైపు మనోజ్, విష్ణు ఫ్లెక్సీలు వెలిశాయి. అయితే నిన్న రాత్రికి రాత్రి మంచు మనోజ్‌కు సంబంధించి ఫ్లెక్సీలను తొలగించేశారు.సుమారు వంద వరకు ఉన్న ఫ్లెక్సీలను తొలగించేశారు. ఈ క్రమంలో మనోజ్ కాలేజ్‌కు వస్తున్నారనే సమాచారంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఈ నేపథ్యంలో ఈరోజు ఉదయం నుంచి మనోజ్ పర్యటన అత్యంత ఉత్కంఠను రేపుతోంది. అయితే మంచు మనోజ్ నేరుగా నారా వారిపల్లెకు చేరుకుని నారా లోకేష్‌తో భేటీ అయ్యారు. మరోవైపు ఈరోజు ఉదయం నుంచి మోహన్ బాబు తిరుపతి కాలేజ్ వద్ద తీవ్ర ఉద్రిక్త చోటు చేసుకుంది. మోహన్ బాబు కాలేజ్‌కు మనోజ్ వస్తారన్న సమాచారంతో అక్కడ భద్రతను కట్టుదిట్టం చేశారు. ఇప్పటికే మంచు మోహన్ బాబు, విష్ణు కాలేజ్ వద్దే ఉన్నారు. ఈ నేపథ్యంలో ఎలాంటి పరిణామాలు చోటు చేసుకోకుండా పోలీసులు గట్టి భద్రతను ఏర్పాటు చేశారు.మరోవైపు మంచు మనోజ్‌కు పోలీసులు నోటీసులు జారీ చేశారు. శాంతి భద్రతల దృష్ట్యా మోహన్ బాబు కాలేజీలోకి అనుమతి లేదని పోలీసులు నోటీసుల్లో పేర్కొన్నారు. న్యాయస్థానంలో కేసు ఉన్న కారణంగా కాలేజీ ప్రాంగణంలోకి మనోజ్‌కు అనుమతి లేదని కోర్టు ఉత్తర్వులు మనోజ్‌కు పోలీసులు అందజేశారు. పోలీసులు నోటీసులు ఇవ్వడంతో కాలేజీలోకి వెళ్లకుండానే మనోజ్ నారావారీ పల్లెకు చేరుకున్నారు. లోకేష్‌తో భేటీ అనంతరం తిరిగి రంగంపేటలో జల్లికట్టు జరగనున్న ప్రాంతంకి మనోజ్ వెళ్లనున్నారు.మరోవైపు మనోజ్ కాలేజ్‌లోకి రావొద్దంటూ మోహన్ బాబు ఇప్పటికే కోర్టులో ఇంజెక్షన్ పిటిషన్ వేశారు. ఈ పిటిషన్‌ను కోర్టు పరిగణలోకి తీసుకుని అనుమతినిచ్చింది. దీంతో మనోజ్ కాలేజ్ వద్దకు వెళ్లిన సమయంలో పోలీసులు ఆయనను అడ్డుకున్నారు. కాలేజ్‌కు ఉన్న నాలుగు గేట్ల వద్దకు మనోజ్ వెళ్లి.. అక్కడి పోలీసులతో మాట్లాడారు. వారి వద్ద నుంచి సమాచారం తీసుకున్నారు. ఈ వ్యవహారం మొత్తాన్ని తన ప్రైవేటు సెక్యూరిటీ, కెమెరామెన్‌లతో వీడియో తీయించారు మనోజ్. మనోజ్ పాటు ఆయన భార్య మౌనిక కూడా కాలేజీ వద్దకు వెళ్లారు. అయితే కాలేజ్‌లోకి అనుమతి లేకపోవడంతో అక్కడి నుంచి నారావారిపల్లెకు వెళ్లిన మనోజ్.. భార్యతో కలిసి మంత్రి లోకేష్‌ను కలిశారు.తెలంగాణ తరఫున బలమైన వాదనలు వినిపించాలని అడ్వకేట్ జనరల్, సుప్రీంకోర్టు న్యాయవాది వైద్యనాథన్‌ను నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సూచించారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణకు 299 టీఎంసీలు, ఏపీకి 512 టీఎంసీల ప్రతిపాదనకు సూచనప్రాయంగా ఒప్పుకున్నారని, నీళ్ల విషయంలో తెలంగాణకు అన్యాయం జరగవద్దని మంత్రి అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 811 టీఎంసిల నీటి కేటాయింపులు జరిగాయని, ఆ వాదనను తాము ఇప్పుడు ఏకీభవించడం లేదన్నారు. తెలంగాణలో నీటి లభ్యత, సాగు విస్తీర్ణం ఎక్కువగా ఉందని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 811 టీఎంసీలు కేటాయించారని, అందులో మెజార్టీ టీఎంసీలు తెలంగాణకు కేటాయించాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి డిమాండ్ చేస్తున్నారు.మరోవైపు ఏపీలో జగన్మోహన్‌రెడ్డి తన అయిదేళ్ల పరిపాలన కాలంలో సాగునీటి రంగాన్ని పూర్తిగా అటకెక్కించడమే కాకుండా అంతర్రాష్ట్ర జల వివాదాలను జటిలం చేసి వెళ్లారు. అటు కర్ణాటక ఇటు తెలంగాణతో నెలకొన్న పరిష్కారం కాని వివాదాలు దురదృష్టం కొద్దీ కరవు పీడిత ప్రాంతమైన రాయలసీమనే చుట్టుముడుతున్నాయి. ప్రస్తుతం విచారణ జరుపుతున్న కృష్ణ ట్రిబ్యునల్‌లో సమర్థవంతంగా వాదించేందుకు, అనువైన చర్యలు చేపట్టేందుకు తోడు అంతర్రాష్ట్ర జల వివాదాంశాలపై ఉన్నత స్థాయిలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్ష సమావేశం నిర్వహించడం ఎంతైనా అవసరం. తుంగభద్ర జలాశయం పూడికతో నీటి నిల్వ సామర్థ్యం తగ్గి పోయిందని కర్ణాటక ప్రభుత్వం ఎగువ భాగంలో వరసబెట్టి రిజర్వాయర్లు నిర్మాణానికి తలపడుతోంది.

## నౌకాదళంలోకి ఐఎన్ఎస్ సూరత్, నీలగిరి, వాఘ్‌షీర్..
# జాతికి అంకితం చేసిన మోదీ

ముంబయిలోని నేవల్ డాక్యార్డ్లో జరిగిన ఈ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ హాజరై.. యుద్ధ నౌకలను జాతికి అంకితం చేశారు. వీటి రాకతో నౌకదళ బలం మరింత పటిష్టం కానుంది. ఆయుధ తయారీ, సముద్ర భద్రతలో అగ్రగామి కావాలని ముందుకుసాగుతున్న భారత్ లక్ష్యసాధనకు ఇది పెద్ద ముందడుగుగా నిలిచింది.ఈసందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. "దేశ రక్షణలో సైనికుల సేవలు ఎనలేనివి. దేశ భద్రత కోసం వారు ప్రాణాలను సైతం లెక్క చేయరు. నౌకాదళం బలోపేతానికి నేడు మరో ముందడుగు పడింది. తొలిసారిగా.. రెండు యుద్ధ నౌకలు, జలాంతర్గామిని ఒకేసారి మనం ప్రారంభించుకున్నాం. ఇవన్నీ భారత్‌లో తయారైనవే. వీటితో నౌకాదళానికి నూతన బలం, దార్శనికత అందుతుంది" అని వివరించారు."సముద్ర తీర రక్షణకు మరిన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నాం. గత పదేళ్లలో 33 యుద్ధ నౌకలు, ఏడు జలాంతర్గాములు నేవీలో చేరాయి. రక్షణరంగ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తున్నాం. దేశ రక్షణ ఉత్పత్తుల విలువ రూ.1.25 లక్షల కోట్లు దాటింది. మన రక్షణ పరికరాలను 100కు పైగా దేశాలకు ఎగుమతి చేస్తున్నాం. మాదక ద్రవ్యాలు, ఆయుధాలు, ఉగ్రవాదం నుంచి సముద్రతీరాలను రక్షించడంలో మనం ప్రపంచ భాగస్వామిగా మారాలి" అని ప్రధాని పిలుపునిచ్చారు.

ఐఎన్ఎస్ సూరత్ : పీ15బీ గైడెడ్ మిసైల్ డిస్ట్రాయర్ ప్రాజెక్ట్ కింద అభివృద్ధి చేస్తున్న నాలుగో యుద్ధనౌక. ప్రపంచంలోనే భారీ, అత్యాధునిక డిస్ట్రాయర్ యుద్ధ నౌకల్లో ఇదొకటి. ఇందులో స్వదేశీ వాటా 75 శాతం. ఈ యుద్ధ నౌకలో అధునాతన ఆయుధ-సెన్సర్ వ్యవస్థలు ఉన్నాయి. నెట్‌వర్క్ సెంట్రిక్ సామర్థ్యం దీని సొంతం.

ఐఎన్ఎస్ నీలగిరి : పీ17ఏ స్టెల్త్ ఫ్రిగేట్ ప్రాజెక్టులో తొలి యుద్ధనౌక. శత్రువును ఏమార్చే స్టెల్త్ పరిజ్ఞానంతో దీన్ని తయారుచేశారు.

ఐఎన్ఎస్ వాఘ్‌షీర్ : పీ75 కింద రూపొందిస్తున్న ఆరో, చివరి జలాంతర్గామి. ఫ్రాన్స్‌కు చెందిన నేవల్ గ్రూప్ సహకారంతో దీన్ని అభివృద్ధి చేశారు

ఈ కేసులో తెలంగాణ హైకోర్టులో ఆయన వేసిన క్వాష్ పిటిషన్ తిరస్కరణకు గురైన సంగతి తెలిసిందే. దీంతో.. ఆయన హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ జనవరి 8వ తేదీన సుప్రీం కోర్టులో ఎస్ఎల్‌పీ వేశారు. అయితే అంతకు ముందే.. కేటీఆర్ గనుక సుప్రీం కోర్టును ఆశ్రయిస్తే తమ వాదనలూ వినాలని తెలంగాణ ప్రభుత్వం ఏసీబీ తరఫున కేవియట్ పిటిషన్ వేసింది. దీంతో.. ఆ పిటిషన్‌పై ఇవాళ జస్టిస్ బేలా ఎం.త్రివేది, జస్టిస్ ప్రసన్న వర్లె ధర్మాసనం ఇరువైపులా వాదనలు వింది.

### కేటీఆర్ తరుపున లాయర్ సుందరం వాదనలు

ఇది కక్ష సాధింపుతో ప్రభుత్వం పెట్టిన కేసు.

మరో ఉదయం
TELUGU DAILY & NEWS CHANNEL

## సంపాదకీయం

# ఆదివాసుల సమస్య అడవికే పరిమితమా?

కష్టాలు వేరుబీ అణిచివేత వేరు. కష్టాలు అందరికీ వుంటాయి. గౌతమ్ ఆదానీకీ, నరేంద్ర మోదీకీ కూడా కష్టాలు వుంటాయి. ప్రపంచంలో అందరికన్నా ఎక్కువగా అణచివేతకు గురవుతున్నది ఎవరూ? అని ప్రశ్నించుకుంటే మాత్రం మనకు రెండు సమూహాలు గుర్తుకు వస్తాయి. మొదటిదిబీ ఆదివాసులు. రెండోదిబీ ముస్లింలు. ఆదివాసీ, ముస్లిం సమూహాలు ఈ భూమి మీద వుండడం మెగా కార్పొరేట్లకు ఇష్టం లేదు. ఎందుకంటే, ఆదివాసుల కాళ్ళ కింద వుండే ఖనిజాలు, ముస్లిం దేశాల్లో వున్న చమురు నిల్వలు మొత్తంగా వాళ్ళకు కావాలి. రాజకీయాలను, ఆర్థిక వ్యవస్థను మనం తరచూ విడదీసి చూస్తుంటాం. అవి ఒకే శరీరానికి వున్న రెండు తలలు అనుకోం. పైగా, మోదీ ప్రధాని కావడం వల్ల కొన్ని మెగా కార్పొరేట్ల సంపద పెరుగుతోంది అనే అపోహలో ఉంటాము. కానీ తమ సంపదను పెంచుకోవడానికి మెగా కార్పొరేట్లు తగిన ప్రధానమంత్రిని కూడా ఎన్నుకోగలవేమో అన్న ఆలోచన మనకు రాదు. ఆదివాసులు, ముస్లింలను అంతరించిపోతున్న జాతులు అనాల్సినంతగా పరిస్థితులు మారిపోతున్నాయి. చంపాల్సిన కుక్కను పిచ్చిది అని ప్రచారం చేయాలన్నది ఓ కుటిలనీతి. ఇప్పుడు ఆదివాసులు, ముస్లింల మీద అలాంటి కుటిల ప్రచారమే జరుగుతున్నది. "ఆదివాసులు అనాగరీకులుబీ ముస్లింలు మూరు?లు"...- ఇదీ ఆ ప్రచారం సారాంశం. ఈ ప్రచారాన్ని ఎక్కువమంది నమ్మరు. కానీ ఓటర్లలో ఓ మూడోవంతు నమ్మి ఓటేసినా దేశాధినేతలు మళ్ళీమళ్ళీ గెలువగలరు. ఆ మధ్య కేంద్ర ప్రభుత్వం ఉమ్మడి పౌర స్మృతిని అమలు చేయాలని ఒక ప్రయత్నం మొదలెట్టింది. ముస్లిం సమూహాన్ని ఇబ్బంది పెట్టడానికి తాము ఒక చట్టాన్ని తెస్తున్నట్టు కేంద్ర ప్రభుత్వ పెద్దలు గట్టి సంకేతాలు ఇచ్చారు. తమ ప్రత్యేక ఉనికిని కోల్పోతున్నట్టు ముస్లిం సమాజం కూడ ఆందోళన చెందింది. మైదాన సమాజం 'అనాగరికులు' అంటూ తరచూ కించపరిచే ఆదివాసులకు ఈ చట్టం వెనుకనున్న అసలు కుట్ర అర్థం అయింది. మన దేశంలో ప్రస్తుతం ఏడు వందల రకాల ఆదివాసీ సమూహాలు ఉన్నాయి. ప్రతి ఒక్క సమూహమూ ప్రత్యేకమైన ఆచార వ్యవహారాలని పాటిస్తాయి. వైవిధ్యపూరితమైన తమ సంస్కృతిని అంతం చేయడానికే ఉమ్మడి పౌర స్మృతిని తెస్తున్నట్టు వాళ్ళకు బోధపడింది. ఆదివాసి సంఘాలు ఝూర?ండ్‌లో పెద్ద సభ జరిపి ఈ చట్టాన్ని వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా ఆందోళన చేయాలని తీర్మానం చేశాయి. నక్సల్‌బరీ - శ్రీకాకుళం రైతాంగ సాయుధ ఉద్యమాల రూపంలో భారత గడ్డ మీద కమ్యూనిజానికి తిరిగి ప్రాణం పోసింది ఆదివాసులే. ఆ ఉద్యమాలను చూసి ఉలిక్కిపడిన ప్రభుత్వాలు మైదాన ప్రాంతాల్లో భూపరిమితి చట్టాల్ని, అటవీ ప్రాంతాల్లో ఆదివాసీ భూముల పరిరక్షణ చట్టాల్ని తెచ్చాయి. ఇప్పుడు ఆ చట్టాలను వరుసగా రద్దుచేసే పనిలో పడ్డాయి. మణిపూర్‌లోని కొండలు అటవీ భూముల మీద ఆదివాసులైన కుకీ-జోలకు సాంప్రదాయిక హక్కు ఉంది. లోయలో ఉండే నాగరీకులయిన మెయితీలకు కూడా కొండలు, అటవీ భూముల మీద హక్కు కల్పిస్తూ కొత్త చట్టం చేయడంతో అక్కడ మంటలు రాజుకున్నాయి. ఇదంతా బహిరంగ రహస్యమే. దీని వెనుక అంతకుమించిందేదో ఉందని కుకీ-జోలకు గట్టి అనుమానం. ఏడాదిన్నరగా అల్లర్లు చెలరేగుతున్నా మణిపూర్ మీద ప్రధాని కనీసం స్పందించలేదు. వారు మౌనంగా వుంటూనే పార్లమెంటులో ఇంకో పని చేశారు. అంతర్జాతీయ సరిహద్దుల నుండి వంద కిలోమీటర్ల లోపు ఉన్న అటవీ భూముల్ని దేశ ప్రయోజనాలకు అవసరమైన వ్యూహాత్మక ప్రాజెక్టుల కోసం వాడుకునేలా చట్ట సవరణ చేశారు. ఇండియాకు ఏడు దేశాలతో అంతర్జాతీయ సరిహద్దులు ఉన్నాయి. వీటి పొడవు 15 వేల కిలోమీటర్లు. ఆ లెక్కన అటవీ భూముల సవరణ చట్టం కేటాయించిన భూముల విస్తీర్ణం దాదాపు 15 లక్షల చదరపు కిలోమీటర్లు. అంటే, 37 కోట్ల ఎకరాలు. ఇంతటి విస్తీర్ణమయిన భూమిని ఎవరి కోసం సేకరిస్తున్నారూ అనేది ఇప్పుడు చాలామందిని వేధిస్తున్న ప్రశ్న. దేశానికి వ్యూహాత్మక ప్రాజెక్టులంటే రక్షణ శాఖ ప్రాజెక్టులని ఎక్కువమంది భావిస్తారు. ఆదానీ, అంబానీలకు అవసరమైన భూముల్ని కూడ కేంద్ర ప్రభుత్వం దేశ ప్రయోజనాలకు అవసరమైన వ్యూహాత్మక ప్రాజెక్టులుగా పరిగణించే వీలు లేకపోలేదు. ఈశాన్య రాష్ట్రాల్లో మణిపూర్‌తో సహా అనేకం ఈ వంద కిలోమీటర్ల పరిధిలోకి వస్తాయి. అంటే వ్యూహాత్మక ప్రాజెక్టులు వస్తే ఈ రాష్ట్రాలు అంతరించిపోతాయి. దేశంలోని రేవు పట్టణాలన్నీ ఈ పరిధిలోనికే వస్తాయి. ఆ వంద కిలోమీటర్ల పరిధిలో రాష్ట్ర ప్రభుత్వాలకు కూడా ఎలాంటి అధికారాలు వుండవు. మణిపూర్ మీద ఎందుకింత ప్రత్యేక ఆసక్తి? అనేది ఎవరికయినా రావలసిన సందేహం. ఈ సందర్భంగా అనేక వాదనలు వినిపిస్తున్నాయి. మణిపూర్‌ను ఆనుకుని మయన్మార్, లావోస్, థాయిలాండ్ దేశాలున్నాయి. మెకాంగ్, రువాక్ నదులు ఇక్కడే కలుస్తాయి. ఈ మూడు దేశాల సరిహద్దులు కలిసే ప్రాంతానికి 'గోల్డెన్ ట్రయాంగిల్' (బంగారు త్రిభుజి) అనే పేరుంది. ఓపియం, హెరాయిన్ వంటి మాదకద్రవ్యాలకు ఇది ప్రపంచ కేంద్రం. పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్, ఇరాన్ సరిహద్దులు కలిసే ప్రాంతాన్ని 'గోల్డెన్ క్రిసెంట్' (బంగారు నెలవంక) అంటారు. అది సహజ మాదకద్రవ్యాల కేంద్రమయితే, 'బంగారు త్రిభుజి' సింథటిక్ మాదకద్రవ్యాల కేంద్రం. 'యాబా' అని పిలిచే మెథంఫెటమైన్ సింథటిక్ మాదకద్రవ్యం వాణిజ్యం ఇటీవల ఈ ప్రాంతంలో విపరీతంగా పెరిగింది. డ్రగ్స్‌తో పాటు ఆయుధాలు, కమర్షియల్ సెక్స్ రవాణాలకు ఇది ట్రాన్సిట్ పాయింట్. ప్రపంచ వాణిజ్యంలో నిజానికి ఆయుధాలకన్నా మాదకద్రవ్యాలది

# హెచ్ఎంపీవీ కలకలం




**భారత్‌లో ఐదు కేసులు**

**బెంగళూరు, చెన్నై, అహ్మదాబాద్ నగరాల్లో**

**వైరస్ బారిన పడ్డ ఐదుగురు శిశువులు**

**అందరూ నెలల వయసు చిన్నారులే!**

**భయపడొద్దు.. ఎలాంటి పరిస్థితినైనా**

**ఎదుర్కొనడానికి సిద్ధంగా ఉన్నాం: కేంద్రం**

**పాత వైరస్సే.. ఆందోళన అక్కర్లేదు: వైద్యులు**

**ప్రతి ఆస్పత్రిలో 20 పడకలు.. సీఎం ఆదేశం**

బెంగళూరు, చెన్నై, అమరావతి, హైదరాబాద్,: కొద్దిరోజులుగా చైనాను కలవరపెడుతున్న 'హ్యూమన్ మెటాన్యూమోవైరస్ (హెచ్ఎంపీవీ)'.. మన దేశంలోకీ అడుగుపెట్టింది. బెంగళూరులో ఇద్దరు చిన్నారులు.. గుజరాత్‌లో ఒక శిశువు, చెన్నైలో మరో ఇద్దరు చిన్నారులు ఈ వైరస్ బారిన పడినట్టు భారత వైద్య పరిశోధన మండలి (ఐసీఎంఆర్) ప్రకటించింది. బెంగళూరులో.. బ్రాంకోన్యుమోనియాతో బాధపడుతున్న మూడు నెలల పాపను ఆస్పత్రిలో చేర్చగా, వైద్య పరీక్షల్లో హెచ్ఎంపీవీ పాజిటివ్ వచ్చింది. అయితే, ఆ పాపకు చికిత్స చేసి, డిశ్చార్జి కూడా చేసినట్టు కేంద్ర ఆరోగ్య శాఖ తెలిపింది. అదే ఆస్పత్రిలో.. అదే సమస్యతో బాధపడుతున్న ఎనిమిది నెలల వయసున్న బాబుకు కూడా హెచ్ఎంపీవీ పాజిటివ్ వచ్చింది. ఆ బాబుకు చికిత్స చేస్తున్నామని.. ప్రస్తుతం కోలుకుంటున్నాడని వైద్యులు తెలిపారు. అలాగే.. రాజస్థాన్‌లోని దుంగార్పూర్‌కు చెందిన రెండు నెలల వయసున్న బాబు శ్వాసకోశ ఇన్ఫెక్షన్‌తో బాధపడుతుండడంతో తల్లిదండ్రులు ఆ శిశువును అహ్మదాబాద్‌లోని ఒక ప్రైవేటు ఆస్పత్రిలో చేర్చారు. డిసెంబరు 26న ఆ బాలుడికి హెచ్ఎంపీవీ పాజిటివ్ వచ్చింది. తొలుత ఆ చిన్నారికి వెంటిలేటర్ చికిత్స అవసరమైందని.. ఇప్పుడతడి పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. అయితే ఈ వైరస్ గురించి అంతగా ఆందోళన చెందాల్సిన పని లేదని.. ఎలాంటి పరిస్థితులు ఎదురైనా సమర్థంగా ఎదుర్కొనడానికి సిద్ధంగా ఉన్నామని కేంద్ర ఆరోగ్య శాఖ వెల్లడించింది. ఐసీఎంఆర్‌తోపాటు, ఇంటిగ్రేటెడ్ డిసీజ్ సర్వైలెన్స్ ప్రోగ్రామ్ నెట్‌వర్క్ వద్ద ఉన్న తాజా సమాచారం ప్రకారం.. దేశంలో ఫ్లూ తరహా కేసులు, తీవ్రమైన శ్వాసకోశ ఇన్ఫెక్షన్ల సంఖ్య అసాధారణ స్థాయిలో ఏమీ పెరగలేదని స్పష్టం చేసింది. అయినా, పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామని.. సంవత్సరం పొడుగునా హెచ్ఎంపీవీ వ్యాప్తి తీరును ఐసీఎంఆర్, నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ పరిశీలిస్తూనే ఉంటాయని కేంద్ర ఆరోగ్య మంత్రి జేపీ నడ్డా పేర్కొన్నారు. కర్ణాటక, గుజరాత్, మహారాష్ట్ర ప్రభుత్వాలు కూడా.. భయపడాల్సిన పని లేదని ప్రజలకు భరోసా ఇచ్చాయి. బెంగళూరులో గుర్తించినవి ఇప్పటికే దేశంలో ఉన్న పాత వైరస్ రకాలేనని.. అవి ప్రాణాంతకం కాదని, కాబట్టి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కర్ణాటక ఆరోగ్య మంత్రి దినేశ్ గుండూరావ్ ప్రకటించారు. బెంగళూరులో రెండు కేసులు నమోదైన నేపథ్యంలో రాష్ట్ర ఆరోగ్య శాఖ అధికారులతో ఆయన భేటీ అయి పరిస్థితిని సమీక్షించారు. ఆ శిశువులిద్దరి ఆరోగ్యం సాధారణంగానే ఉందని తెలిపారు. ప్రజలందరూ సాధారణ ముందుజాగ్రత్త చర్యలు పాటించాలని సూచించారు. ఈ వైరస్ ప్రధానంగా పిల్లలపై ప్రభావం చూపుతుందని.. సాధారణ జలుబు తరహా ఇన్ఫెక్షన్‌కు కారణమవుతుందని, కొవిడ్-19 లాగా వ్యాపించదని ఆయన స్పష్టం చేశారు. ఇప్పటికైతే దీనికి సంబంధించి అసహజమైన పరిణామాలేవీ లేవు కాబట్టి.. ఈ వైరస్‌వ్యాప్తి కట్టడికి కొవిడ్ తరహా ప్రోటోకాల్స్ పాటించాల్సిన అవసరం లేదని దినేశ్ గుండూరావ్ తేల్చిచెప్పారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఎనిమిది నెలల చిన్నారి కూడా మంగళవారం డిశ్చార్జ్ కానున్నట్టు ఆయన వెల్లడించారు. ఇక.. ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనడానికి సిద్ధంగా ఉన్నామని గుజరాత్ ఆరోగ్య మంత్రి రుషీకేశ్ పటేల్ ప్రకటించారు. జనవరి 4నే దీనిపై ఆరోగ్య శాఖ అధికారులతో సమావేశం నిర్వహించి అంతా అప్రమత్తంగా ఉండాలని సూచించినట్టు తెలిపారు. మరోవైపు.. కేసుల సంఖ్య పెరిగినా ఎలాంటి ఇబ్బందీ లేకుండా చికిత్స చేసేందుకు సిద్ధంగా ఉండాలని ఢిల్లీ ప్రభుత్వం దేశరాజధానిలోని ఆస్పత్రులకు సూచించింది.

## పాత వైరస్సే!

నాలుగేళ్ల క్రితం చైనాలో మొదలై ప్రపంచం మొత్తానికీ పాకి లక్షలాది ప్రాణాలు పోవడానికి కారణమైన 'సార్స్ కొవ్ 2' లాగా హెచ్ఎంపీవీ కొత్త వైరస్ కాదు. 2001లోనే గుర్తించిన 'కామన్ రెస్పిరేటరీ వైరస్' ఇది. చిన్నపిల్లల్లోనే కాదు.. రోగనిరోధక శక్తి సరిగ్గా లేకపోతే అన్ని వయసులవారిలో ఎగువ, దిగువ శ్వాసకోశ ఇన్ఫెక్షన్లకు కారణమవుతుంది. ఈ వైరస్ సోకితే.. జలుబులాంటి లక్షణాలు కనపడతాయి. ప్రపంచవ్యాప్తంగా పలు దేశాల్లో చలికాలంలో హెచ్ఎంపీవీ ఇన్ఫెక్షన్ కేసులు పెరుగుతుంటాయి. ఉదాహరణకు 2023లో ఆస్ట్రేలియాలో వారం వ్యవధిలోనే 1100కు పైగా కేసులు నమోదయ్యాయి. ఈ క్రమంలోనే చైనాలో కూడా చలి ఎక్కువగా ఉన్న ఉత్తరాది ప్రాంతాల్లో హెచ్ఎంపీవీ కేసులు పెరిగాయి. కరోనా సృష్టించిన విలయం నేపథ్యంలో.. చైనాలో హెచ్ఎంపీవీ కేసులు పెరుగుతున్నాయన్న వార్త ప్రపంచం మొత్తాన్నీ భయంలోకి నెట్టింది. ఇప్పటికే సీజనల్ వ్యాధిగా మారినందున.. హెర్డ్ ఇమ్యూనిటీ వచ్చేసి ఉంటుందని, ఇది కరోనాలాగా మహమ్మారిగా(పాండెమిక్) మారే ముప్పు లేదని వైద్యులు చెబుతున్నారు.

## తీసుకోవాల్సిన ముందుజాగ్రత్త చర్యలు

**తుమ్మేటప్పుడు, దగ్గేటప్పుడు నోటికి అడ్డంగా చేతి రుమాలు లేదా టిష్యూ పేపర్ పెట్టుకోవాలి.**

చేతులను తరచుగా సబ్బు, నీరు లేదా ఆల్కహాల్ బేస్డ్ శానిటైజర్‌తో 20 సెకన్లు శుభ్రం చేసుకోవాలి. జలుబు, దగ్గు, జ్వరంతో బాధపడేవారు.. రద్దీప్రదేశాలకు వెళ్లకూడదు. ఒకవేళ బయటకు వెళ్లాల్సివస్తే నాణ్యమైన మాస్క్ ధరించాలి. వైరస్ సోకినవారు సైతం మాస్క్ ధరించి ఉండాలి. ఇతరులకు దూరంగా ఉండాలి (సెల్ఫ్ ఐసోలేషన్). పౌష్టికాహారం తీసుకోవాలి. మంచినీళ్లు ఎక్కువగా తాగుతుండాలి. మనం ఉండే చోట గాలి, వెలుతురు ఎక్కువగా ఉండేలా చూసుకోవాలి. కరచాలనాలు చేసుకోవడం ఆపేయాలి. ఒకరు వాడిన రుమాలు మరొకరు వాడకూడదు. జలుబు, దగ్గు, జ్వరంతో బాధపడేవారికి మరీ దగ్గరగా మెలగకూడదు. చేతులతో ముఖాన్ని కళ్లు-ముక్కు-నోటి భాగాలను పదేపదే తాకకుండా ఉండాలి.

## వ్యాప్తి ఇలా...

ఈ వైరస్ సోకినవారు తుమ్మినప్పుడు, దగ్గినప్పుడు వెలువడే తుంపర్ల ద్వారా, ఆ తుంపర్లు పడిన ప్రాంతాలను/వస్తువులను ఇతరులు తాకడం వల్ల, వైరస్ బారిన పడ్డవారితో సన్నిహితంగా మెలగడం వల్ల.. ఇతరులకు సోకుతుంది. వైరస్ ఇన్‌క్యుబేషన్ పీరియడ్.. అంటే, అది శరీరంలో ప్రవేశించినప్పటి నుంచి లక్షణాలు కనిపించడానికి పట్టే సమయం.. 3 నుంచి 6 రోజులు. నవజాత శిశువులు, ఐదేళ్లలోపు పిల్లలు, ఆస్తమా, ఊపిరితిత్తుల వ్యాధులతో బాధపడే వృద్ధులు, హెచ్ఐవీ వంటివాటితో బాధపడేవారు, అవయవాల మార్పిడి శస్త్రచికిత్సలు చేయించుకుని రోగనిరోధకశక్తిని అణచివేసే మందులు వాడుతున్నవారు ఈ వైరస్ బారిన పడే ముప్పు ఎక్కువ.

## ఇవీ లక్షణాలు

సాధారణంగా మనకు జలుబు చేసినప్పుడు ఎలాంటి లక్షణాలు ఉంటాయో.. హెచ్ఎంపీవీ సోకినప్పుడు కూడా అవే లక్షణాలు కనిపిస్తాయి. జలుబు, దగ్గు, జ్వరం, ముక్కు దిబ్బడ, ఊపిరి ఆడకపోవడం వంటి లక్షణాలు రెండు నుంచి ఐదు రోజులపాటు ఉండి, ఆ తర్వాత తగ్గిపోతాయి. అయితే.. రోగనిరోధక శక్తి బలంగా లేని పసివారికి, వృద్ధులకు ఈ వైరస్ సోకితే వారు న్యూమోనియా, బ్రాంకైటిస్ బారిన పడే ప్రమాదం ఉందని వైద్యనిపుణులు హెచ్చరిస్తున్నారు. చలికాలంలో వచ్చే చాలారకాల సీజనల్ ఇన్ఫెక్షన్ల వంటిదే కాబట్టి దీని విషయంలో కూడా సాధారణ ముందుజాగ్రత్త చర్యలు తీసుకుంటే సరిపోతుందని వారు పేర్కొంటున్నారు. "హెచ్ఎంపీవీ ఏమీ కొత్త వైరస్ కాదు. ఇది మనదేశంలో ఉన్న పాత వైరస్సే. ఏటా కొంత మంది దీనిబారిన పడతారు. కాబట్టి ఆందోళన చెందాల్సిన పని లేదు. ప్రజలందరూ సాధారణ ముందుజాగ్రత్తచర్యలు పాటిస్తే చాలు. ఈ వైరస్ వ్యాప్తి కట్టడికి కొవిడ్ తరహా ప్రోటోకాల్స్ అవసరం లేదు"

# ఐదేళ్లలో రూ.370 కోట్లకు కుచ్చుటోపీ!

**కడప వ్యాపారుల సిండికేట్ నయా దందా**

**బెరైటీస్ సరఫరాలో గోల్‌మాల్**

**సీ గ్రేడ్ కొని బీ గ్రేడ్‌గా అమ్మకం**

**ఎండీసీ నుంచి టన్ను రూ.2 వేల చొప్పున కొనుగోలు**

**ప్రాసెస్ చేసి 12 వేలకు అమ్మకం**

**టన్నుపై రూ.5,426 మేర దోపిడీ**

**జగన్ పాలనలో దర్జాగా దగా**

**కార్పొరేషన్ అధికారులూ కుమ్మక్కు**

**తెర వెనుక కడప వైసీపీ నేత పాత్ర**




కడప జిల్లాకు చెందిన కొందరు వైసీపీ నేతలు ఏపీఎండీసీకి కోట్లాది రూపాయలు ఎగవేసిన సంగతి తెలిసిందే. అలాగే అదే జిల్లాకు చెందిన కొందరు వ్యాపారులు కేంద్ర సంస్థ ఓఎన్‌జీసీని రూ.370 కోట్ల మేర మోసం చేశారు. ఏపీఎండీసీ నుంచి తక్కువ నాణ్యత గల బెరైటీస్‌ను కొనుగోలు చేసి ఎక్కువ గ్రేడ్ పేరిట అత్యధిక ధరకు ఓఎన్‌జీసీకి అంటగడుతున్న వైనం తాజాగా వెలుగులోకి వచ్చింది. జగన్ ప్రభుత్వంలో బెరైటీస్ సిండికేట్ వ్యాపారులు అడ్డగోలుగా దోచుకున్నారు. కొందరు ఆంధ్రప్రదేశ్ ఖనిజాభివృద్ధి సంస్థ(ఏపీఎండీసీ)ను మోసం చేసి బెరైటీస్ తీసుకెళ్తే.. మరి కొందరు ఏకంగా కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ (ఓఎన్‌జీసీ)కే కుచ్చుటోపీ పెట్టారు. గత ఐదేళ్ల వ్యవధిలో రూ.370 కోట్ల మేర ఓఎన్‌జీసీని మోసం చేశారు. ఇది ప్రాథమిక అంచనానే. ఈ ఉదంతంపై సమగ్ర విచారణ చేస్తే ఆ విలువ రెట్టింపయ్యే అవకాశముందని సీనియర్ అధికారులు చెబుతున్నారు. తక్కువ నాణ్యత ఉన్న సీడీడబ్ల్యూ గ్రేడ్‌ను ఏపీఎండీసీ దగ్గర కొని, బీ గ్రేడ్ పౌడర్ పేరిట ఓఎన్‌జీసీకి సరఫరా చేశారు. కడప జిల్లాకు చెందిన ఓ సిండికేట్ మోసానికి ఓఎన్‌జీసీలోని కొందరు పెద్ద అధికారులు కూడా సహకరించారు. ఇంటిదొంగల అండతో కేంద్ర సంస్థకు తీవ్ర నష్టం చేకూర్చారు. కార్పొరేషన్ భద్రతా ప్రమాణాలను ప్రమాదంలో పడేశారు. ఏపీఎండీసీకి కూడా ఆర్థికంగా నష్టం చేకూర్చారు. ఏపీఎండీసీలోని కొన్ని కీలక ఫైళ్లను పరిశీలించినప్పుడు కేంద్ర సంస్థకు సరఫరా చేసిన బెరైటీస్ వివరాలేవీ కనిపించకపోవడంతో ఈ దోపిడీ గుట్టు రట్టయింది.

## నయా దోపిడీ

సాధారణంగా బీ గ్రేడ్ ముగ్గురాయి టన్ను రూ.13,067 రూపాయలు ఉంటుంది. అయితే కొందరు కడప వ్యాపారులు తాము రూ.11,926కే సరఫరా చేస్తామని ఓఎన్‌జీసీకి చెప్పారు. అంటే... మార్కెట్ రేటుతో పోలిస్తే తాము రూ.1,141 నష్టాన్ని భరించి సరఫరా చేస్తామని నివేదించారు. వాస్తవానికి బీ గ్రేడ్ బైరటీస్ టన్ను ధర రూ.7,800 ఉంటుంది. రవాణా, ప్రాసెసింగ్, ప్యాకింగ్, ఇత ర బెనిఫిసియేషన్ చార్జీలతో కలిపి రూ.13,067 అవుతుందని ఎండీసీ లెక్కలు చెబుతున్నాయి. కానీ వ్యాపారులు మార్కెట్ రేటు కంటే తక్కువకే సరఫరా చేస్తామని ఓఎన్‌జీసీకి ఆఫర్ ఇచ్చాయి. ఇలా గత ఐదేళ్లుగా ముగ్గురాయి పౌడర్‌ను సరఫరా చేస్తున్నాయి. ఏ వ్యాపారి అయినా తన కు పది రూపాయలు లాభం వచ్చేలా వ్యాపారం చేస్తాడు. మార్కెట్ రేటు కంటే కాస్త ఎక్కువ లేదా దానికి సమానమైన ధరకు సరుకును అమ్మాలని కోరుకుంటారు. అంతేకానీ నష్టం వచ్చేలా ఎవరూ వ్యాపారం చేయరు. ఎండీఎల్ లైసెన్స్ కలిగి వ్యాపారుల అవతారం ఎత్తిన వైసీపీ నేతలు కొందరు మోసం, నయవంచన, దగాతో వ్యాపారాన్ని చేస్తున్నారు. వాస్తవానికి ఓ వైసీపీ నేత కనుసన్నల్లోని ఈ సిండికేట్ ఓఎన్‌జీసీకి సరఫరా చేసేది బీ గ్రేడ్ 4.10 కాదు. సీడీడబ్ల్యూ గ్రేడ్ (3.7 -3.6 )పౌడర్‌నే సరఫరా చేస్తున్నారు. ఇది ముగ్గురాయిలో అతి తక్కువ నాణ్యత కలిగినది. బ్లోఅవుట్ ఆపరేషన్స్‌కు పెద్దగా వినియోగించరు. బెరైటీస్ ను ప్రాసెస్ చేసే క్రమంలో వచ్చే వేస్టేజీని కూడా ఇందులోనే కలిపేస్తారు. దీని విలువ టన్నుకు 2 వేల రూపాయల లోపే ఉంటుంది. వ్యాపారులు ఎండీసీతో పాటు మిల్లుల నుంచి నాసిరకం ముగ్గురాయిని కొనుగోలు చేసి ప్రాసెస్ చేసి ఓఎన్‌జీసీకి సరఫరా చేస్తున్నారు. ఇందుకు వీరికి అవుతున్న మొత్తం ఖర్చు 5,500 రూపాయలు. ఇందులోనే రవాణా, లోడింగ్, ప్యాకింగ్, ప్రాసెసింగ్ వంటి ఖర్చులు ఉన్నాయి. అంటే.. బీ గ్రేడ్ పేరిట ఓఎన్‌జీసీకి సీడీడబ్ల్యూ గ్రేడ్ ముగ్గురాయిని సరఫరా చేయడం వల్ల వ్యాపారులకు టన్నుకు రూ.5,426 మిగులుతోంది.ఏటా 1.20 లక్షల టన్నుల మేర ఓఎన్‌జీసీకి ముగ్గురాయిని సరఫరా చేస్తున్నారు. ఈ మేరకు ఏటా 69.55 కోట్ల రూపాయలు ఓఎన్‌జీసీ నుంచి అదనంగా బిల్లులు పొందుతున్నారు. ఇలా గత ఐదేళ్ల కాలంలో రూ.347.76 కోట్ల మేర ఓఎన్‌జీసీ నుంచి అప్పనంగా దోచుకున్నారు. ఓఎన్‌జీసీలోని కొందరు పెద్దలు ఇక్కడి వ్యాపారులతో కుమ్మ క్కై సీడీడబ్ల్యూ గ్రేడ్‌ను బీ గ్రేడ్‌గా నమోదు చేయించి పౌడర్‌ను తీసుకుంటున్నట్లుగా వెలుగుచూసింది. వ్యాపారులు ఏ కంపెనీకైనా బీ గ్రేడ్ బెరైటీసను పౌడర్ రూపంలో సరఫరా చేసి ఉంటే అది ఏపీఎండీసీలో రికార్డు అవుతుంది. కానీ గత ఐదేళ్ల కాలంలో ఓఎన్‌జీసీకి బీ గ్రేడ్ ముగ్గురాయిని సరఫరా చేసినట్లుగా ఒక్క రికార్డు కూడా అందుబాటులో లేదు.


## తెరవెనుక కడప నేత

ఈ సిండికేట్‌లో కడప జిల్లాకు చెందిన ఓ వైసీపీ నేత కంపెనీ ఉంది. గతంలో మంగంపేటలోని ఎండీ సీ స్టాక్‌పాయింట్ల నుంచి సీడీడబ్ల్యూ ముగ్గురాయి పేరిట 2 లక్షల టన్నుల ఏ గ్రేడ్ సరుకును ఎత్తుకెళ్లిపోయారు. ఇది విజిలెన్స్ తనిఖీల్లో వెల్లడయినా నా టి సీఎం జగన్ అస్మదీయుడు అనే కారణంతో ఏ చర్యలు తీసుకోకుండా వదిలేసింది. ఆయన నేతృత్వంలోని కంపెనీ కొందరు వ్యాపారులతో సిండికేట్ చేయించి కేంద్ర సంస్థనే బురిడీ కొట్టిస్తోంది. కేంద్ర సంస్థ ఈ మోసాన్ని ఇప్పటికైనా కనిపెట్టాల్సి ఉంది.

## బెరైటీస్‌ను ఎందుకు వాడుతారంటే..

దేశంలో ఆయిల్ ఇండియా కార్పొరేషన్(ఓఐఎల్), ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ (ఓఎన్‌జీసీ)లు భారీగా బెరైటీసను వాడుతున్నా యి. ఆయిల్ బావుల నుంచి ఇంధనం తవ్వి తీసే క్రమంలో భూ ఉత్పాతాన్ని తగ్గించడానికి, భారీ విస్ఫోటనాలు నిరోధించేందుకు బి గ్రేడ్ ముగ్గురాయి(బెరైటీస్ 4.10 ఎస్‌జీ)ని వాడుతారు. చక్కటి కూలంట్‌గా ఈ పౌడర్ పనిచేస్తుంది. అందుకే 4.10 బెరైటీస్ పౌడర్‌కు విలువ ఎక్కువ. దేశీయ, అంతర్జాతీయ మార్కెట్‌లో దీనికి డిమాండ్ ఉంది. అంతర్జాతీయ కంపెనీలు ఏ గ్రేడ్ 4.2, బీ గ్రేడ్ 4.10ను కొనుగోలు చేస్తాయి. దేశీయంగా ఓఐఎల్, ఓఎన్‌జీసీలకు కడప జిల్లా నుంచి కొందరు వ్యాపారులు బీ గ్రేడ్ ముగ్గురాయిని సరఫరా చేస్తున్నారు. మార్కెట్లో బీ గ్రేడ్ బెరైటీస్ టన్ను ధర రూ.13,067. కానీ వ్యాపారులు రూ.11,926కే సరఫరా చేస్తామని ఓఎన్‌జీసీకి ఆఫర్ చేశారు. అంటే.. మార్కెట్ రేటు కంటే రూ.1,141 నష్టానికి..! ఇక్కడే అసలు కిటుకు ఉంది. ఏపీఎండీసీ నుంచి వ్యాపారులు తక్కువ నాణ్యత గల బెరైటీస్‌ను టన్ను రూ.2 వేలు చొప్పున కొనుగోలు చేస్తున్నారు. దీన్ని ప్రాసెస్ చేసి పౌడర్‌గా మార్చి ఓఎన్‌జీసీకి సరఫరా చేస్తున్నారు. ప్రాసెసతో పాటు రవాణా, లోడింగ్, ప్యాకింగ్ వంటి ఖర్చులన్నీ కలిపి టన్నుకు రూ.5,500 ఖర్చు అవుతుంది. బీ గ్రేడ్ పేరిట సీడీడబ్ల్యూ గ్రేడ్ బెరైటీస్‌ను సరఫరా చేయడం వల్ల టన్నుకు రూ.5,426 మిగులుతోంది. జగన్ హయాం నుంచి గత ఐదేళ్లుగా ఈ దందా సాగుతోంది. ఏటా 1.20 లక్షల టన్నుల మేర ఓఎన్‌జీసీకి బెరైటీస్ ను సరఫరా చేస్తున్నారు. ఓఎన్‌జీసీ నుంచి అదనంగా బిల్లులు పొందుతున్నారు. కార్పొరేషన్‌లోని కొందరు పెద్దలు వ్యాపారులతో కుమ్మక్కయ్యారు. ఈ వ్యవహారంలో కడప జిల్లాకు చెందిన ఓ వైసీపీ నేత పాత్ర ఉన్నట్టు తెలుస్తోంది.

# అవును నాగలి కూడా కవిత్వాయుధమే..!





కొమ్మవరపు విల్సన్‌రావు రాసిన 'నాగలి కూడా ఆయుధమే' కవిత్వ సంపుటి కోసం రాసి న ముందుమాటలో ఆచార్య కొలకలూరి ఇనాక్ 'కవి తనను తాను గుర్తెరగడమే కవిత్వం' అంటా రు. తనను తాను ప్రేమించుకోలేని వాడు ఎదుటివాళ్లను ప్రేమించలేడన్నట్టు.. కవి అన్నవాడు ఎల్లప్పుడూ ఉంటూ సామాజిక మార్పులను, స్థితిగతులను పరిశీలిస్తూ, అందులో జరిగే సంఘటనలను తన కవిత్వంలో ప్రతిబింబిస్తూ పాఠకులను ఆలోచింపజేయాలి. అలాంటి కవిత్వం రాయాలంటే సదరు కవి ఎంతో నిబద్ధతకలవాడై ఉండాలి. సరిగ్గా అలాంటి నిబద్ధత కలిగి కవిత్వాన్ని శ్వాసిస్తూ కవిత్వమే జీవితంగా జీవిస్తున్న కొద్దిమంది సహృదయ తెలుగు కవుల్లో విల్సన్‌రావు ఒకరని 'న్యాయనిర్ణేతవూ నీవే' నుంచి 'దేవుడు తప్పిపోయాడు', 'నాగలి కూడా ఆయుధమే' వరకు ఆయన కవిత్వాన్ని పరిశీలిస్తే అర్థమవుతుంది. 'నాగలి కూడా ఆయుధమే' కవితల్లోకి వెళ్తే ఒక్కో కవిత ఒక్కో అనుభూతిని పాఠకుని స్థాయిని బట్టి అందిస్తున్నదని చెప్పవచ్చు. ఈ సంపుటిలో కవితలన్నీ దేనికదే అచ్చుపోసినట్టు, ఎక్కడ కూడా అవసరం లేని పదాలను వాడినట్టు అనిపించదు. చిన్న చిన్న కవితల్లోనూ విశ్వజనీన విషయాలను అలవోకగా కవిత్వం చేశారు రచయిత విల్సన్. కవిత్వం అంటే ఏమిటి? కవిత్వం ఎలా ఉండాలి? కవిత్వమనే సృజన కళ గురించి ఇతర కవులు తమ కవిత్వాన్ని పదును పెట్టుకోవటానికి అవసరమైన కవితా సామగ్రిని తన కవిత్వం ద్వారా అందిస్తారు. కవుల కవిత్వం కష్టజీవుల చెక్కిళ్లమీంచి జారే కన్నీళ్లను తుడిచి నవ్వుల పరిమళం అద్దుతూ సాంత్వన ఇవ్వాలంటూ.. జీవితం పట్ల భరో సానిచ్చే కవిత్వం ఎలా ఉండాలో డిఫైన్ చేస్తాడు. ఇద్దరు కలిసి కలబోసుకున్న కవి సమయాల్ని ఈ కవితలో ఇలా తలపోస్తాడు. 'ఈ నడిరాతిరి నక్షత్ర జలపాత హోరులో/ నువ్వు నా కళ్లముందు రూపు కడుతున్నట్టు/ నాలో స్వచ్ఛ కన్నీటి చెమ్మకోసం/ నువ్వు ఎదురుచూస్తున్నట్లు కలకంటున్నాను' అం టూ.. తన జీవితానికి ఎంతో భరోసానిచ్చి, అతిసున్నితంగా గుండెతడిని తడిమి ధిక్కార వ్యాకరణమైన సైదూ కవితా జలపాతాల్లో మునిగితేలుతూ తమ స్నేహతత్వాన్ని అజరామరం చేసే కవితనొక్కటి రాస్తానని ఆ జ్ఞాపకాల్ని నెమరేసుకుంటాడు. ఇంత విలక్షణమైన కవిత్వనాగలితో సాహితీ సేద్యం చేస్తూ కవిత్వప్రియుల హృదయాల్లో నిలిచిపోయే కవిత్వాన్ని రాస్తున్న విల్సన్‌రావు ఇంకా తన కవిత్వ సృజనకు పదును పెడుతూ, అద్భుతమైన కవిత్వ సంపుటాలను వెలువరించాలి.

### ఈ ఆహారాలను తింటే చాలు

# రక్తం కడిగేసినట్లు క్లీన్ అవుతుంది

మన శరీరానికి రక్తం ఇంధనం లాంటిదని చెప్పవచ్చు. ఇది అనేక రకాల పోషకాలను శరీరంలోని కణాలకు, అవయవాలకు సరఫరా చేస్తుంది. అలాగే ఆక్సిజన్‌ను రవాణా చేస్తుంది. దీంతో శరీర అవయవాలకు ఎప్పటికప్పుడు శక్తి, పోషణ లభిస్తాయి. అలాగే ఆయా అవయవాల్లో పేరుకుపోయే వ్యర్థాలను రక్తం బయటకు తీసుకు వస్తుంది. అందువల్ల రక్తం చాలా శుభ్రంగా ఉండాలి. రక్తంలో గ్లూకోజ్ లేదా కొవ్వులు, ఇతర పోషకాలు సరైన స్థాయిలో ఉండాలి. వ్యర్థాలు కూడా పేరుకుపోకూడదు. అందుకు గాను రక్తాన్ని



శుభ్రం చేసుకోవాల్సి ఉంటుంది. దీంతో వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు. ఇక పలు రకాల ఆహారాలను తీసుకోవడం వల్ల రక్తశుద్ధి జరుగుతుంది. రక్తం శుభ్రంగా మారి రోగాల నుంచి బయట పడతాము. ఇక రక్తం శుద్ధి అవ్వాలంటే అందుకు తీసుకోవాల్సిన ఆహారాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం.

**వెల్లుల్లి..**

కొందరు రోజుకు తగినన్ని నీళ్లను తాగరు. దీంతో రక్తంలో వ్యర్థాలు పేరుకుపోతాయన్న విషయాన్ని గుర్తుంచుకోవాలి. రక్తం శుభ్రంగా ఉండాలన్నా, అందులోని వ్యర్థాలు బయటకు ఎప్పటికప్పుడు పోవాలన్నా నీళ్లను రోజూ తగిన మోతాదులో తాగాల్సి ఉంటుంది. అలాగే కిడ్నీలు కూడా ఆరోగ్యంగా ఉంటాయి. ఇక రక్త శుద్ధి జరగాలంటే రోజూ ఉదయం పచ్చి వెల్లుల్లి రెబ్బలను నేరుగా అలాగే తింటుండాలి. ఇవి ఘాటుగా ఉంటాయి కనుక చాలా మంది తినలేరు. అయితే వెల్లుల్లిని తేనెతో కలిపి తినవచ్చు. దీంతో కొలెస్ట్రాల్ లెవల్స్ తగ్గుతాయి. రక్తంలో ఉండే వ్యర్థాలు సులభంగా బయటకు పోతాయి. కనుక వెల్లుల్లిని రోజూ ఆహారంలో భాగం చేసుకోవాలి. అలాగే రోజూ భోజనం చేసిన అనంతరం చిన్న బెల్లం ముక్కను తినడం వల్ల కూడా రక్తం శుద్ధి అవుతుంది. శరీరంలో రక్త సరఫరా పెరుగుతుంది. బీపీ నియంత్రణలోకి వస్తుంది.

**పసుపు..**

పసుపును మనం నిత్యం వంటల్లో ఉపయోగిస్తుంటాం. పసుపు కూడా రక్తాన్ని శుద్ధి చేయడంలో అద్భుతంగా పనిచేస్తుంది. ఇందులో అనేక రకాల యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి మనల్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. రక్తాన్ని శుద్ధి చేస్తాయి. రోజూ పుసుపు టీ తాగవచ్చు. లేదా రాత్రి పూట పాలలో పసుపు కలిపి తాగినా కూడా మేలు జరుగుతుంది. అదేవిధంగా నిమ్మరసం కూడా ఎంతగానో ఉపయోగపడుతుంది. నిమ్మరసం సేవిస్తుంటే కేవలం రక్తం శుద్ధి జరగడమే కాదు లివర్, శరీరం కూడా శుభ్రంగా మారుతాయి. వ్యర్థాలు సులభంగా బయటకు పోతాయి. కిడ్నీలు ఆరోగ్యంగా ఉంటాయి. అలాగే యాపిల్స్‌ను కూడా ఆహారంలో భాగం చేసుకోవచ్చు. ఇవి కూడా రక్తాన్ని క్లీన్ చేయగలవు. రక్తం తయారయ్యేలా చేస్తాయి. దీంతో రక్తహీనత నుంచి బయట పడవచ్చు.

**క్యాబేజీ..**

ఆకుపచ్చని కూరగాయలు లేదా ఆకుకూరల్లో ఐరన్ సమృద్ధిగా ఉంటుంది. ఇది రక్తహీనతను తగ్గిస్తుంది. రక్త సరఫరా మెరుగు పడేలా చేస్తుంది. దీంతో రక్తశుద్ధి కూడా జరుగుతుంది. ఇక క్యాబేజీని కూడా ఆహారంలో భాగం చేసుకుంటే మేలు జరుగుతుంది. దీంతోనూ రక్తం శుభ్రంగా మారుతుంది. ఓట్స్, నట్స్‌ను ఆహారంలో భాగం చేసుకుంటే శరీరానికి శక్తి, పోషణ లభించడమే కాదు రక్తం క్లీన్ అవుతుంది. ఇలా పలు రకాల ఆహారాలను తీసుకోవడం వల్ల రక్తాన్ని క్లీన్ చేసుకోవచ్చు. దీంతోపాటు కిడ్నీలు కూడా ఆరోగ్యంగా ఉంటాయి. మూత్రం సాఫీగా జారీ అవుతుంది. ఆరోగ్యంగా ఉంటారు.

# అమెరికా మాజీ అధ్యక్షుడు జిమ్మి కార్టర్ కన్నుమూత

అమెరికా మాజీ అధ్యక్షుడు, నోబెల్ శాంతి బహుమతి గ్రహీత జిమ్మీ కార్టర్ కన్నుమూశారు. అనారోగ్య



కారణాలతో జార్జియాలోని ప్లెయిన్స్‌లో ఉన్న తన నివాసంలో తుదిశ్వాస విడిచినట్లు ఆయన కుమారుడు జేమ్స్ ఇ. కార్టర్ తెలిపారు. రెండు నెలల క్రితమే (అక్టోబర్ 1న) 100వ పుట్టిన రోజు జరుపుకున్న కార్టర్.. అమెరికాకు 39వ అధ్యక్షుడిగా వ్యవహరించారు. దీంతో అమెరికా చరిత్రలో ఎక్కువ రోజులు జీవించిన తొలి ప్రెసిడెంట్‌గా రికార్డు సృష్టించారు. 2002లో నోబెల్ శాంతి పురస్కారం దక్కించుకున్నారు. ప్రస్తుతం ఆయన డెమొక్రటిక్ పార్టీ సభ్యుడిగా ఉన్నారు. 1924 అక్టోబర్ 1న రైతు కుటుంబంలో జన్మించిన జిమ్మీ కార్టర్.. అమెరికా రాజకీయాల్లో కీలక పాత్ర పోషించారు. 1977లో అసాధారణ రీతిలో ఆయన దేశాధ్యక్ష బాధ్యతలు చేపట్టారు. 1981 వరకు ప్రెసిడెంట్‌గా కొనసాగారు. కాగా, 1946లో యూఎస్ నవల్ అకాడమీలో చేరిన జిమ్మీ కార్టర్, ఆ తర్వాత యూఎస్ నేవీ సబ్‌మెరైన్ సర్వీస్‌లో పని చేశారు. మిలిటరీ సేవలు ముగించుకున్న తర్వాత తన కుటుంబంతో కలిసి పల్లీల వ్యాపారాన్ని మొదలుపెట్టారు. అమెరికాలో పెరిగిపోతున్న జాత్యాహంకారాన్ని చూసి తట్టుకోలేక 1960ల్లో రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. 1971లో తొలిసారిగా జార్జియా రాష్ట్రానికి గవర్నర్‌గా ఎన్నికయ్యారు. సరిగ్గా ఆరేండ్ల తర్వాత రిపబ్లికన్ పార్టీ అధ్యక్షుడు గెరాల్డ్ ఫోర్డ్‌ను ఓడించి జిమ్మీ కార్టర్ అమెరికా ప్రెసిడెంట్‌గా ఎన్నికయ్యారు. 1976లో రిప్లబిక్ పార్టీ ప్రెసిడెంట్ గెరాల్డ్ ఫోర్డ్‌పై గెలిచి, అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టారు. తన పదవీకాలంలో మానవ హక్కుల పరిరక్షణతోపాటు పర్యావరణ సంక్షేమం కోసం కృషి చేశారు. 1978లో ఇజ్రాయిల్, ఈజిప్ట్ మధ్య శాంతి ఒప్పందం కుదరడంలో కార్టర్ కీలక పాత్ర పోషించారు. 2002లో నోబెల్ శాంతి బహుమతి అందుకున్నారు. కార్టర్ భార్య రోసలెన్ స్మిత్.. 2023లో 96 ఏండ్ల వయసులో మృతి చెందారు. వీరికి నలుగురు సంతానం. కాగా, 1978 లో అప్పటి జనతా పార్టీ ప్రభుత్వం ఆహ్వానం మేరకు ఆయన భారతదేశంలో మూడు రోజుల పాటు పర్యటించారు. ఆ సందర్భంగా గుర్‌గావ్ సమీపంలోని దౌల్తాపూర్‌ను సందర్శించడంతో



ఆ ఊరు పేరు కాస్తా కార్టర్‌పూర్‌గా మారిపోయింది. కాగా, జిమ్మీ కార్టర్ మృతిపట్ల అమెరికా అధ్యక్షుడు జో బైడెన్, ప్రమథ మహిళ జిల్ బైడెన్ సంతాపం తెలిపారు.

# సమాజ పరిణామ ప్రతిబింబం

'కృష్ణశాస్త్రి బాధ ప్రపంచానికి బాధ. ప్రపంచపు బాధ అంతా శ్రీశ్రీ బాధ.' అని చలం మహా ప్రస్థానానికి రాసిన ముందుమాటలో చెప్తాడు. తను వ్యక్తిగతంగా వంపి ప్రపంచానికి పంచడం ఒక పద్ధతి. తన ముందు జరుగుతున్న అనేక విషయాలకు సంచలించి, దాన్ని అక్షరబద్ధం చేయడం ఇంకో పద్ధతి. ఈ రెండవ బాధే నేటి అన్ని అస్తిత్వ వాదాలకు మూలం. అన్ని ఉద్యమాలకు, ప్రశ్నలకు హేతువుగా నిలిచేదిదే. ఒక అణచివేతకు సమాధానంగా, ఒక ప్రశ్నకు నిలువెత్తు జవాబుగా సాహిత్యం రావడం, ప్రథమంగా కవిత్వం రావడం తెలుగు సాహిత్యంలో, లేక భారతీయ సాహిత్యంలో, ఆ మాటకొస్తే ప్రపంచ సాహిత్యంలో ఎక్కడైనా జరుగుతున్నదే. 'తనకు ప్రపంచానికి సామరస్యం కుదిరేదాకా కవి చేసే అంతర్ బహిర్ యుద్ధారావమే కవిత్వం' అంటూ అదే ముందుమాటలో చలం చెప్పిన నిర్వచనం ఈ సామాజిక బాధ నుంచి పొటమరించిందే. ఒకప్పటి అస్వతంత్ర భారతదేశంలో భారతీయత అవమానించబడింది. ఇది ముక్కలుగా ఉండే దేశమే గాని, దీనికి అస్తిత్వం లేదన్నారు పరపాలకులు. అట్లాంటి అధికృత వ్యక్తీకరణకు సమాధానంగా వచ్చిందే. ఈ పునర్జీవన ఉద్యమం చరిత్ర రచనతో ప్రారంభమై సాంస్కృతిక అస్తిత్వం ప్రకటిస్తూ కవితా రచనై కొనసాగింది. భారతీయ సాంస్కృతిక అస్తిత్వం కోసం బండార్కర్ (1837-1925) చరిత్ర రచన చేశాడు. ఇంకా ఎందరో చారిత్రక పరిశోధకులు తెరమీదికి వచ్చారు. ఫలితంగా భారతీయ సంస్కృతిని చిత్రీకరించిన కవిత్వం వచ్చింది. రవీంద్రనాథ్ ఠాగూర్ 1861-1941 జాతీయవాదం, మానవతావాదం పునాదులుగా వికసించిన కవి. స్వతంత్రేచ్ఛ వ్యక్తం చేసిన ఆయన చూడండి. అదే సమయంలో బంకించంద్ర రాసిన వందేమాతరం ఒక సంచలన జాతీయగీతం. రవీంద్రుని జనగణమన ఇప్పటికీ మనకు నిత్య స్మరణీయం. ఇదే కోవలో కవిత్వం రాసిన సరోజినీ నాయుడు రాసిన పేర్కొనదగినవి. జెండా ఊంఛా రహే హమారా రాసిన శ్యామలాల్ గుప్తా, 'ఇంక్విలాబ్ జిందాబాద్' అని నినదించిన హసరత్ మొహాని, రాసిన అరబిందో ఇట్లాగా ఎందరో కవులను పేర్కొనవచ్చు. క్రమంగా ఈ జాతీయవాదం దక్షిణాది కవులకు ప్రేరణ కలిగించింది. ఆ గాలితో వాళు కూడా ఈ కవిత్వం రాయడం మొదలుపెట్టారు. రాయప్రోలు, విశ్వనాథ, తుమ్మల లాంటి వాళ్లందరూ ఈ అంశం ఎత్తుకున్నారు. గురజాడలో కూడా ఈ వాదం మొలకెత్తినప్పటికీ అది ఇంకొంచెం ముందు అడుగు వేసి సామాజికవాదంగా పరిణమించడం మనం గమనిస్తాం. తెలుగు సాహిత్యంలో 'భరతఖండమ్ము చక్క ని పాడియావు' అనే పద్యం జాతిని ఉర్రూతలూగించింది. కానీ, ఈ చైతన్యంలో ద్రావిడ స్పృహ, లేక దక్షిణాది అస్తిత్వ స్పృహ లోపించింది. జన గణ మన గీతంలో కూడా దక్షిణాది స్పృహ నామమాత్రమే. దక్షిణభారతం కూడా తన అస్తిత్వం ప్రకటించుకోవలసిన అగత్యం ఏర్పడింది. ఫలితంగా దక్షిణ భారతం తన చరిత్రను సంస్కృతిని స్మరించుకున్నది. దక్షిణాత్యుల ఆత్మ స్పృహతో నీలకంఠశాస్త్రి లాంటి రచనలు ఉత్ప్రేరకంగా నిలిచాయి. ఇలాంటి రచనలు ఎన్నో వెలువడ్డాయి. తెలుగుదేశంలో ఖండవల్లి లక్ష్మీరంజనం, బాలేందు శేఖరం, సురవరం ప్రతాపరెడ్డి లాంటి రచయితల చారిత్రక, సాంస్కృతిక స్పృహ అనితరంగా పనిచేసింది. ఈ స్పృహే తెలుగు కవిత్వంలో ప్రవేశించింది. 'గోదావరి పావనోదార వాః పూర మఖిలభారతము మాదన్న నాడు' లాంటి పద్యాల సృష్టి జరిగింది. 'చెయ్యెత్తి జైకొట్టు తెలుగోడా' లాంటి పాటలు వచ్చాయి. 'తెలివిగలవాళ్లంతా తెలుగోళ్లే' అన్న దురభిమానం విస్తరించింది. కానీ, అందులో తెలంగాణ స్పృహ లోపించింది. తెలంగాణలో కవులు లేరని శూన్యవాదం తలెత్తింది. సురవరం గోల్కొండ సం చిక దీన్ని సవాలు చేసింది. తర్వాత దాశరథి 'నా తెలంగాణ కోటి రత్నాలవీణ' అని గర్జించాడు. క్రమంగా తెలంగాణ చైతన్యం విస్తరించింది. తన స్వీయ అస్తిత్వం ప్రకటించింది. శంకరంబాడి సుందరాచారి రాష్ట్ర గీతంలో తెలంగాణ ప్రస్తావన నామమాత్రం కావడంతో తెలంగాణ కవి ప్రశ్నించిండు. సంగనభట్ల నరసయ్య, సుంకిరెడ్డి నారాయణరెడ్డి, సంగిశెట్టి లాంటి అనేకమంది చరిత్ర రచయితలు బయల్దేరారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ అనంతరం తెలంగాణ జాగృతి, శ్రీ రామోజు హరగోపాల్, వేముగంటి మురళి లాంటి చారిత్రక పరిశోధకులతో చరిత్ర రాయించింది. బతుకమ్మ, బోనాలు, బొడ్డెమ్మ తెలంగాణ సాంస్కృతికతను ప్రతిఫలించాయి. ఫలితంగా పొక్కిలి, మత్తడి, మునుం, జాగో జగావో, తెలంగాణ కవిత లాంటి అనేక కవితా సంకలనాలు తెలంగాణ అస్తిత్వాన్ని ప్రకటించాయి. ఈ సందర్భంగా వచన కవిత్వం ఇతర ప్రక్రియల కంటే విశిష్ట స్థానంలో నిలబడింది. అనేక ఇతర ప్రక్రియలకు తాత్విక స్పృహను ప్రోది చేసింది. ఇది పద్యం, పాట, కథ, నవల లాంటి ఇతర ప్రక్రియలోకి, తెలంగాణ స్పృహను అందించింది. క్రమంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ అనంతరం కూడా వచన కవిత్వం సాహిత్యరంగంలో ఒక ప్రధాన ప్రక్రియగా నిలబడింది. ఇట్లాంటి వచన కవిత్వం పరిణామాన్ని,



వస్తువుతో పాటు పొందే నిర్మాణాన్ని, ప్రేరణలను ఒకసారి పరిశీలిద్దాం. బెల్లంకొండ సంపత్ కుమార్ ప్రతీకలతో అనుభూతిని సుసంపన్నం చేస్తున్నాడు. 'రంగులు పెత్తనమెత్తి/ రాజ్యం చేస్తుంటే/ కన్ను కాపాడుకునేది ఎట్లా?' అని వాపోతున్నాడు. ఈ విధంగా అరుణ నారద భట్ల, గాజోజు నాగభూషణం, సీహెచ్ ఉషారాణి, వాసరచెట్ల జయంతి, చమన్ సింగ్, మెర్సీ మార్గరెట్, బిల్ల మహేందర్ లాంటి కవులు ఎందరో తమ నిర్మాణ కుశలతను పెంచుకుంటూనే సమాంతర సామాజిక పరిస్థితులకు ప్రతిబింబాలై ప్రయాణం చేస్తున్నారు. నిజానికి ఏ కవి పరిపూర్ణుడు అని ఎవరూ చెప్పలేరు. అతని నిరంతర సాధనే, సామాజిక అవగాహనే అతణ్ని మరింత ఉన్నతంగా తీర్చిదిద్దుతుంది. ఆంగ్ల కవిత్వంలో 19వ శతాబ్ది ఉత్తరార్థంలో వచన కవిత్వం విస్తరించింది. అది 20 శతాబ్ది కల్లా ఒక బలమైన సాహితీ ప్రక్రియగా రూపాంతరం చెందింది. ఫ్రెంచ్ పదం కవిత్వానికి ప్రాతిపదికైంది. నుంచి లండన్ లో 1909లోని ఇది నిర్దిష్టత పొంద డం చూస్తాం. ఇక తెలుగు వచన కవిత్వంలో పద్యంలోని ఛందో లయ, గేయంలోని తాళ లయ సంగీ తం అధికారం తప్పించి, వస్తువు ప్రధానంగానే ఈ కవిత్వం పురుడు పోసుకున్నది. ఆధునిక కవిత్వం ఈ వరకు వచ్చిన సంప్రదాయ పరిణామవాదాన్ని తెలు గు కవిత్వం పేరిట, తెలంగాణ కవిత్వానికి సరైన ప్రాతినిధ్యం ఇవ్వకుండా జరిగిన సాహిత్య చరిత్ర పరిశోధనలను మినహాయిస్తే తెలంగాణ కవిత్వం ఈ వరకే చెప్పినట్టు ఒక ప్రశ్నకు, ఒక అణచివేతకు సమాధానంగానే విజృంభించింది. కందుకూరి వీరేశలింగం రాయప్రోలు సుబ్బారావు యుగాల నుంచి నిన్నమొన్నటి వచన కవిత్వ విశ్లేషణ దాకా తెలంగాణ కవి త్వం తెలుగు కవిత్వంలో ఒక చిన్న పాయగా మాత్ర మే చిత్రించారు. అంతెందుకు? ఇటీవల ఆంధ్ర ప్రాంతం నుంచి వస్తున్న కవితా సంకలనాల్లో ఒకరిద్దరు తెలంగాణ కవులను మినహాయిస్తే మిగతా కవులు గాని, వాళ్లు చెప్తున్న భావజాలం గానీ పరోక్షంగా వలస పెత్తనాన్ని మళ్లీ మనపై రుద్దే ప్రయత్నంగానే కనబడుతున్నది. కొన్ని కవితా సంకలనాల్లో చిత్రంగా ఇక్కడి కవులు కూడా సంపాదక భాగస్వామ్యం తీసుకోవడం, అదేదో కవితల ప్రచురణలో మహా ప్రమాణాలు పాటిస్తున్నామని, ఆంధ్ర ప్రమాణాలతో జబ్బచరచుకోవడం ఇక్కడి కొందరు మహా కవులకు ఇంకా అమాయకత్వంతో ఆవహించిన ఆం ధ్ర భ్రమగా మనం గుర్తించాలి. కాగా ఈ వరకే చెప్పినట్టు ఈ ఆంధ్ర దృక్పథంతో సాగిన విగడనను పక్క కు పెడితే, సాహిత్యంలో వినిర్మాణ వాదం ప్రవేశించిన తర్వాత తెలంగాణ వాదం మరింత అస్తిత్వంతో తొణికిసలాడింది. ఈ క్రమంలో తెలంగాణ వచన కవిత్వాన్ని పరిశీలిస్తే ఎన్నో విశేషాలు కనబడతాయి. వచన కవితారచనను గురించి. అంటాడు. వచ న కవితలో వచనం దూరితే తాను చెప్పదలుచుకు న్న వస్తువుకు చాలా అన్యాయం జరుగుతుంది. ఈ వచనం దూరకుండా కాపాడే శక్తి కవికి సాధన ద్వారానే వస్తుంది. అభ్యాసుడైన కవికి సాధారణంగా వస్తువే భాషను, నిర్మాణాన్ని ఎన్నుకుంటుంది. ఇది కవితాత్వికతకు అనురూపమైన వ్యక్తీకరణను సాధిస్తుంది. తాత్వికత కవి వ్యక్తిత్వానికి అనురూపంగా ఉంటుంది. తాత్వికత కవి సామాజిక వర్గాన్ని బట్టి, అతడు పుట్టిపెరిగిన వాతావరణాన్ని బట్టి, విద్యాలయాన్ని బట్టి, తల్లిదండ్రులను బట్టి వస్తుంది. కవితా వస్తువుకు తల్లిదండ్రి, భార్య, అన్న, చిన్ననాటి స్నేహితుడు, తన ఊరు, తన ముందు జరిగిన యాక్సిడెంట్, సంతోషం, దుఃఖం, ప్రణయం, సోదరి ప్రేమ ఇట్లా రకరకాల అంశాలు ప్రేరకాలవుతాయి. అతని వ్యక్తిత్వాన్ని బట్టి, సాధనను బట్టి, జ్ఞానాన్ని అనుసరించి వ్యక్తీకరణ ఉంటుంది. తెలంగాణ కవులు తమకు ఈ వరకు ఉన్న ప్రాపంచిక దృక్పథాన్ని తాత్విక పునాదులను నిర్మాణవాదం ద్వారా పొందిన స్ఫూర్తితో తెలంగాణకు అనుసంధానించడం చూస్తున్నాం. తెలంగాణ ఉద్యమ సందర్భంలోనూ, రాష్ట్ర అవతరణ జరిగినాక మన కలలు ఫలవంతం చేసుకునే దిశలోనూ తెలంగాణ కవి వ్యక్తీకరణలు ప్రత్యేకంగా గమనించదగినవి. రాజ్యం నిరంకుశత్వం ప్రశ్నిస్తూ 1980-90 వరకు రాసిన కవి గ్రామాల్లో భూస్వామ్యం నడ్డివిరిచే వరకే ఆగిపోలేదు. ఊహాజనితమైన విశాలతతో అగమ్యంగా ఉన్న తన విప్లవ భావజాలాన్ని తెలంగాణ వైపునకు మరలించాడు. వర్గ శత్రువు కంటే వలస దోపిడి దారే ప్రమాదకారి అని తెలంగాణ కవి గుర్తించిండు. ఈ వరకు స్త్రీవాద, దళితవాద, మైనారిటీ వాద వరుసలో ఉన్న తెలంగాణ సాహిత్యకారులకు తెలంగాణ దోపిడీ తక్షణ సమస్య అని అర్థమైంది. క్రమంగా తెలంగాణ సాహిత్య కారుని అడుగులు ఈ విషయంగా ముందుకు పడడం జరిగింది. ఫ్రెంచ్ విప్లవానికి ఊపిరి లూదిన థామస్ పెయిన్, తెలంగాణ బుద్ధిజీవికి ఆదర్శం అయ్యాడు. 1996లో జరిగిన సిద్దిపేట మంజీరా రచయితల సభ,1997, నవంబర్ 1 హైదరాబాద్‌లో మొజాంజాహీ మార్కెట్ అశోక్ టాకీస్‌లో ఫోరం ఫర్ ఫ్రీడమ్ ఆఫ్ ఎక్స్‌ప్రెషన్ పేరుతో జరిగిన సభ, 1997లో వరంగల్‌లో జరిగిన డిక్లరేషన్ సభ, బుద్ధిజీవులు తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకతను సూచిస్తూ చేసిన ప్రయత్నాలు. నాటి తెలంగాణలో ఒక దిశలో రైతుల ఆత్మహత్యలు నిత్యకృత్యమయ్యాయి. అమానవ త్వం మన సాంస్కృతిక విలువలని ప్రశ్నార్థకం చేసిం ది. ఈ విషయమే ఎస్.రఘు ఇట్లా ప్రస్తావిస్తాడు. 'ఎండిపోయిన కన్నీటి చారికల లాంటి నేల మీద ఆంధ్ర రాజకీయాల వ్యాపారరంగాల్లో ఎండుటాకుల్లా రాలిపోతున్నాం కళ్ల ఎదుటే కాళ్ళ కింద భూమి కోల్పోతున్న నిరాశ్రయులం (పొక్కిలి ) ఈ విధంగా అనేకమంది కవుల జీవవంతమైన కృషి ఉద్యమంతో పాటు కొనసాగింది. చివరికి కవి కల నెరవేరింది. తెలంగాణ సాకారమైంది. సబ్బండవర్ణాల సమరం విజయకేతనం ఎగురవేసింది. తెలంగాణ రాష్ట్ర సాధన అనంతరం కూడా కవి విశ్రమించలేదు. ఏనాడు ఏ రకమైన ప్రశ్న తెలఎత్తినా, కవి స్పృహ అందుకు అనుగుణంగా పరావర్తనం చెందుతూనే ఉన్నది. తెలంగాణ రాష్ట్ర సాధన అనంతరం కవులు తన ప్రయాణం ఆపలేదు. కాగామళ్లీ ఇప్పుడు ఆంధ్ర వలసవాదులు బహురూపాలతో తెలంగాణ అస్తిత్వాన్ని ప్రశ్నార్థకం చేస్తూనే ఉన్నారు. కవికి కవితా సాధనతో పాటు ఆధునిక సామాజిక పరిణామాల పట్ల మరింత జాగ్రత్త అవసరమైన కాలం మళ్లీ వచ్చింది. మన అస్తిత్వానికి కొత్త ఆటంకాలు సృష్టిస్తూనే ఉన్నారు. తెలంగాణ కవి ఉద్యమ స్పృహతో పునరుత్థానం చెందవలసిన సందర్భం మళ్లీ ఆసన్నమవుతున్నది.

# నేను పోపు పెడితే..



రమాయణం

మా ఊర్లో వంట అయ్యగార్ల ఇళ్లు పెద్దగా లేవు. ఉన్న ఒకటి రెండు ఇళ్లల్లో మగవాళ్లు చదువుకొని ఉద్యోగాలు చేసేవాళ్లు లేదా వైష్ణవ ఆలయాల్లో పూజారులుగా ఉండేవాళ్లు. వాళ్లకు వ్యవసాయ భూములూ, మంచి ఇళ్లూ ఉండడంతో బయటివాళ్ల కోసం వంటలు చేయాల్సిన అవసరం ఉండేది కాదు. బమ్మెరలో ఎప్పుడూ వంటకూ, టిఫిన్లు చేయడానికి కూడా అయ్యగార్లు ఉండేవారు. ఆడవాళ్లకు పెద్దగా పని ఉండేది కాదు.నానమ్మ వాళ్ల ఊరు కూనూరులో అయిదారు అయ్యగార్ల ఇళ్లు ఉండేవి. అయ్యగార్లంటే మరెవరో కారు, తమిళనాడులో అయ్యంగార్లనే ఇక్కడలా అంటారని అమ్మ చెప్పింది. రామానుజాచార్య ప్రభావం వల్ల వైష్ణవం వ్యాపించి శ్రీరంగం, తిరుమల, భద్రాచలం, యాదగిరి గుట్ట లాంటి వైష్ణవ క్షేత్రాల్లో రామానుజ సంప్రదాయంలోనే ఆరాధనలు, పర్వదినాలు జరిపేవారు. ఈ అయ్యగార్లలో కొందరు పూజారులుగా, మరి కొంతమంది వంటలవాళ్లుగా ఉండేవారు. వీళ్లలో చాలా మంది కనీసం రోజూ తిండి దొరకడమే కష్టంగా గడిపేవాళ్లు. పేరుకే గొప్ప కులం కానీ .. చాలామందికి లాగానే వాళ్లకు ఎలాంటి ఆదాయమూ లేకపోయేది. గూనపెంకుల పాత ఇళ్లు, ఎవరైనా వడ్లో, బియ్యమో ఇస్తే వాటికి జతగా పెరట్లో కాసిన ఆకుకూరలో, పాదులకు కాసిన కాయగూరలో వండుకుని తినేవారు. మా నాయనమ్మకు వంట చేయడం అంటే ఇష్టం ఉండేది కాదు. మిగతా పనులు ఎన్నైనా చేసేది గానీ వంటంటే చికాకు. 'రోజూ ఎవరన్న ఒండితే.. వాండ్ల కాళ్లు కడిగి నెత్తిల చల్లుకుంట' అనేది. అయితే.. ఆమెకు ఎప్పుడూ వంటకు ఓ అయ్యగారో, అమ్మగారో ఉండేవాళ్లు. ఎప్పుడైనా వాళ్ళల్లో ఎవరు లేకపోయినా ఆమె తెగ చిరాకుపడిపోయేది. అయ్యగార్ల కుటుంబాల్లో అండమ్మ గారు, భట్టర్ లక్ష్మయ్య గార్లది ఒక కుటుంబం. అండమ్మగారు రెండు మూడు రోజులకోసారి పొద్దున్నే ఇంటికి వచ్చి నాయనమ్మ దగ్గర చాయ్ తాగి, ఊరి మీద ముచ్చట్లన్నీ చెప్పేది. చూస్తూ ఉండగానే పదకొండు అయ్యేది. అప్పుడు అండమ్మగారు 'బియ్యం ఎక్కడున్నయి దొరసానీ! ఎసరు గిన్నె ఎక్కడున్నది?! కూరగాయలు ఎక్కడున్నయి?! ఏం ఒండాలే?!' అని అడిగేది. మా నాయనమ్మ లోపల్లోపల ఎగిరి గంతేసినా, 'ఎహె! ఎందుకు తియ్యమ్మ , నేను ఒండుకుంట' అనేది. 'అయ్యో , గదేందమ్మా ! నేను ఉండంగ మీరు ఒండుకునుడు ఏంది?! ఏందో మాట్లాడుకుంటు ఉంటె పదకొండాయె. ఇంత ఒండి మీకింత పెడ్త' అనేది. మా నాయనమ్మకు కావాల్సింది కూడా అదే! సాయంత్రం దాకా ఉండి అప్పుడు కూడా చాయ్ తాగి 'గిన్ని పెసళ్లు పెట్టరాదమ్మా %%% పండినట్టున్నయి గద! గా ఆనిగెపు కాయ ఒకటిస్తె ఒండుకుంటం' అని ఎన్నో నిత్యావసర వస్తువుల్ని పట్టుకుపోయేది. నాయనమ్మ కూడా 'పాపం, ఏదో అడుగుతున్నది. ఇస్తె ఏం బాయె' అంటూ తాతయ్యకు తెలియకుండా ఇంట్లో ఉన్న ధాన్యమో, కూరగాయలో, ఏవైనా వస్తువులో ఇస్తూ ఉండేది. ఆ విధంగా నెలలో సగం రోజులు అండమ్మ గారు రావడం, వంటలు చేయడం జరిగేది. ఆ తరువాత కొన్నాళ్లకు అండమ్మ గారు, ఆమె భర్త మా ఊరి మీదుగా ఏదో ఊరికి వెళ్తూనో, వస్తూనో మా ఇంటికి వచ్చేవాళ్ళు. అలా వచ్చినవాళ్లు వారం, పది రోజులు ఉండటం ఒక్కోసారి నెలకు పైగా ఉండటం మాకు అలవాటయిపోయింది. ఒక్కోసారి లక్ష్మయ్య గారూ, మరోసారి అండమ్మ గారూ ఒక్కరే వచ్చేవారు. అయితే ఇద్దరూ వచ్చినప్పుడే ఉండేది అసలు కథ. వాళ్లిద్దరికీ క్షణం పడేది కాదు. ఏదో చిన్న విషయం మీద మొదలై ఒకళ్లనొకళ్లు తిట్టుకునేవాళ్లు.'మీ ఇంట్లనే గింత, మీ వంశమే గింత! గయ్యాళి కొంపనించి పిల్ల ఒద్దన్నా మా ఓండ్లు ఇనలే!' అనేవాడాయన. 'ఆc నీకెవ్వడో పిల్లనిచ్చిన్రు! ఏండ్లు ఒచ్చి ముదిరిపోతె మీ నాయనమ్మ మా ఓండ్లను బతిలాడితె ఏదో పోనియ్యని ఇచ్చిన్రు. నాకంటె ఏడేండ్లు పెద్ద, కోతి మూతి మొకపోనికి ఎవరిద్దురు?! నా కుతికె కోసిన్రు!' అని ఆవిడ మొదలుపెట్టేది. 'నీ బొంద! మీ నాయినకు ఆడి సంతానం, పెండ్లిండ్లు జెయ్యలేక తిప్పలబడుతుంటె ఏదో మర్యాద, పెద్ద మనిషి, ఇల్లు దోసుకొని ఒచ్చిండని చేసుకున్నం. గింతపాటి ఎత్తు పండ్ల రంభ మాకు దొరుకక పోవునా?!' అనేవాడు అయ్యగారు ఉక్రోషంగా. దాంతో గొడవ ఇక పరాకాష్ఠకు చేరుకునేది. ఆయన తోడబుట్టిన వాళ్లు, తల్లిదండ్రులు, పూర్వికులు కూడా ఆవిడ తాలూకూ తిట్ల నుండి తప్పించుకోలేక పోయేవారు. ఆయనా అంతే కాకపోతే ఆమెను మాత్రమే తిట్టేవాడు. ఈ లోగా అమ్మ ఇద్దరికీ రెండోసారి చాయ్ ఇచ్చి 'ఏమి లొల్లి ?! అందరు ఇంటున్నరు, ఇగ బంజేయండి. అయ్యగారూ! మీరన్న ఊరుకోండి!' అనగానే గొడవ ఆపేసేవారు. కాసేపటికి ఆయనే తొందరగా స్నానం చేసి 'ఇగ ఏం ఒండాల్నో చెప్పండమ్మా!' అమ్మతో అని, వంట మొదలుపెడుతూ 'గా కూరగాయలన్న కోసియ్య రాదూ, జిడ్డు తీరుగ కూచోకపోతె! స్థానం (స్నానం) లేదు, ఏమి లేదు, నీకైతె చెడ చాదస్తం (బద్ధకం) అయ్యింది' అని భార్యను అనేవాడు. ఇక మళ్లీ గొడవ మొదలయ్యేది. 'ఉడుకుడుకు నీళ్ళన్ని నువ్వే చేస్తివి, నేనెప్పుడు జెయ్యాలె?! అయినా నేను ఒండుత తియ్యి. నువ్వు ఇంతలకు కూరగాయలు గొయ్యి. అయినా, నేను జేసినంత బాగ నువ్వు జేస్తవా ఒంట! గా తోటకూర తెంపు, బొగ్గుల పొయ్యి మీద పప్పేస్త, చామగడ్డ అంటు పులుసు జేసి, దోసకాయ తొక్కు నూరుత. ఎంతల ఐతది?! నేను పోపు పెట్టిన్నంటె ఊరంత గుప్పుమనాలె !' అనేది అండమ్మగారు. 'నీ పాడె ఒంట ఒండినవు తియ్యి' అంటూ ఆయన విసుక్కుని ఇప్పటి వాళ్లు మాటిమాటికీ' డియర్, డాళింగ్ అనే పదాలు వాడినట్టుగా 'నీ బొంద, నీ పాడె' అంటూ ఆమెను తిట్టేవాడు. అది మరో ఇరాన్, ఇరాక్ యుద్ధంలా అలా సాగుతూనే ఉండేది. వాళ్లిద్దరూ సామరస్యంగా నవ్వుకుంటూ మాట్లాడుకోవడం నేనెప్పుడూ చూడలేదు. వీళ్లు భార్యాభర్తలా, శత్రువులా అనిపించేది. ఏమాటకామాటే చెప్పాలి, ఇద్దరూ బాగా వంట చేసేవాళ్లే!! ఆ రుచి ఇప్పటికీ మర్చిపోలేం!!

# రూపాయి పతనం బెడిసికొడుతున్న ప్రయత్నాలు


రూపీ ఏ 85.80

ఇంట్రాడేలో 53 పైసలు..చివర్లో 21 పైసల పతనం



కరెన్సీ పతనాన్ని అడ్డుకోవడానికి చేస్తున్న ప్రయత్నాలు బెడిసికొడుతున్నాయి. దీంతో రోజుకొక కనిష్ఠ స్థాయికి పడిపోతున్న విలువ శుక్రవారం ఏకంగా పాతాళంలోకి జారుకున్నది. ఇంట్రాడేలో 85.80 స్థాయికి పడిపోయిన డాలర్-రూపీ ఎక్స్ఛేంజ్ రేటు పతనాన్ని అడ్డుకోవడానికి రిజర్వుబ్యాంక్ అన్ని అస్త్రాలను సంధించడంతో చివర్లో ఈ భారీ పతనాన్ని తగ్గించుకోగలిగింది. దేశీయ ఈక్విటీ మార్కెట్లు భారీగా పుంజుకోవడం రూపాయి పతనానికి అడ్డుకట్టవేసింది. 85.31 వద్ద ప్రారంభమైన డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ ఇంట్రాడేలో 53 పైసలు కుంగి చారిత్రక కనిష్ఠ స్థాయి 85.80కి జారుకున్నది. సెంట్రల్‌బ్యాంక్ జోక్యంతో భారీ నష్టాల నుంచి కోలుకొని చివరకు 21 పైసల నష్టంతో 85.48 వద్ద ముగిసింది. గడిచిన రెండేండ్లలో ఒకేరోజు ఇంతటి స్థాయిలో పతనం చెందడం ఇదే తొలిసారి. ఫిబ్రవరి 2, 2023న రూపాయి విలువ అత్యధికంగా 68 పైసలు పడిపోయిన విషయం తెలిసిందే.

## థర్డ్-పార్టీ యాప్స్‌పై పీపీఐలతో యూపీఐ పేమెంట్స్ ఆర్బీఐ అనుమతి




థర్డ్-పార్టీ మొబైల్ అప్లికేషన్స్ ద్వారా ప్రీపెయిడ్ పేమెం ట్ ఇన్‌స్ట్రుమెంట్స్ (పీపీఐ) వినియోగదారులు యూపీఐ లావాదేవీలను జరుపుకొనేందుకు ఆర్బీఐ శుక్రవారం అనుమతిచ్చింది. థర్డ్-పార్టీ యాప్స్ (ఫోన్‌పే వంటివి)ను వినియోగించి పూర్తిస్థాయి కేవైసీ కలిగిన పీపీఐ (స్మార్ట్ కార్డ్స్, గిఫ్ట్ కార్డ్స్, మెట్రో రైల్ కార్డ్స్, ఆన్‌లైన్ అకౌంట్స్, డిజిటల్ వ్యాలెట్స్ వంటివి) హెూల్డర్స్ యూపీఐ పేమెంట్స్ చేయడం లేదా స్వీకరించడానికి వీలు కల్పిస్తున్నట్టు సెంట్రల్ బ్యాంక్ ఓ సర్క్యులర్‌లో స్పష్టం చేసింది. ప్రస్తుతం థర్డ్-పార్టీ యాప్స్‌తో తమ బ్యాంక్ ఖాతాలను అనుసంధానం చేసుకొని మాత్రమే యూపీఐ పేమెంట్స్‌ను కస్టమర్లు చేసుకోగలుగుతున్నారు.

### బెడిసికొడుతున్న ప్రయత్నాలు

కరెన్సీ పతనాన్ని అడ్డుకోవడానికి చేస్తున్న ప్రయత్నాలు బెడిసికొడుతున్నాయి. దీంతో రోజుకొక కనిష్ఠ స్థాయికి పడిపోతున్న విలువ శుక్రవారం ఏకంగా పాతాళంలోకి జారుకున్నది. ఇంట్రాడేలో 85.80 స్థాయికి పడిపోయిన డాలర్-రూపీ ఎక్స్ఛేంజ్ రేటు పతనాన్ని అడ్డుకోవడానికి రిజర్వుబ్యాంక్ అన్ని అస్త్రాలను సంధించడంతో చివర్లో ఈ భారీ పతనాన్ని తగ్గించుకోగలిగింది. దేశీయ ఈక్విటీ మార్కెట్లు భారీగా పుంజుకోవడం రూపాయి పతనానికి అడ్డుకట్టవేసింది. 85.31 వద్ద ప్రారంభమైన డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ ఇంట్రాడేలో 53 పైసలు కుంగి చారిత్రక కనిష్ఠ స్థాయి 85.80కి జారుకున్నది. సెంట్రల్‌బ్యాంక్ జోక్యంతో భారీ నష్టాల నుంచి కోలుకొని చివరకు 21 పైసల నష్టంతో 85.48 వద్ద ముగిసింది. గడిచిన రెండేండ్లలో ఒకేరోజు ఇంతటి స్థాయిలో పతనం చెందడం ఇదే తొలిసారి. ఫిబ్రవరి 2, 2023న రూపాయి విలువ అత్యధికంగా 68 పైసలు పడిపోయిన విషయం తెలిసిందే.

## దేశీయ మార్కెట్లోకి హెూండా యూనికార్న్ 2025 రూ.1.19 లక్షలకు లభ్యం

ప్రముఖ ద్విచక్ర వాహనాల తయారీ సంస్థ హెూండా మోటార్ సైకిల్ అండ్ స్కూటర్ ఇండియా (హెచ్ఎంఎస్ఐ) దేశీయ మార్కెట్లో హెూండా యూనికార్న్ 2025 ఆవిష్కరించింది. దీని ధర రూ.1,19,481 (ఎక్స్ షోరూమ్) పలుకుతుంది. ఓబీడీ2బీ కంప్లియంట్ ఇంజిన్, అదనపు ఫీచర్లతో ఈ మోటారు సైకిల్ అప్



డేట్ చేశారు. హెూండా యూనీకార్న్ 2025 మోటారు సైకిల్ 162.71సీసీ, సింగిల్ సిలిండర్, ఫ్యుయల్ %-% ఇంజెక్టెడ్ ఇంజిన్ తో వస్తోంది. ఈ ఇంజిన్ గరిష్టంగా 13 హెచ్పీ విద్యుత్, 14.58 ఎన్ఎం టార్క్ వెలువరిస్తుంది. 5-స్పీడ్ గేర్ బాక్స్ తో రూపుదిద్దుకున్నదీ బైక్. హెూండా యూనికార్న్ 2025 మోటారు సైకిల్ న్యూ ఆల్ -ఎల్ఈడీ హెడ్ ల్యాంప్ విత్ క్రోమ్ ఎంబెల్లిష్ మెంట్స్‌తో వస్తోంది. న్యూ ఫుల్లీ డిజిటల్ ఇన్‌స్ట్రుమెంట్ కన్సోల్, గేర్ పొజిషన్ ఇండికేటర్, సర్వీస్ డ్యూ ఇండికేటర్, ఎకో ఇండికేటర్, యూఎస్బీ టైప్-సీ పోర్ట్ కలిగి ఉంటుంది. సింగిల్ వేరియంట్‌గా వస్తున్న హెూండా యూనికార్న్ 2025 మోటారు సైకిల్ పెరల్ ఇగ్నియస్ బ్లాక్, మ్యాట్టె యాక్సిస్ గ్రే మెటాలిక్, రేడియంట్ రెడ్ మెటాలిక్ రంగుల్లో లభిస్తుంది.

## వివేకానంద జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహణ

అనంతపురం : వివేకానంద యోగ కేంద్ర ఆధ్వర్యంలో వివేకానంద జయంతి ఉత్సవాలు స్థానిక అశోక్ నగర్ లోని స్వామి వివేకానంద పార్కు లో అత్యంత వైభవంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి



వివేకానంద యోగా కేంద్ర అధ్యక్షులు ఎం రాజశేఖర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. గత వారంలో నిర్వహించిన వ్యాసరచన పోటీ మరియు భగవద్గీత పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతి ప్రధానం గావించడం జరిగింది. విద్యార్థులు స్వామి వివేకానంద వారి పై ప్రసంగాలు కొనసాగించారు. స్వామి వివేకానందుల వారికి ఘనంగా పూలమాలలతో నివాళులు అర్పించడం జరిగింది.సామూహిక భగవద్గీత పారాయణము గావించారు. స్థానిక మాజీ కార్పొరేటర్ సరిపూటి రమణ, మాజీ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీ ఆదినారాయణ, బుగ్గయ్య చౌదరి, హరిత మొదలగువారు పాల్గొన్నారు. వివేకానంద యోగ కేంద్ర కార్యదర్శి శ్రీ హనుమంత రెడ్డి, కోఆర్డినేటర్ ఈ. న్. మారుతి ప్రసాద్, యోగా కేంద్ర ఇతర కార్యవర్గ సభ్యులు శ్రీ పుల్లయ్య, తారక రామయ్య, గురు రాజారావు, సుధాకర్ మూర్తి, కృష్ణవేణి, సుశీల, కృష్ణ , నవోమి తదితరుల ఆధ్వర్యంలో నేడు యోగ పోటీలు మరియు వక్తృత్వ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో పెద్ద ఎత్తున పిల్లలు పాల్గొని వివేకానంద జయంతిని విశేషంగా జరుపుకోవడం జరిగింది.

# చిన్న షేరు.. తళుక్కు!



**ఈ ఏడాది 28.45% పెరిగిన బీఎసఈ స్మాల్‌క్యాప్ సూచీ**

**మిడ్‌క్యాప్ ఇండెక్స్ 25.61% అప్**

**వచ్చే ఏడాదీ కొనసాగనున్న జోరు!?**

ఈ ఏడాదీ దలాల్ స్ట్రీట్‌లో చిన్న, మ?ధ్య స్థాయి కంపెనీల షేర్లే తళుక్కుమన్నాయి. ప్రధాన కంపెనీల స్టాక్స్ కంటే ఆకర్షణీయ ప్రతిఫలాలు పంచాయి. మార్కెట్లో ఆశావహ ట్రెండ్‌తోపాటు రిటైల్ ఇన్వెస్టర్ల పాత్ర గణనీయంగా పెరగడం ఇందుకు దోహదపడింది. 2024లో ఈక్విటీ సూచీలు వరుస రికార్డుల మోత మోగించాయి. మ్యూచువల్ ఫండ్ల ద్వారా, ముఖ్యంగా క్రమానుగత పెట్టుబడుల (సిప్) రూపంలో మార్కెట్లోకి ద్రవ్య ప్రవాహం భారీగా పెరగడంతోపాటు బలమైన ఆర్థిక మూలాలు, విధానపరమైన సానుకూలత తోడ్పడ్డాయని మార్కెట్ విశ్లేషకులు పేర్కొన్నారు. ప్రభుత్వ విధానపరమైన చర్యలు, సానుకూల పరిస్థితులతో లబ్ది పొందిన రియల్టీ, మౌలికం, హెల్త్‌కేర్, పునరుత్పాదక ఇంధనం రంగా లు మెరుగైన పనితీరు కనబరచడం ఈ ఏడాది స్మాల్, మిడ్‌క్యాప్ సూచీల వృద్ధికి ప్రధానంగా దోహదపడ్డాయని మాస్టర్ క్యాపిటల్ సర్వీసెస్ డైరెక్టర్ ఆరోరా చోప్రా అన్నారు. దేశంలో వినియోగం పుంజుకోవడంతో పాటు సాంకేతిక పురోగతి, ఉత్పత్తి అనుసంధానిత ప్రోత్సాహకాలు (పీఎల్ఐ) వంటి పథకాలతో చిన్న కంపెనీల పనితీరు మెరుగైందన్నారు. వచ్చే ఏడాదిలోనూ స్మాల్‌క్యాప్, మిడ్‌క్యాప్ స్టాక్స్ హవా కొనసాగనుందని వారు భావిస్తున్నారు. దేశీయంగా బలమైన వినియోగం, మౌలిక సదుపాయాలపై ప్రభుత్వం భారీగా వెచ్చిస్తుండటం ఇందుకు కలిసిరానున్నాయని వారు అభిప్రాయపడ్డారు. అయితే, స్మాల్, మిడ్‌క్యాప్ విభాగాల్లో ఇప్పటికే చాలా కంపెనీల షేర్లు అధిక ధరల వద్ద ట్రేడవుతుడటంతోపాటు కొన్ని రంగాల వృద్ధి మందగించిన నేపథ్యంలో ఇన్వెస్టర్లు పెట్టుబడుల విషయంలో కాస్త జాగ్రత్తగా వ్యవహరించాలని నిపుణులు సూచిస్తున్నారు. ఆకర్షణీయ ధరకు లభిస్తున్న నాణ్యమైన స్టాక్స్‌ను ఎంచుకోవడం ద్వారా భవిష్యత్‌లో మెరుగైన ప్రతిఫలాలు అందుకునే వీలుంటుందన్నారు. ఈ ఏడాదిలో ఇప్పటివరకు (ఈ నెల 23 నాటికి) బీఎస్ఈ స్మాల్‌క్యాప్ సూచీ 12,144.15 పాయింట్లు (28.45 శాతం) వృద్ధి చెందగా.. మిడ్‌క్యాప్ ఇండెక్స్ 9,435.09 పాయింట్లు (25.61 శాతం) ఎగబాకింది. కాగా, ప్రధాన కంపెనీల ప్రాతినిధ్య సూచీ బీఎసఈ సెన్సెక్స్ మాత్రం 6,299.91 పాయింట్లు (8.72 శాతం) పెరిగింది. ఈ నెల 12న స్మాల్‌క్యాప్ సూచీ 57,827.69 పాయింట్ల వద్ద సరికొత్త జీవితకాల గరిష్ఠాన్ని నమోదు చేయగా.. మిడ్‌క్యాప్ ఇండెక్స్ సెప్టెంబరు 24న 49,701.15 వద్ద ఆల్‌టైం గరిష్ఠాన్ని రికార్డు చేసింది. కాగా, సెన్సెక్స్ రికార్డు గరిష్ఠం సెప్టెంబరు 27న 85,978.25 వద్ద నమోదైంది. 2023లో సెన్సెక్స్ 11,399.52 పాయింట్లు (18.73 శాతం) వృద్ధి చెందగా.. స్మాల్‌క్యాప్ సూచీ 13,746.97 పాయింట్లు (47.52 శాతం), మిడ్‌క్యాప్ 11,524.72 పాయింట్లు (45.52 శాతం) ఎగబాకాయి. 2022లో మాత్రం స్మాల్‌క్యాప్ 1.80 శాతం, మిడ్‌క్యాప్ 1.37 శాతం వృద్ధికి పరిమితం కాగా.. సెన్సెక్స్ 4.44 శాతం పెరిగింది.

### 2025లో రూ.2 లక్షల కోట్ల పైనే! ఐపీఓ ద్వారా నిధుల సమీకరణపై పాంటోమత్ గ్రూప్ అంచనా

అత్యధిక కంపెనీలు పబ్లిక్ ఇష్యూల (ఐపీఓ)కు వస్తున్న దేశాల్లో భారత్‌దే అగ్రస్థానం. ఈ ఏడాది అమెరికాతో పోలిస్తే రెండింతలు, యూరప్ కంటే 2.5 రెట్ల కంపెనీలు భారత్‌లో పబ్లిక్ ఇష్యూకు వచ్చాయని పాంటోమత్ గ్రూప్ అధ్యయన నివేదిక వెల్లడించింది. ఈ ఏడాదిలో నవంబరుతో ముగిసిన 11 నెలల్లో 76 కంపెనీలు ఐపీఓల ద్వారా మొత్తం రూ.1.3 లక్షల కోట్లు సమీకరించాయి. వచ్చే ఏడాది ఐపీఓ నిధుల సమీకరణ రూ.2 లక్షల కోట్ల మైలురాయిని దాటవచ్చని పాంటోమత్ గ్రూప్ అంచనా వేసింది. వచ్చే ఏడాదిలో ఆఫర్‌ను ప్రారంభించేందుకు వీలుగా 34 కంపెనీలు ఇప్పటికే సెబీ అనుమతి పొందాయని.. వాటి మొత్తం నిధుల సమీకరణ లక్ష్యం రూ.41,462 కోట్లుగా ఉందని రిపోర్టులో వెల్లడించింది. మరో రూ.98,672 కోట్ల విలువైన 55 కంపెనీల ఐపీఓలు సెబీ అనుమతి కోసం వేచి చూస్తున్నాయని.. వచ్చే ఏడాదిలో వీటికీ గ్రీన్‌సిగ్నల్ లభించే అవకాశాలున్నాయంది.

# 6 నెలలు.. రూ.21,367 కోట్లు

**2024-25 ప్రథమార్థంలో బ్యాంకుల్లో**

**8 రెట్లు పెరిగిన మోసాలు.. ఆర్‌బీఐ నివేదిక వెల్లడి**




ఎన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నా బ్యాంకుల్లో మోసాలు మాత్రం తగ్గడం లేదు. ఏదోలా మాయ చేసి కేటుగాళ్లు దర్జాగా బ్యాంకుల నుంచి కోట్లకు కోట్లు కొల్లగొడుతున్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25) తొలి ఆరు నెలల్లోనే దేశంలోని బ్యాంకుల్లో 18,461 మోసపూరిత కేసులు నమోదయ్యాయి. ఈ మోసాలతో కొట్టేసిన సొమ్ము రూ.21,367 కోట్లకు చేరింది. గత ఆర్థిక సంవత్సరం (2023 -24) ఇదే కాలంలో నమోదైన రూ.2,623 కోట్లతో పోలిస్తే ఇది ఎనిమిదింతలు ఎక్కువ. భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ) గురువారం దీనికి సంబంధించి 'ట్రెండ్ అండ్ ప్రోగ్రెస్ ఆఫ్ బ్యాంకింగ్ ఇన్ ఇండియా 2023-24' పేరుతో ఒక నివేదిక విడుదల చేసింది. ఈ మోసాలతో బ్యాంకింగ్ వ్యవస్థ పేరు ప్రతిష్ఠలతో పాటు నిర్వహణ, వ్యాపారపరమైన ఇబ్బందులు, వాటి ఆర్థిక స్థిరత్వం, ఖాతాదారుల నమ్మకానికి సవాల్‌గా మారాయని తెలిపింది.


### పీఎసబీల వాటానే ఎక్కువ

గత ఆర్థిక సంవత్సరం దేశ బ్యాంకింగ్ వ్యవస్థలో నమోదైన ఇంటర్నెట్, కార్డు మోసాల్లో 67.1 శాతం ప్రైవేట్ బ్యాంకుల్లో నమోదయ్యాయని ఆర్‌బీఐ నివేదిక తెలిపింది. అయితే నష్టపోయిన సొమ్ముపరంగా చూస్తే ప్రభుత్వ రంగ బ్యాంకు (పీఎసబీ)లే అత్యధికంగా నష్టపోయాయి. ఇటీవల కొన్ని డిజిటల్ లెండింగ్ సంస్థలు ఆర్‌బీఐ నియంత్రణలోని బ్యాంకులు, ఆర్థిక సంస్థల అనుబంధ సంస్థలమని చెప్పుకుని మోసం చేయడమూ పెరిగిపోయిందని నివేదిక పేర్కొంది. దీంతో ఈ మోసాలకు చెక్ పెట్టేందుకు ఆర్‌బీఐ మోసాలకు పాల్పడే డిజిటల్ లెండిగ్ యాప్స్ పేర్ల తో ఒక జాబితా రూపొందించేందుకు సిద్ధమవుతోంది.

### రూ.3.5 లక్షల కోట్ల నికర లాభాలు

మోసాలు పెరిగి పోతున్నా దేశంలోని వాణిజ్య బ్యాంకులు వరుసగా ఆరో సంవత్సరంలోనూ లాభాలు నమోదు చేయడం విశేషం. గత ఆర్థిక సంవత్సరం (2023-24)లో బ్యాంకులు రూ.3.5 లక్షల కోట్ల నికర లాభాలు నమోదు చేశాయి. అంతకు ముందు ఆర్థిక సంవత్సరం (2022-23)తో పోలిస్తే ఇది రూ.87,000 కోట్లు ఎక్కువ. మళ్లీ ఇందులో ప్రభుత్వ రంగ బ్యాంకుల (పీఎసబీ) వాటానే రూ.1.46 లక్షల కోట్లుగా ఉంది.

# ఈరోజు బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయంటే



దేశంలో బంగారం ధరలు మళ్లీ తగ్గుముఖం పట్టాయి. యూఎస్ డాలర్ బలపడటం సహా పలు అంశాల నేపథ్యంలో వీటి ధరలు క్రమంగా పడిపోతున్నాయి. అయితే నేడు ఏ మేరకు తగ్గాయి, ఎంత ఉన్నాయనే విషయాలను ఇక్కడ తెలుసుకుందాం. భారతదేశంలో బంగారం(%స్త్రశీశ్రీ%), వెండి ధరలు మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా మారుతుంటాయి. దీంతోపాటు గ్లోబల్ మార్కెట్లో ధరలు, అంతర్జాతీయ పెట్టుబడుల ప్రవాహం, డాలర్ వ్యత్యాసాలు, దేశీయ మార్కెట్ నిర్ణయాలు కూడా ఈ ధరలను ప్రభావితం చేస్తాయి. ఈ క్రమంలో నేడు ఉదయం 6.25 గంటల నాటికి 24 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు రూ. 76,150కి చేరుకుంది. ఇది నిన్నటితో పోల్చితే 150 రూపాయల తగ్గింది. ఇక 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 69,804కు చేరుకుంది. ఈ నేపథ్యంలో హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 76,410కు చేరుకోగా, 22 క్యారెట్ల 10 గ్రాముల పుత్తడి ధర రూ. 70,043కు చేరింది. ఇక రేట్ల గురించి తెలుసుకుంటే కిలో వెండి ధర రూ. 89,350 స్థాయికి చేరింది. ఈ నేపథ్యంలో దేశంలోని ప్రధాన ప్రాంతాల్లో బంగారం, వెండి రేట్ల గురించి ఇక్కడ చూద్దాం.

**దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం ధరలు (10 గ్రాములకు) (24 క్యారెట్స్, 22 క్యారెట్స్)**

హైదరాబాద్‌లో రూ. 76,410, రూ. 70,043
విజయవాడలో రూ. 76,410, రూ. 70,043
ఢిల్లీలో రూ. 76,150, రూ. 69,804
చెన్నైలో రూ. 76,510, రూ. 70,134
ముంబైలో రూ. 76,290, రూ. 69,933
కోల్‌కతాలో రూ. 76,190, రూ. 69,841
వడోదరలో రూ. 76,390, రూ. 70,024

ప్రధాన నగరాల్లో వెండి ధరలు (కిలోకు)
చెన్నైలో రూ. 89,470
ముంబైలో రూ. 89,210
ఢిల్లీలో రూ. 89,060
హైదరాబాద్‌లో రూ. 89,350
విశాఖపట్నంలో రూ. 89,350
వడోదరలో రూ. 89,330
కోల్‌కతాలో రూ. 89.090

22, 24 క్యారెట్ల మధ్య తేడా మీకు తెలుసా?

బంగారం స్వచ్ఛతను గుర్తించేందుకు %ఞూ% (ఇండియన్ స్టాండర్డ్ ఆర్గనైజేషన్) ద్వారా హాల్ మార్క్ ఇస్తారు. 24 క్యారెట్ల బంగారం 99.9% స్వచ్ఛమైనది. 22 క్యారెట్ల బంగారం దాదాపు 91 శాతం స్వచ్ఛమైనది. రాగి, వెండి, జింక్ వంటి ఇతర లోహాలను 22 క్యారెట్ల బంగారంలో 9% కలిపి ఆభరణాలు తయారు చేస్తారు. 24 క్యారెట్ల బంగారం విలాసవంతమైనది అయినప్పటికీ, దీనిని ఆభరణాలు తయారు చేయడానికి ఉపయోగించుకోలేరు. అందుకే చాలా మంది దుకాణదారులు 22 క్యారెట్ల బంగారం విక్రయిస్తారు.

**గమనిక:** పైన పేర్కొన్న బంగారం, వెండి రేట్లు ఎప్పటికప్పుడూ మారుతుంటాయి. కాబట్టి వీటిని కొనుగోలు చేసే సమయంలో మళ్లీ ధరలు తెలుసుకోవాలని సూచన.

# 2025లో జోరుగా విదేశీ పెట్టుబడులు!


**2024లో ఫారిన్ పోర్ట్‌ఫోలియో పెట్టుబడులు భారీగా వెనక్కి**

**కొత్త ఏడాదిలో మళ్లీ పుంజుకోవచ్చంటున్న మార్కెట్ విశ్లేషకులు**




గత సంవత్సరం భారత స్టాక్ మార్కెట్లో జోరుగా పెట్టుబడులు పెట్టిన విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు (ఎఫ్‌పీఐ).. 2024లో తమ ఇన్వెస్ట్‌మెంట్లను భారీగా వెనక్కి తీసుకున్నారు. దాంతో ఈ ఏడాది మొత్తానికి ఎఫ్‌పీఐల నికర పెట్టుబడులు రూ.5,000 కోట్ల స్థాయికి పరిమితం కానున్నాయి. దేశీయ స్టాక్ మార్కెట్లో అధిక వాల్యువేషన్లు, అంతర్జాతీయ భౌగోళిక, రాజకీయ ఉద్రిక్తతలు, సెప్టెంబరుతో ముగిసిన త్రైమాసిక ఆర్థిక ఫలితాల సీజన్ నిరాశపర్చడం, అమెరికాలో వడ్డీ రేట్ల తగ్గుదల కారణంగా అక్కడి బాండ్ల రేటు పెరగడం వంటి అంశాలు విదేశీ పెట్టుబడుల ఉపసంహరణకు ప్రధాన కారణమయ్యాయి. కొత్త సంవత్సరం (2025)లో ఈ పెట్టుబడుల ప్రవాహం మళ్లీ పుంజుకోవచ్చని స్టాక్ మార్కెట్ విశ్లేషకులు భావిస్తున్నారు. మెరుగుపడనున్న కార్పొరేట్ కంపెనీల పనితీరు ఇందుకు దోహదపడనుందని వెంచురా సెక్యూరిటీస్ రీసెర్చ్ విభాగ అధిపతి వినీత్ బోలింజ్‌కర్ అన్నారు. అయితే, మన మార్కెట్లో చాలా కంపెనీల షేర్లు ఇప్పటికీ అధిక ధరల వద్ద ట్రేడవుతుండటంతో పాటు ఆసియాన్, లాటిన్ అమెరికా మార్కెట్లలో షేర్లు ఆకర్షణీయ ధరలకు లభిస్తుండటం, ప్రపంచ ఆర్థిక మాంద్యం ముప్పు, అమెరికన్ ఫెడరల్ రిజర్వ్ సహా అభివృద్ధి చెందిన దేశాల సెంట్రల్ బ్యాంకుల వడ్డీ రేట్ల తగ్గింపు, ట్రంప్ సుంకాల వడ్డన వంటి పరిణామాలు మన మార్కెట్లోకి విదేశీ పెట్టుబడుల ప్రవాహాన్ని పరిమితం చేసే ప్రమాదమూ లేకపోలేదన్నారు. డిపాజిటరీల వద్ద అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం.. ఈ నెల 24 నాటికి మన ఈక్విటీల్లో ఎఫ్‌పీఐల నికర పెట్టుబడులు రూ.5,052 కోట్లుగా నమోదయ్యాయి. డెట్ మార్కెట్లో మాత్రం రూ.1.12 లక్షల కోట్లు పెట్టుబడిగా పెట్టారు. కాగా, 2023లో ఎఫ్‌పీఐలు మన ఈక్విటీల్లో నికరంగా రూ.1.71 లక్షల కోట్లు ఇన్వెస్ట్ చేశారు. అంతక్రితం సంవత్సరం (2022)లో రూ.1.21 లక్షల కోట్లు వెనక్కి తీసుకున్నారు. 2019 నుంచి 2021 వరకు వరుసగా పెట్టుబడులు పెంచుకుంటూ వచ్చారు. ఈ ఏడాది విషయానికొస్తే, జనవరి, ఏప్రిల్, మే, అక్టోబరు, నవంబరుల్లో పెట్టుబడులను భారీగా వెనక్కి తీసుకున్నారు. కేవలం అక్టోబరు, నవంబరులో మొత్తం రూ.1.16 లక్షల కోట్ల పెట్టుబడులను ఉపసంహ రించుకున్నారు. అంతర్జాతీయ అనిశ్చితులు, సవాళ్ల నేపథ్యంలోనూ ఈ ఏడాది భారత్‌లోకి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు (ఎఫ్‌డీఐ) భారీగానే వచ్చాయి. ఈ జనవరి నుంచి నమోదైన నెలవారీ ఎఫ్‌డీఐల సగటు 450 కోట్ల డాలర్ల పైమాటే. 2025లోనూ ఎఫ్‌డీఐల జోష్ కొనసాగనుందని.

## భార్య ప్రిస్సిల్లాకు అపూర్వ కానుక ఇచ్చిన మెటా సీఈవో జుకర్‌బర్గ్.. ఫొటోలు వైరల్



ఫేస్‌బుక్ సహ వ్యవస్థాపకుడు, మెటా సీఈవో మార్క్ జుకర్‌బర్గ్ తన భార్య ప్రిస్సిల్లా చాను పై తనకున్న ప్రేమను వినూత్నంగా చాటుకున్నారు. ఆమెకు జీవితాంతం గుర్తుండిపోయే అపూర్వ కానుక ఇచ్చారు. రోమన్ సంప్రదాయంలో ఆమె శిల్పాన్ని చెక్కించి బహుమతిగా ఇచ్చారు. ఈ విగ్రహాన్ని ఇంటి పెరట్లో ఏర్పాటు చేశారు. ఇందుకు సంబంధించిన ఫొటోలను జుకర్ బర్గ్ ఇన్‌స్టా వేదికగా పోస్టు పెట్టారు. తన విగ్రహం వద్ద ప్రిస్సిల్లా కాఫీ తాగుతూ ఫొటోలకు ఫోజులిచ్చారు. ప్రస్తుతం ఈ ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారాయి. ఈ శిల్పాన్ని న్యూయార్క్ నగరానికి చెందిన ప్రసిద్ధ కళాకారుడు డేనియల్ అర్షమ్ రూపొందించినట్లు తెలిసింది. కాగా, జుకర్‌బర్గ్ %-% ప్రిస్సిల్లాది ప్రేమ వివాహం అన్న విషయం తెలిసిందే. హార్వర్డ్ యూనివర్సిటీలో చదువుకుంటున్న సమయంలో ఇద్దరి మధ్య ప్రేమ చిగురించింది. ఇది కాస్తా ప్రేమకు దారి తీయడంతో కొన్నేళ్లపాటు డేటింగ్‌లో ఉన్నారు. 2012 మే 19న వివాహం చేసుకుని ఒక్కటయ్యారు. ఈ ప్రేమ జంటకు ముగ్గురు సంతానం. 2015లో మాక్సిమా చాన్ అనే అమ్మాయి జన్మించింది. ఆ తర్వాత ఆగస్టు 2017లో మరో పాప 'ఆగస్ట్' జన్మించింది. ఇక గతేడాది అంటే 2023 మార్చిలో మరో పాప అరేలియా చాన్‌కు ప్రిస్సిల్లా జన్మనిచ్చిన విషయం తెలిసిందే.

## బీవోబీ మాన్‌సూన్ డిపాజిట్ స్కీం

### 399 రోజుల కాలపరిమితి డిపాజిట్లపై 7.25 శాతం వడ్డీ ఆఫర్

దేశీయ బ్యాంకింగ్ దిగ్గజాల్లో ఒకటైన బ్యాంక్ ఆఫ్ బరోడా(బీవోబీ) డిపాజిట్‌దారులకు ప్రత్యేక స్కీంను అందుబాటులోకి తీసుకొచ్చింది. మాన్‌సూన్ ధమాఖా పేరుతో ప్రవేశపెట్టిన ఈ స్కీం కింద అత్యధిక వడ్డీని ఆఫర్ చేస్తున్నది బ్యాంక్. 399 రోజుల కాలపరిమితితో డిపాజిట్ చేసినవారికి 7.25 శాతం వడ్డీను చెల్లించనున్నది. అలాగే 333 రోజుల కాలపరిమితి కలిగిన మరో డిపాజిట్ స్కీంపై కూడా 7.15 శాతం వడ్డీని ఆఫర్ చేస్తున్నది బ్యాంక్. దీంతోపాటు ఈ నెల 13 నుంచి అమలులోకి వచ్చేలా అన్ని రకాల డిపాజిట్లపై వడ్డీరేట్లలో పలు మార్పులు చేసింది. ఏడు రోజుల నుంచి 10 ఏండ్లలోపు ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీరేటు 4.25 శాతం నుంచి 7.25 శాతం మధ్యలో చెల్లిస్తున్నది. సీనియర్ సిటిజన్లకు మరో అర శాతం అధనంగా 4.75 శాతం మొదలుకొని 7.75 శాతం గరిష్ఠ స్థాయిలో ఆఫర్ చేస్తున్నది బ్యాంక్. రూ.3 కోట్ల లోపు డిపాజిట్లకు మాత్రమే ఈ ఆఫర్ వర్తించనున్నదని పేర్కొంది. అలాగే ఇప్పటికే ఫెడరల్ బ్యాంక్, పీఎన్‌బీ, కర్ణాటక బ్యాంక్, యూబీఐలు తమ వడ్డీరేట్లలో మార్పులు చేశాయి కూడా.

## బిజినెస్ క్లాస్‌కు పెరుగుతున్న డిమాండ్


### ఇప్పటికే ఆఫర్ చేస్తున్న ఎయిర్ ఇండియా, విస్తారా..త్వరలో ఇండిగో




భారత్‌లో బిజినెస్ క్లాస్‌లో విమాన ప్రయాణం చేసే వారి సంఖ్య నానాటికి పెరుగుతున్నది. ప్రయాణ సౌలభ్యం కోసం బిజినెస్ క్లాస్‌లో ప్రయాణించేందుకు చాలా మంది మొగ్గు చూపిస్తున్నారు. దీంతో ఈ తరగతి ప్రయాణికులను ఆకట్టుకోవడానికి విమాన రంగ సంస్థల మధ్య తీవ్ర పోటీ నెలకొన్నది. ఇప్పటికే ఎయిర్ ఇండియా, విస్తారా సంస్థలు ఈ బిజినెస్ క్లాస్ ప్రయాణ సేవలు అందిస్తుండగా..తాజాగా దేశీయ విమానయాన దిగ్గజం ఇండిగో కూడా వీటికి పోటీకి సిద్ధమైంది. నవంబరు నుంచి 'ఇండిగోస్ట్రెచ్' పేరిట బిజినస్ క్లాస్ సేవలు అందుబాటులోకి తీసుకురాబోతున్నట్లు ప్రకటించింది. ఢిల్లీ నుంచి దేశంలోని వివిధ మెట్రో నగరాలకు ప్రయాణించే 12 విమానాల్లో మొదట బిజినెస్ క్లాస్ సీట్లను ఏర్పాటు చేయనుంది.

## వెంటనే స్పామ్ కాల్స్‌పై వేటేయండి!


### టెలికం కంపెనీలకు ట్రాయ్ ఆదేశం




స్పామ్ కాల్స్‌తో ఇబ్బందులు పడుతున్నవారికి భారీ ఊరట లభించినట్లు అయింది. వీటిని నియంత్రించడానికి టెలికం నియంత్రణ మండలి ట్రాయ్ ఇప్పటికే నడుం బిగించగా..తాజాగా వీటికి సంబంధించి కీలక ఆదేశాలు జారీ చేసింది. రిజిస్టర్ కానీ టెలి మార్కెట్ సేవలు అందిస్తున్న సంస్థల నుంచి వచ్చే కాల్స్‌ను వెంటనే నిలిపివేయా లని టెలికం సంస్థలకు ట్రాయ్ స్పష్టంచేసింది. ప్రమోషనల్, ప్రీ రికార్డెడ్, కంప్యూటర్ జనరేటెడ్ కాల్స్‌ను వెంటనే నిలిపివేసేతే ఆదేశాలు అమలు చేయాలని, దీనిపై క్ర మం తప్పకుండా నివేదిక అందచేయాలని ఆదేశించింది. ప్రతినెల 1న, 16వ తేదీన ఇందుకు సంబంధించి డాటాను సమర్పించాలని సూచించింది. స్పామ్ కాల్స్‌పై వినియోగదారుల నుంచి ఫిర్యాదులు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో ట్రాయ్ ఈ ఆదేశాలు జారీ చేసింది. నిబంధనలు ఉల్లంఘించిన సంస్థలపై రెండేండ్ల పాటు యాక్సెస్‌ను నిలిపివేస్తామని, బ్లాక్ లిస్ట్‌లో పెడతామని హెచ్చరించింది. స్పామ్ కాల్స్‌పై గత వారం బీఎస్ఎన్ఎల్, జియో, ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియా, టాటా టెలి సర్వీసెస్ తదితర టెలికం కంపెనీల చీఫ్ రెగ్యులేటరీ ఆఫీసర్లతో ట్రాయ్ చీఫ్ సమావేశమయ్యారు. ఈ నేపథ్యంలో తాజా ఆదేశాలు వెలువడటం గమనార్హం.

## జోస్ ఆలుక్కాస్‌లో 60 ఏండ్ల వేడుకలు

### 6 కోట్ల విలువైన బహుమతులు




దేశీయ రిటైల్ నగల వ్యాపారంలో అగ్రగామి సంస్థ జోస్ ఆలుక్కాస్.. 60 ఏండ్ల వేడుకలకు వేదికైంది. 1964లో కేరళలోని త్రిస్సూర్‌లో మొదలైన ఈ సంస్థ.. తెలంగాణ, ఏపీసహా దక్షిణాది రాష్ట్రాల్లో పెద్ద ఎత్తున విస్తరించింది. గల్ఫ్‌లోనూ వ్యాపార కార్యకలాపాలు చేస్తున్నది. ఈ క్రమంలోనే ఇప్పుడు 60వ వార్షికోత్సవాలను జరుపుకొంటున్నది. ఇందులో భాగంగా తమ కస్టమర్లకు రూ.6 కోట్ల విలువైన బహుమతులను అందిస్తున్నది. వీటిలో 6 ఎంజీ ఆస్టర్ కార్లతోపాటు వివిధ రకా ల గృహోపకరణాలు, బంగారు నాణేలూ ఉన్నాయి. అంతేగాక వజ్రాభరణాలపై 20 శాతం, ప్లాటినం నగలపై 7 శాతం తగ్గింపునూ పొందవచ్చు. ఆకర్షణీయ రీతిలో డైమండ్ జ్యుయెల్లరీ ఎక్సేంజ్ ఆఫర్ కూడా అందుబాటులో ఉన్నది.

### హీరో లాభం 1,032 కోట్లు


ద్విచక్ర వాహన సంస్థ హీరో మోటోకార్ప్ లాభా లు టాప్‌గేర్‌లో దూసుకుపోయాయి. జూన్‌తో ముగిసిన మూడు నెలల కాలానికిగాను పన్నులు చెల్లించిన తర్వాత రూ.1,032 కోట్ల కన్సాలిడేటెడ్ నికర లాభాన్ని గడించింది. అంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో వచ్చిన రూ.701 కోట్లతో పోలిస్తే 47 శాతం వృద్ధిని కనబరిచింది. అమ్మకాలు భారీగా పుంజుకోవడం వల్లనే ఆకర్షణీయమైన లాభాలు నమోదుచేసుకున్నది. సమీక్షకాలంలో కంపెనీ ఆదాయం రూ.8,851 కోట్ల నుంచి రూ.10,211 కోట్లకు చేరుకున్నట్లు వెల్లడించింది.

### రెయిన్‌బో ప్రాఫిట్ డౌన్

రెయిన్‌బో హాస్పిటల్స్ నిరాశాజనక ఆర్థిక ఫలితాలు ప్రవేశపెట్టింది. జూన్ త్రైమాసికానికిగాను కంపెనీ నికర లాభం ఏడాది ప్రాతిపదికన 4 శాతం తగ్గి రూ.40 కోట్లకు పరిమితమైంది. ఆదాయం మాత్రం 15 శాతం ఎగబాకి రూ.330 కోట్లకు చేరుకున్నట్లు బీఎస్ఈకి సమాచారం అందించింది. గత త్రైమాసికంలో కొత్తగా హైదరాబాద్, బెంగళూరు, చెన్నైలలో ఆసుపత్రులను ప్రారంభించడం కొత్తగా 280 పడకలు అందుబాటులోకి రానున్నాయి.

# కొనుగోళ్లకు దూరంగా..79 వేల దిగువకు సెన్సెక్స్

### ఒక్కరోజే 693 పాయింట్లు పతనం
### 208 పాయింట్లు దిగజారిన నిఫ్టీ
### అమ్మకాల ఒత్తిడిలో మదుపరులు
### రూ.4.52 లక్షల కోట్ల సంపద ఆవిరి




దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం భారీ నష్టాలకు లోనయ్యాయి. బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 692.89 పాయింట్లు లేదా 0.87 శాతం క్షీణించి 79 వేల స్థాయికి దిగువన 78,956.03 వద్ద ముగిసింది. ఒకానొక దశలో 759.54 పాయింట్లు పడిపోయింది. ఇక నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ 208 పాయింట్లు లేదా 0.85 శాతం కోల్పోయి 24,139 వద్ద స్థిరపడింది. విదేశీ మదుపరుల పెట్టుబడుల ఉపసంహారణల మధ్య హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఎస్బీఐ, ఐటీసీ షేర్లలో అమ్మకాల ఒత్తిడి కనిపించింది. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ షేర్ విలువ అత్యధికంగా 3 శాతానికిపైగా పడింది.

### రంగాలవారీగా..

కమోడిటీ, బ్యాంకింగ్, ఫైనాన్షియల్ స్టాక్స్‌ను ఇన్వెస్టర్లు దూరం పెట్టారు. 1.84 శాతం నుంచి 1.45 శాతం మేర కోల్పోయాయి. మెటల్, సర్వీసెస్, క్యాపిటల్ గూడ్స్ షేర్లూ మదుపరులను ఆకట్టుకోలేకపోయాయి. 1.37 శాతం నుంచి 0.84 శాతం మేర పడిపోయాయి. అలాగే బీఎస్ఈ స్మాల్‌క్యాప్ 1.16 శాతం, మిడ్‌క్యాప్ 0.98 శాతం తగ్గాయి. నిజానికి ఈక్విటీ మార్కెట్లు ఉదయం ఆరంభంలో స్వల్ప నష్టాలతోనే మొదలయ్యాయి. అయితే సమయం గడుస్తున్నకొద్దీ నష్టాలు పెరుగుతూపోయాయి. జూలై నెలలో రిటైల్ ద్రవ్యోల్బణం ఆకర్షణీయ స్థాయిలో తగ్గుముఖం పట్టినా.. జూన్ నెలలో పారిశ్రామికోత్పత్తి సూచీ పతనం కావడం.. మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీసింది.

### గ్లోబల్ మార్కెట్లలో..

అంతర్జాతీయ మార్కెట్ల విషయానికొస్తే.. ఆసియా ప్రధాన మార్కెట్లలో దక్షిణ కొరియా, జపాన్, చైనా, హాంకాంగ్ సూచీలు లాభాల్లో ముగిశాయి. ఐరోపాలోని కీలక సూచీలైన జర్మనీ, బ్రిటన్, ఫ్రాన్స్ కూడా లాభాల్లోనే కదలాడుతున్నాయి. సోమవారం అమెరికా మార్కెట్లు మిశ్రమంగా ముగిసిన విషయం తెలిసిందే. ఈ ఒక్కరోజే విదేశీ సంస్థాగత మదుపరులు (ఎఫ్ఐఐ) రూ.4,680.51 కోట్ల పెట్టుబడులను వెనక్కి తీసుకున్నారు.


### మార్కెట్ విలువ క్షీణత

వరుస నష్టాల్లో కదలాడుతున్న స్టాక్ మార్కెట్లలో మదుపరుల సంపద క్రమేణా ఆవిరైపోతున్నది. ఈ ఒక్కరోజే రూ.4.52 లక్షల కోట్లు హరించుకుపోయింది. బీఎస్ఈ నమోదిత కంపెనీల మార్కెట్ విలువ రూ.4,52,565.44 కోట్లు క్షీణించి రూ.4,45,30,265.42 కోట్ల (5.30 ట్రిలియన్ డాలర్లు)కు తగ్గింది. సోమవారం కూడా భారీ నష్టాలనే అందుకున్నా.. ఆఖర్లో సూచీలు కోలుకున్నాయి. దీంతో నష్ట తీవ్రత స్వల్పంగానే ఉన్నది.

### నష్టాల్లోనే అదానీ గ్రూప్ షేర్లు

అదానీ గ్రూప్ అక్రమాల వ్యవహారంలో సెబీ చైర్‌పర్సన్ మాధవి పురి బచ్‌పై అమెరికా షార్ట్-సెల్లర్ హిండెన్‌బర్గ్ రిసెర్చ్ చేసిన ఆరోపణల నేపథ్యంలో దేశీయ స్టాక్ మార్కెట్లలో అదానీ సంస్థల షేర్లు నష్టాలను ఎదుర్కొంటున్నాయి. బీఎస్ఈలో మంగళవారం కూడా 10 షేర్లలో 7 నష్టాలకే పరిమితం కావాల్సి వచ్చింది. అదానీ టోటల్ గ్యాస్ (1.94 శాతం), అదానీ గ్రీన్ ఎనర్జీ (1.38 శాతం), అదానీ ఎనర్జీ సొల్యూషన్స్ (0.70 శాతం) షేర్లు మాత్రమే లాభాల్లో ముగిశాయి. అదానీ విల్మర్ (2.37 శాతం), అదానీ ఎంటర్‌ప్రైజెస్ (1.92 శాతం), అంబుజా సిమెంట్స్ (1.86 శాతం), అదానీ పోర్ట్స్ (1.24 శాతం), ఏసీసీ (0.54 శాతం), అదానీ పవర్ (0.20 శాతం), ఎన్డీటీవీ (0.20 శాతం) నష్టపోయాయి. సోమవారం కూడా 8 షేర్లు నష్టపోయిన సంగతి విదితమే.

## రూ.30 వేల కోట్ల టెండర్ల రద్దు.. రైల్వే శాఖ సంచలన నిర్ణయం



ఇంటర్నెట్ డెస్క్: వందేభారత్ రైళ్లను తయారు చేసేందుకు నిర్ణయించిన రూ.30 వేల కాంట్రాక్ట్‌ను రద్దు చేస్తూ భారతీయ రైల్వే సంచలన నిర్ణయం తీసుకుంది. సెమీ-హై-స్పీడ్ రైల్వే సర్వీస్ అయిన వందే భారత్ ఎక్స్‌ప్రెస్ తయారీ, నిర్వహణ కోసం ఈ టెండర్‌ను పిలిచారు. ఇందుకోసం అల్‌స్టోమ్ ఇండియా 100 వందే భారత్ రైళ్ల టెండర్‌ను చేజిక్కించుకునేందుకు ముందుకు వచ్చింది. అయితే ఆ కాంట్రాక్ట్‌ని రద్దు చేసినట్టు ఆల్‌స్టోమ్ ఇండియా కూడా ధృవీకరించింది. భారతీయ రైల్వే ఈ నిర్ణయం తీసుకున్నప్పటికీ.. భవిష్యత్తులో ఎలాంటి అవసరం ఉన్నా తమని సంప్రదించవచ్చని తెలిపింది. వందే భారత్ రైళ్ల కోసం 2023 మే 30వ తేదీన తెరిచిన టెండర్లలో ఆల్‌స్టోమ్ కంపెనీ అత్యల్ప బిడ్డర్‌గా నిలిచింది.

### కారణమిదే..

రైల్వే శాఖ టెండర్ కమిటీ, అల్‌స్టోమ్ ఇండియా ఒక్కో రైలు తయారీ రేటుపై ఒప్పందంలో ఏకాభిప్రాయం కుదరలేదు. ఆల్‌స్టోమ్ ఇండియా ఒక్కో రైలుకు రూ.150.9 కోట్ల బిడ్డింగ్ ధర వేయగా.. ఆ మొత్తం ఎక్కువగా ఉందని భారతీయ రైల్వే గుర్తించింది. అందుకే బిడ్డింగ్ రేటును రూ.140 కోట్లకు తగ్గించాలని ఆల్‌స్టోమ్ ఇండియాను అధికారులు కోరారు. కానీ.. ఆల్‌స్టోమ్ ఇండియా రూ.140 కోట్లకు తగ్గడానికి నిరాకరించింది. చివరగా రూ.145 కోట్ల చొప్పున ఒప్పందం కుదుర్చుకోవాలని కంపెనీ భావించింది. రూ. 30 వేల కోట్ల టెండర్‌కు బిడ్లు వేయడానికి వచ్చిన కంపెనీల్లో ఆల్‌స్టోమ్ ఇండియా బిడ్ అత్యల్పం కావడం గమనార్హం. మొత్తం 100 రైళ్ల తయారీకి ఈ టెండర్ జరిగింది. ఇతర బిడ్డర్ స్టాడ్లర్ రైల్, హైదరాబాద్‌కు చెందిన మేధా సర్వో డ్రైవ్‌లతో కూడిన కన్సార్టియం ఒక్కో రైలు సెట్‌కు రూ.170 కోట్ల అత్యధిక బిడ్ వేశాయి. గతంలో 120 రైళ్లకు చేసుకున్న కాంట్రాక్ట్‌లో 200 వందే భారత్ రైళ్లకుగాను ఒక్కో ట్రైన్‌కు రూ.120 కోట్లకే బిడ్లు పూర్తయ్యాయి. అయితే కంపెనీలు తాజాగా బిడ్ ధరలు ఎక్కువగా కోట్ చేస్తుండటంతో రైల్వే శాఖ మరికొన్ని కంపెనీలకు ఆహ్వానం పలకనుంది. ఎక్కువ కంపెనీలను ఆకర్షించేలా చర్యలు తీసుకుంటామని రైల్వే శాఖ తెలిపింది. కాగా.. రైలు సెట్‌లను డెలివరీ చేసిన తర్వాత వాటిని తయారు చేసిన కంపెనీకి భారతీయ రైల్వే శాఖ తొలి విడతగా రూ. 13 వేల కోట్లు చెల్లిస్తుంది. మిగిలిన రూ.17 వేల కోట్లు కంపెనీకి 35 ఏళ్లపాటు నిర్వహణ కోసం చెల్లించాలి.

### వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు అంటే...

దేశంలో మొట్టమొదటి స్వదేశీ సెమీ హైస్పీడ్ రైలే ఈ వందే భారత్ ఎక్స్‌ప్రెస్. దీన్ని ద్వారా 'మేక్ ఇన్ ఇండియా' ఆలోచన బలోపేతం అవుతుందని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. 'మేక్ ఇన్ ఇండియా' విజయ గాథకు అద్భుతమైన ఉదాహరణగా.. భారతీయ రైల్వేలు 2019లో వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌ను ప్రారంభించాయి. మొదటి వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలును న్యూఢిల్లీ-కాన్పూర్-అలహాబాద్-వారణాసి మార్గంలో ఫిబ్రవరి 15, 2019న నడిపారు.

## భారత్ మార్కెట్‌లో సరికొత్తగా 3 ఫోన్లు ఆవిష్కరించిన గూగుల్

సరికొత్త స్మార్ట్ ఫోన్ల కోసం ఎదురుచూస్తున్నవారికి గుడ్‌న్యూస్. గూగుల్ కంపెనీ ఇటీవల పిక్సెల్ 9, పిక్సెల్ 9 ప్రో, పిక్సెల్ 9 ప్రో ఎక్స్‌ఎల్ ఫోన్‌లను అధికారికంగా ఆవిష్కరించింది. ఈ మధ్యే నిర్వహించిన 'మేడ్ బై గూగుల్' ఈవెంట్‌లో భారత్ మార్కెట్‌లోకి ఈ ఫోన్లను విడుదల చేసింది. ఈ స్మార్ట్‌ఫోన్‌లు కొత్త టెన్సర్ జీ4 ఎస్‌వోసీ, టైటాన్ ఎం2 సెక్యూరిటీ చిప్ ఆధారంగా ఈ ఫోన్లు పనిచేస్తాయి. ఈ మూడు మోడల్ ఫోన్లు నీరు, ధూళి నిరోధకత ఫీచర్‌ను కలివున్నాయి. రిఫ్రెష్ రేటింగ్ ఐపీ68గా ఉంది. ఇక ఆండ్రాయిడ్ ఓఎస్ అప్‌డేట్‌లు, సెక్యూరిటీ ప్యాచ్‌లు, పిక్సెల్ డ్రాప్‌లను ఏడేళ్లపాటు కంపెనీయే అందించనుంది.

### ధరలు ఇవే..

ఆగస్టు 22 నుంచి ఈ ఫోన్ల అమ్మకాలు మొదలుకానున్నాయి. ఫ్లిప్‌కార్ట్, క్రోమా, రిలయన్స్ డిజిటల్ రిటైల్ స్టోర్‌లలో ఈ ఫోన్ అందుబాటులో ఉంటుంది. ధర విషయానికి వస్తే.. పిక్సెల్ 9 రేటు రూ.79,999గా ఉంది. ఈ ఫోన్ స్టోరేజీ 12జీబీ ర్యామ్ం 256జీబీగా ఉంది. పియోనీ, పింగాణీ, అబ్సిడియన్, వింటర్‌గ్రీన్ రంగులలో ఈ ఫోన్ లభిస్తుంది. ఇక పిక్సెల్ 9 ప్రో ఫోన్ ధర రూ.1,09,999 ఉండగా.. 16జీబీ ర్యామ్, 256జీబీగా ఉంది. హాజెల్, పింగాణీ, రోజ్ క్వార్ట్జ్, అబ్సిడియన్ రంగులలో అందుబాటులో ఉంటుంది. ఇక పిక్సెల్ 9 ప్రో మ్యాక్ ధర రూ.1,24,999గా ఉంది. ఈ ఫోన్ స్టోరేజీ 16జీబీ ర్యామ్ ం 256జీబీగా ఉంది.

### ప్రత్యేక ఫీచర్లు ఇవే..

పిక్సెల్ 9 డిస్‌ప్లే సైజు 6.3-అంగుళాలుగా ఉంది. 120హెడ్జ్ రిఫ్రెష్ రేట్, 2,700 నిట్స్ బ్రైట్‌నెస్, టెన్సార్ జీ4 ఎస్‌వోసీ పవర్డ్, టైటాన్ ఎం2 సెక్యూరిటీ చిప్ ఆధారంగా ఈ ఫోన్ పనిచేస్తుంది. ఈ ఫోన్ బ్యాక్ కెమెరా డ్యూయల్ కెమెరా సెటప్‌తో వచ్చింది. 50-మెగాపిక్సెల్ వైడ్-యాంగిల్ కెమెరా, 48-మెగాపిక్సెల్ అల్ట్రా-వైడ్ కెమెరాతో అద్భుతంగా పనిచేస్తుంది. ఇక 10.5 మెగాపిక్సెల్ సెల్ఫీ కెమెరాతో ముందువైపున ఉంది. బ్యాటరీ కెపాసిటీ 4,700 ఎంఏహెచ్, 45 వాట్స్ వైర్డ్ ఫాస్ట్ ఛార్జింగ్, క్యూఐ వైర్‌లెస్ ఛార్జింగ్ సపోర్ట్ ఉంది.

### ప్రో, ప్రో ఎక్స్‌ఎల్ ప్రత్యేకతలు ఇవే..

పిక్సెల్9 ప్రో రిఫ్రెష్ రేట్ 120హెట్జ్‌గా ఉంది. బ్రైట్‌నెస్3,000 నిట్స్, డిస్‌ప్లే 6.3-అంగుళాల సూపర్ ఆక్యూ ఓఎల్ఈడీగా ఉన్నాయి. ఇక పిక్సెల్ 9 ప్రో ఎక్స్‌ఎల్ 6.8-అంగుళాల సూపర్ ఆక్టువా ఓఎల్ఈడీ డిస్‌ప్లేతో తయారైంది. కాగా పిక్సెల్ 9 ప్రో, పిక్సెల్ 9 ప్రో ఫోన్‌లలో ఒకే మాదిరిగా కొన్ని ఫీచర్లు ఉన్నాయి. ఈ రెండు మోడల్ ఫోన్లలో ట్రిపుల్ రియర్ కెమెరా సెటప్ ఉంది. 50-మెగాపిక్సెల్ వైడ్ యాంగిల్ లెన్స్, 48-మెగాపిక్సెల్ అల్ట్రా-వైడ్ లెన్స్‌గరిష్ఠంగా 30రెట్లు సూపర్ రెస్ జూమ్,



5రెట్లు ఆప్టికల్ జూమ్‌తో 48-మెగాపిక్సెల్ టెలిఫోటో లెన్స్ ఉన్నాయి. రెండింటికీ 42-మెగాపిక్సెల్ ఫ్రంట్ కెమెరా ఉంది. ఇక రెండు మోడళ్లు 8కే క్వాలిటీతో వీడియో రికార్డింగ్ కూడా చేసుకోవచ్చు. బ్యాటరీ సామర్థ్యం విషయానికి వస్తే.. పిక్సెల్ 9 ప్రో కెపాసిటీ 4,700ఎంఏహెచ్‌గా ఉంది. పిక్సెల్ ప్రో ఎక్స్‌ఎల్ సామర్థ్యం 5,060ఎంఏహెచ్‌గా ఉంది. ఈ రెండు ఫోన్లు 45వాట్స్ వైర్డు ఫాస్ట్ ఛార్జింగ్, క్యూఐ వైర్‌లెస్ ఛార్జింగ్ సపోర్ట్ చేస్తుంది.

# దీర్ఘకాలానికి మన మార్కెట్లు భేష్

### యూనియన్ ఎంఎఫ్ సీఈఓ మధు నాయర్
### 20 నుంచి మల్టీ అసెట్ అలోకేషన్ ఫండ్

యూనియన్ మ్యూచువల్ ఫండ్ (ఎంఎఫ్) ఈ నెల 20న కొత్త మ్యూచువల్ ఫండ్ పథకాన్ని ప్రారంభిస్తోంది. మల్టీ అసెట్ అలోకేషన్ ఫండ్ పేరుతో ప్రారంభించే ఈ పథకం నిధుల్లో 60 నుంచి 85 శాతం మార్కెట్ పరిస్థితులను బట్టి ఈక్విటీ మార్కెట్లో పెట్టుబడిగా పెట్టనున్నట్లు యూనియన్ ఎంఎఫ్ సీఈఓ మధు నాయర్ చెప్పారు. మిగతా నిధులను పెద్దగా నష్టభయం (రిస్క్) లేని బంగారం, వెండి ఈటీఎఫ్‌లు, రుణ పత్రాల్లో మదుపు చేస్తామన్నారు. ఈ పెట్టుబడి వ్యూహంతో మల్టీ అసెట్స్ అలోకేషన్ ఫండ్ ద్వారా మదుపరులు మంచి రాబడులు పొందే అవకాశం ఉంటుందన్నారు. సెప్టెంబరు 3 వరకు సబ్‌స్క్రిప్షన్స్ స్వీకరించే ఈ పథకం ద్వారా రూ.1,000 కోట్లకుపైగా సమీకరించాలని యూనియన్ ఎంఎఫ్ భావిస్తోంది. ఈ ఆర్థిక సంవత్సరం యూనియన్ యాక్టివ్ మూమెంటమ్ ఫండ్ పేరుతో మరో కొత్త పథకాన్ని ప్రారంభించే యోచన ఉందన్నారు. దీనికి సంబంధించిన వివరాలను ఇప్పటికే సెబీకి సమర్పించినట్టు చెప్పారు. పసిడి భవిష్యత్ భేష్: అమెరికా ఫెడ్ రిజర్వ్ వడ్డీ రేట్లు తగ్గిస్తే పసిడి ధర మరింత పెరిగే అవకాశం ఉందని నాయర్ చెప్పారు. అంతర్జాతీయ ఉద్రిక్తతలూ ఇందుకు దోహదం చేస్తాయన్నారు. వచ్చే ఐదేళ్లలో పసిడి మదుపరులకు మంచి లాభాలు పంచే అవకాశం పుష్కలంగా ఉందన్నారు. కాగా దేశీయ స్టాక్ మార్కెట్ విలువలు.. ప్రస్తుతం కొద్దిగా అతిగానే కనిపిస్తున్నట్టు నాయర్ చెప్పారు. దీర్ఘకాలానికి చూస్తే మాత్రం మన స్టాక్ మార్కెట్‌కు ఎలాంటి ఢోకా లేదన్నారు. వేగంగా పెరుగుతున్న జీడీపీ వృద్ధి రేటు, వ్యక్తిగత ఆదాయాలు ఇందుకు దోహదం చేస్తాయన్నారు. ప్రస్తుతం ఐదో పెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్న మన దేశం వచ్చే మూడు నాలుగేళ్లలో మూడో స్థానానికి ఎదగనున్న విషయాన్ని నాయర్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. తెలుగు రాష్ట్రాలు కీలకం: తమ నిధుల సమీకరణలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలది అత్యంత కీలక పాత్ర అని నాయర్ అన్నారు. గత ఆర్థిక సంవత్సరం తెలంగాణ నుంచి సమీకరించిన నిధులు, అంతకు ముందు సంవత్సరంతో పోలిస్తే 76 శాతం పెరిగినట్టు చెప్పారు. ఈ ఏడాది జూన్ నాటికి రూ.16,500 కోట్లుగా ఉన్న తమ పథకాల ఆస్తుల విలువ (ఏయూఎం) ఈ ఆర్థిక సంవత్సరం చివరికి రూ.25,000 కోట్లు అధిగమించే అవకాశం ఉందన్నారు. వృద్ధి రేటు యాభై శాతానికి పైగా ఉండే అవకాశం ఉందన్నారు.

ఫస్ట్ క్రై లిస్టింగూ హిట్టే..

ఈ-కామర్స్ ప్లాట్‌ఫామ్ ఫస్ట్‌క్రై మాతృసంస్థ బ్రెయిన్‌బీస సొల్యూషన్స్ లిమిటెడ్ సైతం లిస్టింగ్ రోజున భారీగా లాభపడింది. ఇష్యూ ధర రూ.465తో పోలిస్తే, బీఎసఈలో కంపెనీ షేరు 34.40 శాతం ప్రీమియంతో రూ.625 వద్ద లిస్టయింది. ఒకదశలో 52 శాతం వృద్ధితో రూ.707.05 వద్దకు ఎగబాకినప్పటికీ, చివరికి 45.86 శాతం లాభంతో రూ.678.25 వద్ద ముగిసింది.

## బీటీ గ్రూప్‌లో
# భారతికి 24.5% వాటా

### డీల్ విలువ రూ.33,590 కోట్లు

రెండో అతిపెద్ద వాటాదారుగా కంపెనీ జూ బ్రిటన్‌కు కార్యకలాపాలు విస్తరించిన సునీల్ మిట్టల్ టెలికాం దిగ్గజం సునీల్ భారతి మిట్టల్ నాయకత్వంలోని భారతి ఎంటర్‌ప్రైజెస్ తన కార్యకలాపాలను బ్రిటన్‌కు విస్తరిస్తోంది. ఇందులో భాగంగా ఆ దేశంలో బ్రాడ్‌బ్యాండ్, మొబైల్ టెలికాం సేవలు అందించే బ్రిటిష్ టెలికాం (బీటీ) గ్రూప్‌లో 24.5 శాతం వాటాను చేజిక్కించుకుంది. ఆల్టైస్ యూకే అనే సంస్థ నుంచి భారతి గ్రూప్ ఈ వాటాను కొనుగోలు చేసింది. అయితే ఇందుకు ఎంత మొత్తం ఖర్చు చేసిందీ కంపెనీ వెల్లడించలేదు. మార్కెట్ వర్గాలు మాత్రం ఈ డీల్ విలువ ఎంత లేదన్నా 400 కోట్ల డాలర్ల (సుమారు రూ.33.590 కోట్లు) వరకు ఉంటుందని అంచనా వేస్తున్నాయి. డీల్‌లో భాగంగా బీటీ గ్రూప్ విలువను 15,000 కోట్ల డాలర్లుగా లెక్కించారు. డీల్ విజయవంతమైతే ఒక భారతీయ కంపెనీ.. విదేశాల్లో ఇంత పెద్ద మొత్తం పెట్టుబడిగా పెట్టడం ఇదే మొదటిసారి అవుతుంది. భారతి ఎంటర్‌ప్రైజెస్ తన అనుబంధ సంస్థ భారతి గ్లోబల్ ద్వారా ఈ కొనుగోలు జరిగింది. ఈ డీల్‌తో బీటీ గ్రూప్‌లో భారతి గ్రూప్ రెండో అతిపెద్ద వాటాదారుగా అవతరించనుంది. కాగా పెట్టుబడి లాభాల కోసమే బీటీ గ్రూప్‌లో వాటా కొనుగోలు చేసినట్లు భారతి ఎంటర్‌ప్రైజెస్ వెల్లడించింది.

### అరుదైన అవకాశం

'బీటీ గ్రూప్‌లో ఇంత పెద్ద వాటా కొనుగోలు చేయడం అరుదైన అవకాశం' అని సునీల్ మిట్టల్ కుమారుడు, భారతి గ్లోబల్ కంపెనీ ఎండీ శ్రవిన్ భారతి మిట్టల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఒక ఇన్వెస్టర్‌గా బీటీ గ్రూప్‌లో పెట్టుబడి పెట్టడానికి ఇదే సరైన సమయమని భావిస్తున్నట్టు

# ఫ్యాక్షన్ గ్రామాలపై ప్రత్యేక నిఘా



యల్లనూరు,జనవరి 04 (ది జర్నలిస్ట్):మండలంలోని మేడికుర్తి గ్రామంలో పుట్లూరు సిఐ సత్యబాబు ఆధ్వర్యంలో పోలీసులు కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. గ్రామంలోని ఇరు పార్టీల నాయకుల ఇళ్లలో తనిఖీలు చేశారు. గ్రామంలో శాంతి భద్రతలకు భంగం కలిగించే ఎటువంటి సంఘటనలు తలెత్తిన తమదైన శైలిలో చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐ సత్యబాబు తో పాటు యల్లనూరు ఏఎస్ఐ సంపత్ కుమార్, పుట్లూరు ఏఎస్ఐ రాజశేఖర్ లతోపాటు నాగరాజు, గోవిందరాజులు, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# సత్యసాయి విమానాశ్రయంలో మెరుగైన భద్రత కల్పిద్దాం

## - జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

పుట్టపర్తి,జనవరి 04 (ది జర్నలిస్ట్):సమన్వయంతో స్థానిక సత్యసాయి విమానాశ్రయంలో మెరుగైన భద్రత కల్పిద్దామని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పిలుపునిచ్చారు. శనివారం విమానాశ్రయంలో ఎయిర్పోర్టు భద్రతా కమిటీ సమావేశం నిర్వహించారు. కమిటీ చైర్మన్ హోదాలో కలెక్టర్ భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు సమావేశానికి అధ్యక్షత వహించిన కలెక్టర్ మాట్లాడుతూ విమానాశ్రయంలో భద్రతా పరమైన సమస్యలు తలెత్తినప్పుడు ఏఏ శాఖలు ఎలాంటి చర్యలు తీసుకోవాలనే అంశంపై అవగాహన కల్పించారు. ఇందుకు ప్రభుత్వ అధికారులు, విమానాశ్రయం నిర్వాహకుల మధ్య పరస్పర సహకారం ఉండాలని సమాచార బదిలీతో సమన్వయం చేసుకుంటూ భద్రతా ప్రమాణాలు పెంచాలని సూచించారు. అనంతరం విమానా శ్రయం సిబ్బంది ఏర్పాటు చేసిన పవర్ ప్రజెంటేషన్ను వీక్షించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ శ్రీనివాసరావు, డైరెక్టర్ వీరరాఘవ గ్రూప్ కమాండ్, విమానాశ్రయం డైరెక్టర్ సాయినాథరెడ్డి, ఆడ్మిన్ లక్ష్మీనారాయణ, ఆర్టీఓ సువర్ణ, డీఎస్పీలు విజయకుమార్, తహసీల్దార్ అనుపమ, మున్సిపాలిటీ కమిషనర్ ప్రహల్లాద, పి సుధాకర్, చంద్రనాయక్, బిఎస్ఎన్ఎల్ ప్రతినిధి నవీన్ కుమార్ రెడ్డి, ఫైర్ ఆఫీసర్ ఎస్ఎండి సాదిక్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇండియా' కూటమి గెలిస్తే... హిందువులు రెండో తరగతి పౌరులే..



ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల రిజర్వేషన్లు రద్దు చేస్తారుమొత్తం రిజర్వేషన్లు ముస్లింలకే కట్టబెడతారుఉత్తరప్రదేశ్ ఎన్నికల ప్రచారంలో మోదీమీర్జాపూర్/దేవరియా: దేశంలో మతపరంగా మెజార్టీగా ఉన్న ప్రజలను(హిందువులు) రెండో తరగతి పౌరులుగా మార్చేందుకు ప్రతిపక్ష 'ఇండియా' కూటమిలోని పార్టీలు కుట్ర పన్నుతున్నాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆరోపించారు.ఓటు బ్యాంక్కు మతపరంగా రిజర్వేషన్లు కట్టబెట్టడమే లక్ష్యంగా రాజ్యాంగాన్ని మార్చేందుకు పథకం రచిస్తున్నాయని ధ్వజమెత్తారు.ఆదివారం ఉత్తరప్రదేశ్లోని మీర్జాపూర్, ఘోసీ, దేవరియాలో ఎన్నికల ప్రచార సభల్లో ప్రధానమంత్రి మాట్లాడారు. ప్రతిపక్షాలు దేశంలో కులాల మధ్య చిచ్చు పెడుతున్నాయని మండిపడ్డారు. వేర్వేరు కులాలు పరస్పరం కొట్టుకొనేలా చేయడమే ఇండియా కూటమి ధ్యేయంగా మారిపోయిందన్నారు. కులాలను బలహీనపర్చి రాజకీయంగా లబ్ధి పొందాలని చూస్తున్నారని విమర్శించారు. బహిరంగ సభల్లో మోదీ ఇంకా ఏం మాట్లాడారంటే..రాజ్యాంగాన్ని మళ్లీ రాస్తారు..''ప్రతిపక్షాలు సాగిస్తున్న కుట్రల గురించి ప్రజలను హెచ్చరించడానికే ఈ రోజు పూర్వాంచల్కు వచ్చా. విపక్ష కూటమికి అధికారం కట్టబెడితే మొదట రాజ్యాంగాన్ని మార్చేస్తారు. మతపరంగా రిజర్వేషన్లు ఇవ్వడానికి వీలుగా రాజ్యాంగాన్ని మళ్లీ రాస్తారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల రిజర్వేషన్లు రద్దు చేస్తారు. మొత్తం రిజర్వేషన్లు ముస్లింలకే కట్టబెడతారు. ముస్లింలను రాత్రికి రాత్రే ఓబీసీ కేటగిరీలో చేరుస్తారు. ఓబీసీ కేటగిరీ కింద వారికి రిజర్వేషన్లు కల్పిస్తారు. మెజార్టీ ప్రజలను రెండో తరగతి పౌరులుగా మార్చేయాలని కాంగ్రెస్, సమాజ్వాదీ పార్టీలు భావిస్తున్నాయి.ఇంతకంటే అన్యాయం ఉంటుందా?2014 కంటే ముందు అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం రాత్రికి రాత్రే చట్టాన్ని మార్చేసింది. పలు పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాలను మైనార్టీ విద్యాసంస్థలుగా గుర్తించింది. దాంతో ఆయా సంస్థల్లో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు రిజర్వేషన్లు దక్కడం లేదు. అక్కడ కేవలం ముస్లింలకే ప్రవేశాలు లభిస్తున్నాయి. గిరిజనులు, దళితులు, వెనుకబడిన తరగతుల బిడ్డలకు ఇంతకంటే అన్యాయం ఇంకేదైనా ఉంటుందా?మాడోసారీ మాదే విజయంఒక మంచి ఇల్లు కట్టించాలంటే 10 మంది తాపీ మేస్త్రీలను నియమించుకుంటారా? అలా ఎవరూ చేయరు. ఒక్కరికే అప్పగిస్తారు. విపక్ష ఇండియా కూటమి అధికారంలోకి వస్తే ఐదేళ్లలో ఐదుగురు ప్రధానమంత్రులు వస్తారట! ఏడాదికొకరు అధికారంలో ఉంటారట! ఇదెక్కడి చోద్యం. ఇలా జరగడం ఏక్కడైనా ఉందా? పదవి కాపాడుకోవడానికి ఆరాటపడే ప్రధానమంత్రి ఇక ప్రజలకేం చేస్తారు. దేశాన్ని బలోపేతం చేయగలరా? బలమైన దేశం కోసం బలమైన ప్రధాని కావాలని ప్రజలు నిర్ణయించుకున్నారు. మాకు రెండుసార్లు అధికారం అప్పగించారు. మూడోసారి కూడా మమ్మల్ని గెలిపించబోతున్నారు. ఓడిపోయేవారికి ఓటు వేసి ఓటు వృథా చేసుకోవద్దని ప్రజలు నిర్ణయానికొచ్చారు'' అని మోదీ స్పష్టం చేశారు.ఛాయ్ కప్పులు కడుగుతూ...బాల్యంలో ఛాయ్ కప్పులు, ప్లేట్లు కడుగుతూ, కస్టమర్లకు ఛాయ్లు అందిస్తూ పెరిగానని ప్రధాని మోదీ అన్నారు. ఛాయ్కి, తనకు మధ్య లోతైన అనుబంధం ఉందని చెప్పారు.

# వర్చువల్ క్రెడిట్ కార్డులు.. ఎలా వినియోగించాలో తెలుసా..?




వర్చువల్ క్రెడిట్ కార్డులంటే డిజిటల్ క్రెడిట్ కార్డులు. ఇవి ఆన్లైన్లో లభిస్తాయి. వీటికి భౌతిక రూపం ఉండదు. అయినప్పటికీ సాధారణ క్రెడిట్, డెబిట్ కార్డులవలే కార్డు నంబర్, సీవీవీ, వ్యాలిడిటీ తేదీలుంటాయి. ఈ వివరాలన్నీ కూడా మీకు ఆన్లైన్లోనే అందుబాటులో ఉంటాయి. ప్రస్తుతం చాలా ప్రధాన క్రెడిట్ కార్డు జారీదారులు ఈ వర్చువల్ క్రెడిట్ కార్డులను అందిస్తున్నారు. అయితే వినియోగదారులు వీటిని ఆన్లైన్ లావాదేవీల్లోనే వాడుకోగలరు.ఫీచర్లు-లాభాలువర్చువల్ క్రెడిట్ కార్డులు వన్-టైమ్ యూసేజ్ ఆప్షన్తో వస్తాయి. ఒకసారి వచ్చిన కార్డు నంబర్తో 24 గంటల నుంచి 48 గంటల వరకు మాత్రమే లావాదేవీలు జరుపగలం. దుర్వినియోగం, దొంగతనం వంటి సమస్యలను వీటి ద్వారా కస్టమర్లు అధిగమించగలరు. ఒకవేళ ఈ కార్డు తమకు అక్కర్లేదనుకుంటే కార్డుహోల్డర్లు క్యాన్సిల్ చేసుకోవచ్చు. లేదా బ్లాక్ చేసుకోవచ్చు.ఎలా పనిచేస్తుంది?వర్చువల్ క్రెడిట్ కార్డు అనేది మీ దగ్గరున్న క్రెడిట్ కార్డుకు ఆన్లైన్ రూపం. దీనికో యూనిక్ క్రెడిట్ కార్డు నంబర్ ఉంటుంది. మీ ఒరిజినల్ క్రెడిట్ కార్డు వివరాలు తెలుపకుండానే దాని ద్వారా ఆన్లైన్ కొనుగోళ్లు చేపట్టవచ్చు. వన్-టైమ్ కోడ్తో ఇది పనిచేస్తుంది. తొలుత కార్డు నంబర్ను ఇన్పుట్ చేయాలి. ఆపై వ్యాలిడిటీని ఎంటర్ చేయాలి. మీ రిజిస్టర్డ్ మొబైల్ నంబర్కు వచ్చిన ఓటీపీతో వెరిఫై చేసుకొని లావాదేవీని పూర్తిచేయవచ్చు.

# లాభాల స్వీకరణకు అవకాశం





మార్కెట్పల్స్జిగత వారం దేశీయ స్టాక్ మార్కెట్లు భారీ లాభాలను అందుకున్నాయి. ఆటుపోట్ల నడుమ మదుపరులు పెట్టుబడులకే మొగ్గారు. దీంతో అంతకుముందు వారం ముగింపుతో చూస్తే బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 1,404.45 పాయింట్లు ఎగబాకి 75,410.39 వద్ద స్థిరపడింది. అలాగే నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ 455.10 పాయింట్లు అందుకుని 22,957.10 దగ్గర నిలిచింది. ఈ క్రమంలో సూచీలు దాదాపు ఆల్టైమ్ హైల్లో ఉన్నందున ఇన్వెస్టర్లు పెట్టుబడుల ఉపసంహరణ దిశగా అడుగులు వేసేందుకు ఆస్కారమున్నది.ఇప్పటిదాకా వచ్చిన లాభాలను ఒడిసి పట్టుకునేందుకు ఈ వారం అమ్మకాలకు దిగవచ్చన్న అంచనాలు మెజారిటీ నిపుణుల నుంచి వ్యక్తమవుతున్నాయి. ప్రస్తుతం జరుగుతున్న లోక్సభ ఎన్నికల్లో పోలింగ్ సరళి.. మార్కెట్ ట్రేడింగ్ను ఇతర అంశాల కంటే ఎక్కువగా ప్రభావితం చేయవచ్చు. ఫలితంగా కొత్తగా పెట్టుబడులు పెట్టాలనుకునేవారు వేచిచూసే ధోరణిని అవలంభించవచ్చు. అయినప్పటికీ ఆయా రంగాల షేర్లలో పెట్టుబడులకూ దిగే వీలున్నదని మార్కెట్ విశ్లేషకులు చెప్తున్నారు.ఇక గ్లోబల్ స్టాక్ మార్కెట్లు, విదేశీ సంస్థాగత మదుపరుల పెట్టుబడులు, అంతర్జాతీయ పరిణామాలు ఎప్పట్లాగే ఈ వారం కూడా భారతీయ స్టాక్ మార్కెట్ల తీరును నిర్దేశించనున్నాయి. అమ్మకాల ఒత్తిడి ఎదురైతే నిఫ్టీకి 22,700 పాయింట్ల స్థాయి కీలకమైనదనుకోవచ్చు. దీనికి దిగువన ముగిస్తే 22,500 పాయింట్ల స్థాయిని మద్దతుగా చెప్పుకోవచ్చని అత్యధిక నిపుణుల మాట. అయితే సూచీలు పరుగందుకుంటే ఈ వారం 23,300-23,500 మధ్యకు నిఫ్టీ వెళ్లవచ్చని కూడా చెప్తున్నారు.

# రిటైర్మెంట్కు ఏది ఉత్తమం.. ఎలాంటి ప్రణాళిక వేసుకోవాలి




మనలో చాలామంది పదవీ విరమణ తర్వాత ప్రశాంతమైన జీవితాన్ని గడిపేందుకు.. ముందుగానే రిటైర్మెంట్ ప్రణాళికల్ని వేస్తుంటారు. కానీ ఇందుకు ఏ మార్గాన్ని ఎంచుకోవాలో మాత్రం తెలియక సతమతమవుతూంటారు. అలాంటివారిలో ఎక్కువమంది పీపీఎఫ్, ఈపీఎఫ్, ఎన్పీఎస్ల్లో దేన్ని ఎంచుకుంటే మెరుగైన రాబడుల్ని పొందవచ్చో తెలియక ఇబ్బంది పడుతూండటం కనిపిస్తుంది. అయితే 2009లో సాధారణ ప్రజానీకానికి సైతం అందుబాటులోకి వచ్చిన పెట్టుబడి సాధనం ఎన్పీఎస్ ఆకర్షణీయమని చెప్పుకోవచ్చు.నేషనల్ పెన్షన్ స్కీంఎన్పీఎస్ అనేది ఓ ప్రభుత్వ స్పాన్సర్డ్ పెన్షన్ స్కీం. పదవీ విరమణ తర్వాత ఆదాయాన్ని అందిస్తుంది. ఈక్విటీ, కార్పొరేట్ బాండ్లు, ప్రభుత్వ సెక్యూరిటీలు ఇలా మనం ఎంచుకున్న పెట్టుబడి మార్గాన్నిబట్టి వివిధ స్థాయిల్లో రాబడులు పొందవచ్చు. ఐటీ చట్టంలోని సెక్షన్ 80సీ, 80సీసీడీ కింద పన్ను ప్రయోజనాలనూ అందుకోవచ్చు.పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్పీపీఎఫ్ అనేది ప్రభుత్వ దీర్ఘకాలిక పెట్టుబడి పథకం. 15 ఏండ్ల మెచ్యూరిటీ వ్యవధితో, నిర్దిష్ట రాబడులను అందిస్తుంది. ఐటీ చట్టంలోని సెక్షన్ 80సీ కింద పీపీఎఫ్ విరాళాలకు పన్ను మినహాయింపులు వర్తిస్తాయి. ఏటా రూ.1.5 లక్షలదాకా పెట్టుబడులపై పన్ను మినహాయింపుంటుంది. ఇక ఐదేండ్లు పూర్తయితే అవసరముంటే పీపీఎఫ్ ఖాతాల నుంచి కొంత నగదునూ ఉపసంహరించుకోవచ్చు.ఎంప్లాయి ప్రావిడెంట్ ఫండ్ఈపీఎఫ్ అనేది రిటైర్మెంట్ బెనిఫిట్ స్కీం. వేతన జీవులకు ఇది ఎంతో పరిచయమున్న పథకం. ఇందులోకి అటు ఉద్యోగి, ఇటు సంస్థ నుంచి నెలనెలా కొంత నగదు మొత్తాలు వెళ్తాయి. వీటిపై స్థిరమైన వడ్డీరేటు ఉంటుంది. ఐటీ చట్టంలోని సెక్షన్ 80సీ కింద పన్ను మినహాయింపులుంటాయి. ఏటా రూ.2.5 లక్షల వరకు పెట్టుబడులపై పన్ను ప్రోత్సాహకాలు లభిస్తాయి. పీఎఫ్ ఖాతాల నుంచి విద్య, గృహ, వైద్య అవసరాలకు నగదును ఉపసంహరించుకోవచ్చు.చరిత్ర ఇలా..ఎన్పీఎస్తో పోల్చితే పీపీఎఫ్, ఈపీఎఫ్లకు ఏండ్ల తరబడి చరిత్ర ఉన్నది. ఎప్పట్నుంచో పీపీఎఫ్, ఈపీఎఫ్లు పెట్టుబడి సాధనాలుగా ఉంటున్నాయి. వాటికి సురక్షితమైన పెట్టుబడులు, స్థిరమైన రాబడుల ముద్రపడింది. ఇవి రుణ సాధనాల్లో పెట్టుబడులు పెడుతాయి. అయితే నేటి యువతరంలో ఎన్పీఎస్ పెట్టుబడులు ఎంతో ప్రాచుర్యాన్ని పొందుతున్నాయి. కారణం ఇవి స్టాక్ మార్కెట్ రిలేటెడ్ ఇన్వెస్ట్మెంట్స్గా ఉన్నాయి. దీంతో రాబడులు అధికంగా, ఆకర్షణీయంగా ఉంటున్నాయి. ఇక కేవలం 25 శాతం ఈక్విటీ కేటాయింపులతో గడిచిన 15 ఏండ్లలో పీపీఎఫ్, ఈపీఎఫ్ కన్నా ఎక్కువ మొత్తంలో ఎన్పీఎస్లో రాబడుల్ని ఇన్వెస్టర్లు అందుకున్నట్టు గణాంకాలు సైతం చెప్తున్నాయి.వ్యత్యాసం..పీపీఎఫ్: నిర్దిష్ట రిటర్నులుంటాయి. పన్ను ప్రయోజనాలు, స్వల్ప మొత్తాల ఉపసంహరణలకు వీలున్నది. సురక్షిత పెట్టుబడులను కోరుకునేవారికి ఇవి ఉత్తమంఈపీఎఫ్: మీరు ఉద్యోగులైతే మీ జీతాల్లో నుంచే ఆటోమేటిగ్గా నగదు మొత్తాలను తీసుకోవడం జరుగుతుంది. ఇందులో పొదుపునకు గ్యారంటీడ్ రిటర్న్స్, పన్ను ప్రయోజనాలుంటాయి.ఎన్పీఎస్: ఈక్విటీ ఆప్షన్ల వల్ల అధిక రిటర్న్స్కు వీలున్నది. మీరు ఎంచుకునే పెట్టుబడులనుబట్టి అదనపు పన్ను ప్రయోజనాలు, ఫ్లెక్సిబులిటీ ఉంటుంది. అయితే మార్కెట్ రిస్క్కు లోబడి పెట్టుబడులుంటాయి. రిటైర్మెంట్కు ముందు ఉపసంహరణ ఆప్షన్లూ పరిమితంగానే ఉంటాయి. అయినప్పటికీ ఐటీ చట్టంలోని సెక్షన్ 80 సీసీడీ (1బీ) కింద పన్ను చెల్లింపుల్లో అదనంగా రూ.50,000 వరకు క్లెయిం చేసుకునే వెసులుబాటున్నది. ఇది పీపీఎఫ్, ఈపీఎఫ్ల్లో లభిస్తున్న రూ.1.5 లక్షలకు అదనం. ఇక ఆటోమేటిక్ రీబ్యాలెన్సింగ్ సదుపాయం కూడా ఉన్నది.చివరగా..మార్కెట్ రిస్క్లతో ఎన్పీఎస్ పెట్టుబడులు ముడిపడి ఉంటాయి. కాబట్టి నిపుణుల సలహాతో ముందుకెళ్తే మరింత ప్రయోజనాలను ఇన్వెస్టర్లు అందుకునే వీలున్నది.ఇదీ సంగతి..మీకు 30 ఏండ్లనుకుందాం. మరో 30 ఏండ్లకు రిటైర్మెంట్ వయసు వస్తుంది. ఈ సమయంలో మీ పదవీ విరమణ నిధి కోసం పీపీఎఫ్, ఈపీఎఫ్ కంటే ఎన్పీఎస్ ఉత్తమమైనదని చెప్పవచ్చు. స్టాక్ మార్కెట్లలో స్వల్పకాలిక పెట్టుబడుల కన్నా, దీర్ఘకాలిక పెట్టుబడులే లాభదాయకంగా ఉంటాయి. ఫిక్స్డ్ డిపాజిట్లు (ఎఫ్డీలు), బాండ్ల కన్నా ఎక్కువ ప్రయోజనాన్ని పొందవచ్చు.ఉదాహరణకు: ఏటా లక్ష రూపాయలను మీరు పెట్టుబడిగా పెట్టారనుకుందాం. పీపీఎఫ్/ఈపీఎఫ్ (ఫిక్స్డ్ రిటర్న్స్)లోనైతే 7.1 శాతం, 8.15 శాతం చొప్పున వడ్డీ వస్తుంది. దాంతో 30 ఏండ్ల తర్వాత



దాదాపు రూ.94 లక్షలను అదనంగా పొందవచ్చు. వార్షిక చక్రవడ్డీ లాభాన్ని అందుకోవచ్చు. ఎన్పీఎస్ (ఈక్విటీతో)లోనైతే సగటున 10 శాతం రిటర్న్స్ను అంచనా వేయవచ్చు. 30 ఏండ్ల తర్వాత గరిష్ఠంగా రూ. 3.43 కోట్లను అందుకునే అవకాశాలున్నాయి. వార్షిక చక్రవృద్ధిని అధికంగా చూడవచ్చు. దీంతో రిటైర్మెంట్ కార్పస్కు ఎన్పీఎస్ లాభదాయకమైనదని భావించవచ్చు.

# ఐటీ సెక్షన్ 139(9) ఏమిటి?

### డిఫెక్టివ్ రిటర్న్ నోటీసులు వస్తే ఏం చేయాలి

ఆదాయ పన్ను రిటర్ను (ఐటీఆర్)ల్లో తప్పులు జరుగుతూనే ఉంటాయి. అందుకే ఒకటికి రెండుసార్లు సరిచూసుకోవాలి. కానీ కొందరు సమయం లేకపోవడం వల్లనో, ఇతర పనుల ఒత్తిడి కారణంగానో ఐటీఆర్లను పరిశీలించకుండానే దాఖలు చేస్తూంటారు. అలాంటప్పుడు దాన్ని 'డిఫెక్టివ్ రిటర్న్'గా పరిగణిస్తారు. ఐటీ చట్టంలోని సెక్షన్ 139(9) కింద ఆదాయ పన్ను శాఖ.. సదరు ఐటీఆర్ను దాఖలు చేసినవారికి నోటీసులనూ పంపుతుంది.

### డిఫెక్టివ్ రిటర్న్ నోటీసు ఎలా వస్తుంది?

మీ ఐటీఆర్లో ఐటీ శాఖ అధికారులు తప్పుల్ని గుర్తిస్తే.. దాన్ని డిఫెక్టివ్ రిటర్న్గా చూస్తారు. సమాచార లోపం, గణాంకాల పొరబాట్లు, ఇతరత్రా తప్పులున్నందుకు నోటీసులిస్తారు. వీటినే డిఫెక్టివ్ రిటర్న్ నోటీసులంటారు. సంబంధిత మదింపు సంవత్సరానికిగాను మీ పాన్ నంబర్నుద్దేశిస్తూ ఈ నోటీసును మీ రిజిస్టర్డ్ ఈ-మెయిల్ ఐడీకి పంపుతారు. ఐటీ శాఖ ఈ-ఫైలింగ్ పోర్టల్లోనూ ఇది ఉంటుంది. ఈ నోటీస్.. పాస్వర్డ్తో ఉంటుంది. మీ పాన్ నంబర్, మీరు పుట్టిన తేదీయే పాస్వర్డ్. ఉదాహరణకు మీ పాన్ నంబర్ మీరు పుట్టిన తేదీ




12/12/1990. అప్పుడు మీ పాస్వర్డ్ ఈ కారణాలతో..

- అనెగ్జర్స్, స్టేట్మెంట్స్, అన్ని వనరుల నుంచి ఆదాయం వంటి తప్పనిసరి కాలమ్లను పూరించకపోతే అసెసింగ్ ఆఫీసర్ డిఫెక్టివ్ రిటర్న్ నోటీసులను ఇచ్చేందుకు వీలున్నది.
- ఐటీఆర్లో టీడీఎస్, టీసీఎస్, అడ్వాన్స్ ట్యాక్స్ లేదా సెల్ఫ్-అసెస్మెంట్ ట్యాక్స్లకు సంబంధించి చెల్లించిన పన్నుల వివరాలు లేకపోతే నోటీసులు వస్తాయి.
- టీడీఎస్-ఆదా యం సరిపోల్చలేని విధంగా ఉన్నా, బుక్కీపింగ్ సమస్యలున్నా, ఐటీ ఆడిట్కు సంబంధించి అభ్యంతరాలున్నా, ఐటీఆర్-పాన్ కార్డుల్లోని పేర్లలో తేడాలున్నా నోటీసులు తప్పవు.

సమయంలోగా స్పందించాలి

డిఫెక్టివ్ రిటర్న్ నోటీసుల వల్ల ఐటీఆర్ దాఖలుదారులు తాము చేసిన తప్పులకు నష్టపోకుండా ఉండేందుకు వీలుంటుంది. అయితే సకాలంలో ఈ నోటీసులకు స్పందించకపోతే మాత్రం తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుంది. వాస్తవానికి నోటీసు వచ్చిన 15 రోజుల్లోగా బదులివ్వాలి. ఒకవేళ ఈలోగా పని పూర్తి కాకుంటే కాలవ్యవధిని పొడిగించాలని విజ్ఞప్తి చేసుకోవచ్చు. అప్పటికీ పూర్తికాకపోతే మీరు దాఖలు చేసిన ఐటీఆర్ను పరిగణనలోకి తీసుకోరు. ఫలితంగా మీకేమైనా రిఫండ్స్ రావాల్సి ఉంటే ఆగిపోతాయి. అంతేగాక ఆలస్యానికిగాను వడ్డీ, జరిమానాల్నీ

# అందరికీ ఒకే పన్ను.. మోదీ సర్కార్ మళ్లీ వస్తే భారీ మార్పులు తప్పవు!

ఎన్నికల ఫలితాలకుతోడు.. ఇప్పుడు మదుపరులకు మరో భయం జత కలిసింది. ఈ నెలారంభంలో బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 1,100 పాయింట్లు నష్టపోయిన విషయం తెలిసిందే. ప్రస్తుత లోక్సభ ఎన్నికల తర్వాత కేంద్రంలో మరోమారు బీజేపీ ప్రభుత్వమే అధికారంలోకి వస్తే దేశంలో ప్రస్తుతం అమలవుతున్న పన్నుల విధానంలో భారీ మార్పులకే ఆదాయ పన్ను (ఐటీ) శాఖ సిద్ధమవబోతున్నదన్న అంచనాలే ఇందుకు కారణం. పన్ను మినహాయింపులకు కోతలు పెట్టడం, జరిమానాలను ఇంకా పెంచడమేగాక.. అన్ని తరగతులవారికీ ఒకే పన్ను పడేలా ఐటీ శాఖ ముందుకెళ్తోందని అంటున్నారు మరి. ప్రస్తుతం భారత్లో ఆదాయాన్నిబట్టి రకరకాల పన్ను శ్లాబులున్న విషయం తెలిసిందే.

### ఈక్విటీ ఇన్వెస్టర్లకు దెబ్బ

ఐటీ శాఖ తీసుకురావాలని చూస్తున్న మార్పులు వాస్తవ రూపం దాల్చితే.. దేశీయ స్టాక్ మార్కెట్లలో పెట్టుబడులు పెట్టే మదుపరులకు పెద్ద దెబ్బేనని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. రుణ మార్కెట్లలో మదుపు చేస్తున్నవారితో పోల్చితే ఈక్విటీల్లో పెట్టుబడులు పెట్టేవారికి వివిధ పన్ను ప్రోత్సాహకాలు లభిస్తుండటమే ఇందుకు కారణంగా వారు చెప్తున్నారు. పన్ను ప్రయోజనాలే లేకపోతే చాలామంది స్టాక్ మార్కెట్లలో పెట్టుబడులకు ముందుకు రాలేరని అంటున్నారు. కాబట్టి పన్ను




విధానాల్లో మార్పులు స్టాక్ మార్కెట్ల నష్టాలకు దారితీస్తాయని కూడా మెజారిటీ ఎక్స్పర్ట్స్ హెచ్చరిస్తున్నారు. మరోవైపు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ఈ అంచనాలను కొట్టిపారేస్తున్నా.. ఇన్వెస్టర్లలో ఇప్పటికే నెలకొన్న భయాలు మాత్రం వీడటం లేదు.

### ప్రస్తుతానికైతే..

ప్రస్తుతం స్టాక్స్, ఈక్విటీ ఆధారిత మ్యూచువల్ ఫండ్స్లో పెట్టుబడులపై ఏడాదిలోపే లాభాలను అందుకుంటే మదుపరులు దానిలో 15 శాతం స్వల్పకాలిక మూలధన లాభాల పన్ను (ఎస్టీసీజీ)గా చెల్లించాల్సి వస్తున్నది. పెట్టుబడులు పెట్టిన ఏడాది తర్వాత లాభాలను ఆర్జిస్తే అందులో 10 శాతాన్ని దీర్ఘకాలిక మూలధన లాభాల పన్ను (ఎల్టీసీజీ)గా కట్టాల్సి వస్తున్నది. ఇక ఒక్కో క్యాపిటల్ అసెట్కు ఒక్కోలా ఈ క్యాపిటల్ గెయిన్స్ ట్యాక్స్ పడుతున్నది.జూలైలో రాబోయే కేంద్ర బడ్జెట్లో మూలధన లాభాల పన్నులో ఏమైనా మార్పులుంటే.. భారతీయ మార్కెట్లలో దిద్దుబాటుకు అవకాశం ఉంటుంది. ఎన్నికల్లో బీజేపీ సాధించే సీట్లు కూడా స్టాక్ మార్కెట్లను నిర్దేశించగలవు. అయితే ఎన్నికల ఫలితం ఎలాగున్నా.. పన్ను విధానంలో మార్పులు మాత్రం భారీ నష్టాలకే దారి తీయగలవు. అదీగాక రిటైల్ ఇన్వెస్టర్లకు క్యాపిటల్ గెయిన్స్ ట్యాక్స్ను పెంచాలన్న ప్రతిపాదన కూడా వినిపిస్తున్నది. ఏమైనా పన్నుల భారం పెరిగితే మదుపరులు ఒక్కసారిగా అమ్మకాల ఒత్తిడికి లోనుకావచ్చు. 2004లో బీజేపీ ప్రభుత్వం ఓటమిపాలైతే కేవలం రెండు సెషన్లలో మార్కెట్లు 17 శాతానికిపైగా క్షీణించాయి. ఈసారి బీజేపీ ఓడిపోయినా ఆ స్థాయి నష్టాలు రాకపోవచ్చుగానీ.. క్యాపిటల్ గెయిన్స్ ట్యాక్స్ను సవరిస్తే మాత్రం అంతకన్నా ఎక్కువ నష్టాలు వాటిల్లుతాయని చెప్పవచ్చు.

-క్రిస్టోఫర్ వుడ్, జెఫెరీస్ బ్రోకరేజీ నిపుణుడు

# రిలయన్స్ పవర్ నష్టం 397 కోట్లు




రిలయన్స్ పవర్ లిమిటెడ్ నష్టాల పరంపర కొనసాగుతున్నది. మార్చితో ముగిసిన మూడు నెలల కాలానికిగాను సంస్థకు రూ.397.66 కోట్ల నష్టం వచ్చింది. ఇంధనం కోసం పెట్టే ఖర్చులు అధికం కావడం వల్లనే నష్టాలు వచ్చాయని కంపెనీ వర్గాలు వెల్లడించాయి. కంపెనీ ఆదాయం రూ.1,853.42 కోట్ల నుంచి రూ.2,193.85 కోట్లకు పెరిగాయి. చమురు కోసం అయ్యే ఖర్చు రూ.823.47 కోట్ల నుంచి రూ.953.67 కోట్లకు పెరిగినట్లు సంస్థ బీఎస్ఈకి సమాచారం అందించింది. ప్రస్తుతం సంస్థ 6 వేల మెగావాట్ల విద్యుత్ను ఉత్పత్తి చేస్తున్నది.

# వయాకామ్18-స్టార్ ఇండియా విలీనం!


## సీసీఐ అనుమతి కోరిన రిలయన్స్ ఇండస్ట్రీస్




మీడియా విభాగాన్ని మరింత బలోపేతం చేసే దిశగా ముకేశ్ అంబానీ మరో అడుగుముందుకేశారు. వయాకామ్ 18, స్టార్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్లను విలీనానికి సంబంధించి కాంపిటేషన్ కమిషన్ ఆఫ్ ఇండియా(సీసీఐ) అనుమతి కోరారు. ఈ రెండు సంస్థలు విలీనమైన తర్వాత ఏర్పడే సంస్థ విలువ 8.5 బిలియన్ డాలర్లు. రిలయన్స్ ఇండస్ట్రీస్కు చెందిన వయాకామ్ 18, ది వాల్ట్ డిస్నీ కంపెనీ(టీడబ్ల్యూడీసీ)కి చెందిన స్టార్ ఇండియాలను విలీనం చేయనుండటంతో జాయింట్ వెంచర్లో సరికొత్త సంస్థను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపింది. ఈ జాయింట్ వెంచర్తో ఏర్పాటుకానున్న సంస్థతో రిలయన్స్కు చెందిన ఇతర మీడియా వ్యాపారాలపై ఎలాంటి ప్రభావం చూపదని స్పష్టంచేసింది. టీవీ బ్రాడ్కాస్టింగ్తోపాటు ఓటీటీ ప్లాట్ఫాం సేవలను స్టార్ ఇండియా అందిస్తున్నది. అంతర్జాతీయ మీడియా దిగ్గజం వాల్ట్ డిస్నీ, రిలయన్స్ ఇండస్ట్రీలు తమ మీడియా సంస్థలను విలీనం చేస్తున్నట్లు ఈ ఏడాది ఫిబ్రవరిలోనే ప్రకటించాయి. దీనికి నియంత్రణ మండళ్లు అనుమతించాల్సి ఉంటుంది. ఈ విలీనం తర్వాత ఏర్పడే సంస్థ దేశీయ మీడియా-ఎంటర్టైన్మెంట్ రంగంలో అతిపెద్ద సంస్థగా అవతరించనున్నది. ఈ సంస్థ చైర్మన్గా నీతా అంబానీ, వైస్ చైర్మన్గా ఉదయ్ శంకర్ వ్యవహరించనున్నారు. ఈ జాయింట్ వెంచర్లో రిలయన్స్కు 63.16 శాతం వాటా ఉండనుంగా, డిస్నీకి 36.84 శాతం వాటా ఉండనున్నది.

## రానున్న రోజుల్లో 67 శాతానికిపైగా పెరిగే అవకాశమున్న 4 లార్జ్ క్యాప్ స్టాక్స్.. బై రేటింగ్ ఇచ్చిన అనలిస్టులు..

ఇన్సూరెన్స్, ఐటీ, ఆహార ఉత్పత్తుల రంగానికి చెందిన నాలుగు లార్జ్ క్యాప్ స్టాక్స్ రానున్న రోజుల్లో 67.8 శాతం వరకు వృద్ధి చెందే అవకాశాలు ఉన్నాయని మార్కెట్ విశ్లేషులు అంచనా వేస్తున్నారు. ఇవి గత ఏడాది కాలంలో మంచి రిటర్నులను అందించాయి. వీటికి సంబంధించిన పూర్తి వివరాలు కింది కథనంలో తెలుసుకోండి.రానున్న రోజుల్లో నాలుగు లార్జ్ క్యాప్ స్టాక్స్ 67 శాతానికిపైగా వృద్ధి నమోదు చేసే అవకాశం ఉందని స్టాక్ మార్కెట్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. గత నెల రోజుల్లో వీటి పనితీరు మెరుగుపడినందు వల్ల స్కోరును పెంచారు. ఈ స్టాక్స్ గత ఏడాది కాలంలో 32 శాతానికిపైగా రిటర్నులు ఇచ్చాయి. వీటికి సంబంధించిన వివరాలు ఇప్పుడు చూద్దాం.ఎస్బీఐ లైఫ్ఈ స్టాక్ రానున్న రోజుల్లో 67.8 శాతం వరకు పెరిగే అవకాశాలున్నాయని 31 మంది విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. 'స్ట్రాంగ్ బై' రేటింగ్ ఇచ్చారు. గత ఏడాది కాలంలో ఈ స్టాక్ 32 శాతం రిటర్నులు అందించింది. కంపెనీ మార్కెట్ క్యాప్ రూ. 1.46 లక్షల కోట్లుగా ఉంది. ఎస్బీఐ లైఫ్ అనేది లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ. యూనిట్ లింక్డ్ ప్రొడక్ట్స్ అండ్ సొల్యూషన్స్ ను అందిస్తుంది. ఆన్ లైన్ ప్లాన్స్, సేవింగ్ ప్లాన్స్, ప్రొటెక్షన్ ప్లాన్లను అందిస్తుంది.ఇన్ఫోసిస్ఈ స్టాక్ రానున్న రోజుల్లో 34.2 శాతం వరకు పెరిగే అవకాశం ఉందని 40 మంది అనలిస్టులు విశ్లేషించారు. దీనికి బై రేటింగ్ ఇచ్చారు. గత ఏడాది కాలంలో ఈ స్టాక్ 16 శాతం రిటర్నులు అందించింది. కంపెనీ మార్కెట్ విలువ రూ. 5.94 లక్షల కోట్లుగా ఉంది. ఇన్ఫోసిస్ దేశంలో రెండో అతిపెద్ద ఐటీ కంపెనీ. విదేశాల్లోనూ కన్సల్టింగ్, టెక్నాలజీ, ఔట్ సోర్సింగ్, నెక్ట్స్ జనరేషన్ డిజిటల్ సర్వీసులను అందిస్తుంది.టీసీఎస్ఈ స్టాక్ రానున్న రోజుల్లో 25 శాతం వరకు పెరిగే అవకాశం ఉందని 42 మంది విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. దీనికి హోల్డ్ రేటింగ్ ఇచ్చారు. గత ఏడాది కాలంలో ఈ స్టాక్ 20.7 శాతం రిటర్నులు ఇచ్చింది. కంపెనీ మార్కెట్ క్యాప్ రూ. 13.86 లక్షల కోట్లుగా ఉంది. టీసీఎస్ భారత దేశ అతిపెద్ద ఐటీ సేవల సంస్థ.బ్యాంకింగ్, ఫైనాన్షియల్, మ్యానుఫ్యాక్చరింగ్, రిటైల్, కమ్యూనికేషన్, మీడియా అండ్ టెక్నాలజీ సహా ఇతర సెగ్మెంట్ల కంపెనీలకు సేవలు అందిస్తుంది.బ్రిటానియా ఇండస్ట్రీస్ఈ స్టాక్ రానున్న రోజుల్లో 24.3 శాతం వరకు పెరిగే అవకాశం ఉందని 37 మంది మార్కెట్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. దీనికి బై రేటింగ్ ఇచ్చారు. ఈ స్టాక్ గత ఏడాది కాలంలో 12 శాతం రిటర్నులు ఇచ్చింది. కంపెనీ మార్కెట్ విలువ రూ. 1.16 లక్షల కోట్లుగా ఉంది. బ్రిటానియా ఫుడ్ ప్రొడక్టుల సేల్స్, వ్యాపారంలో నిమగ్నమై ఉంది. బిస్కట్లు, బ్రెడ్లు, కేక్స్, రస్కులు, డైరీ ప్రొడక్టులను అందిస్తుంది.గమనిక: గమనికి ఈ కథనం విశ్లేషకుల అభిప్రాయం మాత్రమే. స్టాక్స్ ను కొనుగోలు చేయాలని లేదా విక్రయించాలని ఎకనామిక్ టైమ్స్ సూచించదు. స్టాక్స్ లో పెట్టుబడి పెట్టే ముందు నిపుణుల సలహా తీసుకోవడం మంచిది.



## స్టాక్ మార్కెట్ ఇన్వెస్టర్ల కోసం రెండు స్టాక్స్ ను సూచించిన స్టాక్ అనలిస్ట్.. మంచి లాభాలను అందించే అవకాశం..



ప్రముఖ స్టాక్ బ్రోకరేజ్ సంస్థ అయిన ఛాయస్ బ్రోకింగ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సుమీత్ బగాడియా ఒక లార్జ్ క్యాప్, అలాగే ఒక స్మాల్ క్యాప్ కేటగిరికి చెందిన రెండు స్టాక్స్ కు బై రేటింగ్ తో పాటు టార్గెట్ ప్రైజ్ ను ఇస్తున్నట్లు ప్రకటించారు.స్టాక్ మార్కెట్ ఇన్వెస్టర్ల కోసం రెండు స్టాక్స్ ను సూచించిన స్టాక్ అనలిస్ట్.. మంచి లాభాలను అందించే అవకాశం..ఒక లార్జ్ క్యాప్, అలాగే ఒక స్మాల్ క్యాప్ కేటగిరికి చెందిన రెండు స్టాక్స్ కు బై రేటింగ్ తో పాటు టార్గెట్ ప్రైజ్ ను ఇస్తున్నట్లు ప్రముఖ స్టాక్ బ్రోకరేజ్ సంస్థ అయిన ఛాయస్ బ్రోకింగ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సుమీత్ బగాడియా ప్రకటించారు. ఈ రెండు స్టాక్స్ జాబితాలో మొదటిది మెటల్ సెక్టార్ కి చెందిన హిందాల్కో లిమిటెడ్ కాగా, రెండవది గ్యాస్ %డ% పెట్రోలియం సెక్టార్ కి చెందిన చెన్నై పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ ఉన్నాయి. రానున్న రోజుల్లో ఈ రెండు స్టాక్స్ మంచి లాభాలను అందించే అవకాశం ఉందని సుమీత్ బగాడియా పెట్టుబడిదారులకు సూచించారు.హిందాల్కో లిమిటెడ్ :లార్జ్ క్యాప్ కేటగిరికి చెందిన మెటల్స్ సెక్టార్ స్టాక్ అయిన హిందాల్కో లిమిటెడ్ షేరుకు బై రేటింగ్ తో పాటు టార్గెట్ ప్రైజ్ ను ఇస్తున్నట్లు ప్రముఖ స్టాక్ బ్రోకరేజ్ సంస్థ అయిన ఛాయస్ బ్రోకింగ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సుమీత్ బగాడియా తెలిపారు. హిందాల్కో లిమిటెడ్ షేరుకు రూ. 666 టార్గెట్ ప్రైజ్ తో పాటు బై రేటింగ్ ఇస్తున్నట్లు సుమీత్ బగాడియా పెట్టుబడిదారులకు సూచించారు. అలాగే ఈ షేరుకు రూ. 615 స్టాప్ లాస్ ను కూడా సుమీత్ బగాడియా అందించడం జరిగింది.ఈరోజు ట్రేడింగ్ సెషన్ లో హిందాల్కో లిమిటెడ్ షేరు ధర సుమారు 1.2 శాతం నష్టపోయి రూ. 628.40 వద్ద ట్రేడ్ అవుతుంది. ఈ షేరు 52 వారాల గరిష్ట ధర రూ. 638 గాను, అలాగే 52 వారాల కనిష్ట ధర రూ. 397.80 గా ఉంది. గత ఒక వారం రోజుల్లో ఈ షేరు ధర సుమారు 3 శాతం రాబడిని, అలాగే గత నెల రోజుల్లో సుమారు 12 శాతం లాభాన్ని, అదే విధంగా గత ఆరు నెలల్లో సుమారు 36 శాతం లాభాన్ని, అదే గత ఏడాది కాలంలో సుమారు 46 శాతం లాభాన్ని, ఇక గత ఐదు సంవత్సరాలలో సుమారు 212 శాతం రాబడిని తమ వాటాదారులకు అందించింది. ప్రస్తుతం ఈ కంపెనీ మార్కెట్ క్యాప్ రూ. 1,41,000 కోట్లుగా ఉంది.చెన్నై పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ :స్మాల్ క్యాప్ కేటగిరికి చెందిన గ్యాస్ %డ% పెట్రోలియం సెక్టార్ స్టాక్ అయిన చెన్నై పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ షేరుకు బై రేటింగ్ తో పాటు టార్గెట్ ప్రైజ్ ను ఇస్తున్నట్లు ప్రముఖ స్టాక్ బ్రోకరేజ్ సంస్థ అయిన ఛాయస్ బ్రోకింగ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సుమీత్ బగాడియా తెలిపారు. చెన్నై పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ షేరుకు రూ. 1133 టార్గెట్ ప్రైజ్ తో పాటు బై రేటింగ్ ఇస్తున్నట్లు సుమీత్ బగాడియా పెట్టుబడిదారులకు సూచించారు. అలాగే ఈ షేరుకు రూ. 1044 స్టాప్ లాస్ ను కూడా సుమీత్ బగాడియా అందించడం జరిగింది.ఈరోజు ట్రేడింగ్ సెషన్ లో చెన్నై పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ షేరు ధర సుమారు 0.1 శాతం నష్టపోయి రూ. 1074 వద్ద ట్రేడ్ అవుతుంది. ఈ షేరు 52 వారాల గరిష్ట ధర రూ. 1098.65 గాను, అలాగే 52 వారాల కనిష్ట ధర రూ. 256.25 గా ఉంది. గత ఒక వారం రోజుల్లో ఈ షేరు ధర సుమారు 17 శాతం రాబడిని, అలాగే గత నెల రోజుల్లో సుమారు 22 శాతం లాభాన్ని, అదే విధంగా గత ఆరు నెలల్లో సుమారు 101 శాతం లాభాన్ని, అదే గత ఏడాది కాలంలో సుమారు 314 శాతం లాభాన్ని, ఇక గత ఐదు సంవత్సరాలలో సుమారు 319 శాతం రాబడిని తమ వాటాదారులకు అందించింది. ప్రస్తుతం ఈ కంపెనీ మార్కెట్ క్యాప్ రూ. 15,990 కోట్లుగా ఉంది.

## రానున్న రోజుల్లో 33 శాతం వరకు పెరిగే అవకాశం ఉన్న రేఖా జున్జున్వాలా పోర్ట్ఫోలియో స్టాక్.. టార్గెట్ ప్రైజ్ ఎంతంటే..



స్పెషాలిటీ కెమికల్స్ కి చెందిన స్మాల్ క్యాప్ కేటగిరి సెక్టార్ స్టాక్ అయిన జూబ్లీయెంట్ ఇంగ్రేవీయా లిమిటెడ్ షేరు ఈ రోజు సరికొత్త 52 వారాల గరిష్ట స్థాయిని తాకిందిస్పెషాలిటీ కెమికల్స్ కి చెందిన స్మాల్ క్యాప్ కేటగిరి సెక్టార్ స్టాక్ అయిన జూబ్లీయెంట్ ఇంగ్రేవీయా లిమిటెడ్ షేరు ఈ రోజు సరికొత్త 52 వారాల గరిష్ట స్థాయిని తాకింది. అలాగే ఈ స్టాక్ గత ఏడాది కాలంలో 40 శాతం లాభాన్ని తమ వాటాదారులకు అందించింది. మరొకవైపు ప్రముఖ స్టాక్ బ్రోకరేజ్ సంస్థ అయిన ప్రోగ్రెసివ్ షేర్స్ డైరెకర్ అయిన ఆదిత్య గాగర్, జూబ్లీయెంట్ ఇంగ్రేవీయా లిమిటెడ్ షేరు బై రేటింగ్ తో పాటు రూ. 641 నుంచి రూ. 742 టార్గెట్ ప్రైజ్ ను ఇస్తున్నట్లు పెట్టుబడిదారులకు సూచించారుఅలాగే ఈ షేరుకు రూ. 420 స్టాప్ లాస్ ను కూడా ఆదిత్య గాగర్ ఇవ్వడం జరిగింది. ఒకవేళ ప్రస్తుత ధర ఈ షేరును కొనుగోలు చేసినట్లయితే, సుమారు 33 శాతం లాభాన్ని పొందే అవకాశం ఉందని ఆదిత్య గాగర్ తెలిపారు. ఇక ఈ షేరు ఆరు నుంచి తొమ్మిది నెలల్లో ఇచ్చిన టార్గెట్ ప్రైజ్ ను చేరుకునే అవకాశం ఉందని కూడా ఆదిత్య గాగర్ తెలిపారు.ఇక ప్రముఖ ఏస్ ఇన్వెస్టర్ అయిన రాకేష్ జున్జున్వాలా సతీమణి అయిన రేఖా జున్జున్వాలాకి ఈ కంపెనీలో భారీగా పెట్టుబడులు పెట్టడం జరిగింది. 2024 ఆర్థిక సంవత్సరం మార్చితో ముగిసిన త్రైమాసికం నాటికి ఈ కంపెనీలో రేఖా జున్జున్వాలా మొత్తం 49,39,500 షేర్లు అనగా 3.10 శాతం వాటాను కలిగి ఉన్నారు.కంపెనీ షేరు అవుట్ లుక్ ను ఒకసారి పరిశీలిస్తే, ఈ రోజు ట్రేడింగ్ సెషన్ లో జూబ్లీయెంట్ ఇంగ్రేవీయా లిమిటెడ్ షేరు ధర 4 శాతం లాభపడి రూ. 558 వద్ద ట్రేడ్ అవుతుంది. ఈ షేరు 52 వారాల గరిష్ట ధర రూ. 581.70 గాను, అలాగే 52 వారాల కనిష్ట ధర రూ. 379.05 గా ఉంది. గత ఒక వారం రోజుల్లో ఈ షేరు ధర సుమారు 2 శాతం రాబడిని, అలాగే గత నెల రోజుల్లో సుమారు 22 శాతం లాభాన్ని, అదే విధంగా గత ఆరు నెలల్లో సుమారు 29 శాతం లాభాన్ని, అదే గత ఏడాది కాలంలో

# పర్వాలేదనిపించిన వొడాఫోన్ ఐడియా ఎఫ్ పీఓ.. 9 శాతం ప్రీమియంతో రూ. 12 వద్ద లిస్ట్ అయిన షేర్లు..



వొడాఫోన్ ఐడియా ఎఫ్ పీఓ షేర్లు ఈరోజు స్టాక్ మార్కెట్లో లిస్ట్ అయ్యాయి. బీఎస్ఈ లో 9 శాతం ప్రీమయంతో రూ. 12 వద్ద షేర్లు ప్రారంభమయ్యాయి. దీంతో ఇన్వెస్టర్లకు ఓ మోస్తరు స్థాయిలో లిస్టింగ్ గెయిన్స్ అందించాయి. అయితే రానున్న రోజుల్లో వొడాఫోన్ ఐడియా షేరు 50 శాతం వరకు పెరిగే అవకాశం ఉందని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు.వొడాఫోన్ ఐడియా ఎఫ్ పీఓ( ఫాలో ఆన్ పబ్లిక్ ఆఫర్) షేర్లు బీఎస్ఈలో 9 శాతం ప్రీమియంతో రూ. 12 వద్ద లిస్ట్ అయ్యాయి. అదే ఎన్ఎస్ఈలో 7.27 శాతం ప్రీమియంతో రూ. 11.80 లిస్ట్ అయ్యాయి. ఈ ఎఫ్ పీ ఓకు ఇన్వెస్టర్ల నుంచి మంచి స్పందన లభించడంతో 10 నుంచి 12 శాతం లిస్టింగ్ గెయిన్స్ రావచ్చని మార్కెట్ విశ్లేషకులు అంచనా వేశారు. అయితే షేర్లు ఈ అంచనాల కంటే కాస్త తక్కువగా 9 శాతం ప్రీమియంతో లిస్ట్ అయ్యాయి. దీంతో ఓ మోస్తరు లాభాలను అందించాయి.భారత్ లో మూడో అతిపెద్ద టెలికాం ఆపరేటర్ అయిన వొడాఫోన్ ఐడియా ఎఫ్ పీఓ ఏప్రిల్ 18న సబ్ స్క్రిప్షన్ కోసం ఓపెన్ అయింది. ఏప్రిల్ 22న ముగిసింది. ఒక్కో షేరుకు ధరల శ్రేణిని రూ. 10-11 గా నిర్ణయించింది కంపెనీ. చివరకు రూ. 11 ను ఖరారు చేసింది. ఈ ఎఫ్ పీఓ ద్వారా కంపెనీ రూ. 18,000 కోట్లు సమీకరించింది. స్టాక్ మార్కెట్లో ఇప్పటివరకు ఇదే అతిపెద్ద ఎఫ్ పీఓ. గడువు ముగిసే నాటికి దాదాపు 7 రెట్లు సబ్ స్క్రైబ్ అయింది. ముఖ్యంగా ఇనిస్టిట్యూషనల్ ఇన్వెస్టర్ల నుంచి భారీ స్పందన వచ్చింది. నాన్ ఇనిస్టిట్యూషనల్ ఇన్వెస్టర్ల భాగం 4.54 రెట్లు సబ్ స్క్రైబ్ అయింది. క్వాలిఫైడ్ ఇనిస్టిట్యూషనల్ ఇన్వెస్టర్ల విభాగం 19.31 రెట్లు సబ్ స్క్రైబ్ అయింది.ఈ ఎఫ్ పీఓలో దేశీయ, విదేశీ ఇన్వెస్టర్లు భారీగా పాల్గొనడం ప్రోత్సాహకరంగా ఉందని వొడాఫోన్ ఐడియా ప్రమోటర్, ఆదిత్య బిర్లా గ్రూప్ ఛైర్మన్ కుమార్ మంగళం బిర్లా పేర్కొన్నారు. ఎఫ్ పీఓ లిస్టింగ్ కార్యక్రమంలో ఈమేరకు తెలిపారు. ఇనిస్టిట్యూషనల్ ఇన్వెస్టర్లు 19 రెట్లు సబ్ స్క్రైబ్ చేసుకోవడం ఇండియా డిజిటల్ పొటెన్షియల్ ఏ స్థాయిలో ఉందో ప్రతిబింబిస్తోందని అన్నారు. రిటైల్ భాగం కూడా పూర్తిగా సబ్ స్క్రైబ్ కావడం చాలా సంతోషంగా ఉందన్నారు.సంబంధిత వార్తలుత్వరలో 41 శాతానికిపైగా పెరిగే అవకాశమున్న 4 రియల్ ఎస్టేట్ స్టాక్స్..ప్రతి షేరుకు రూ. 2 డివిడెండ్.. మరో రెండు రోజులే అవకాశం.. పైపైకి దూసుకెళ్తున్న షేరు ధర..వొడాఫోన్ ఐడియా షేర్లు ఇష్యూ ధర రూ. 11 కంటే కాస్త ఎక్కువగా రూ. 12 వద్ద లిస్ట్ కావడంతో ఇన్వెస్టర్లు లాభాల కోసం అమ్మకాలకు మొగ్గుచూపారని, ఫలితంగా స్టాక్ అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొందని స్వస్తిక్ ఇన్వెస్ట్ మార్ట్ వెల్త్ హెడ్ శివాని న్యాతి తెలిపారు. పార్లమెంటు ఎన్నికల తర్వాత టెలికాం కంపెనీలు టారిఫ్ లు పెంచే అవకాశం ఉందని పేర్కొన్నారు. కాబట్టి ఈ షేర్లు పొందిన వారు కొద్ది రోజులు హోల్డ్ చేసుకంటే బెటర్ అని సూచించారు. రానున్న రోజుల్లో ఓడాఫోన్ ఐడియా షేర్లు రూ. 18 స్థాయిని చేరుకునే అవకాశం ఉందని అంచనా వేశారు.

# లక్ అంటే వీళ్లదే.. ఒక్కో షేరుకు ఏకంగా రూ. 60 డివిడెండ్ ను ప్రకటించిన కంపెనీ.. రికార్డు డేట్ ఎప్పుడంటే?




ఆటో సెక్టార్ కి చెందిన స్మాల్ క్యాప్ కేటగిరి స్టాక్ అయిన మహారాష్ట్ర స్కూటర్స్ లిమిటెడ్, తమ షేర్ హోల్డర్లకు ఒక్కో ఈక్విటీ షేరుకు ఏకంగా రూ. 60 డివిడెంట్ ను ప్రకటించడం జరిగింది.స్మాల్ క్యాప్ కేటగిరికి చెందిన ఆటో సెక్టార్ స్టాక్ అయిన మహారాష్ట్ర స్కూటర్స్ లిమిటెడ్, తమ షేర్ హోల్డర్లకు గుడ్ న్యూస్ తెలిపింది. 2024 ఆర్థిక సంవత్సరం మార్చితో ముగిసిన నాలుగవ త్రైమాసికానికి గాను ఒక్కో ఈక్విటీ షేరుకు ఏకంగా రూ. 60 డివిడెంట్ ను కంపెనీ ప్రకటించడం జరిగింది. అలాగే ఈ డివిడెండ్ కి సంబంధించి అర్హులైన వాటాదారులను నిర్ణయించాడనికి కంపెనీ రికార్డు డేట్ ని కూడా సుమారు 40 శాతం లాభాన్ని ఇక 2024 ఆర్థిక సంవత్సరం మార్చితో ముగిసిన త్రైమాసికంలో కంపెనీ నికర లాభం రూ. 0.10 కోట్లుగా నమోదు ... గత ఏడాది ఇదే త్రైమాసికంలో నమోదు ... కోట్లతో పోల్చితే 87.80 శాతం తక్కువ.మరొకవైపు ప్రస్తుతం ఈ కంపెనీ మార్కెట్ క్యాప్ ... కాలంలో 76 శాతం లాభాన్ని తమ వాటాదారులకు ... కోట్లుగా ఇక ఈ కంపెనీ షేరుకు బై రేటింగ్ తో పాటు రూ. 8480 నుంచి రూ. 10,540 టార్గెట్ ప్రైజ్ ను ఇస్తున్నట్లు ప్రముఖ సెబీ రిజిస్టర్డ్ రీసెర్చ్ అనలిస్ట్ అయిన వీఎల్ఏ అంబాలా ప్రకటించారు. అలాగే ఈ కంపెనీ షేరుకు రూ. 7300 స్టాప్ లాస్ ను కూడా అందిస్తున్నట్లు వీఎల్ఏ అంబాలా పెట్టుబడిదారులకు సూచించారు. ఇక మహారాష్ట్ర స్కూటర్స్ లిమిటెడ్ అనేది బజాజ్ హోల్డింగ్స్ %డ% ఇన్వెస్ట్మెంట్స్ లిమిటెడ్ కి సబ్సిడరీ కంపెనీగా ఉంది.డివిడెండ్ :కంపెనీ స్టాక్ ఎక్స్చేంజ్ ఫైలింగ్ ప్రకారం, సెబీ రెగ్యులేషన్స్, 2015 లోని రెగ్యులేషన్ 42 లోని నిబంధనలకు అనుగుణంగా, 2024 ఆర్థిక సంవత్సరం మార్చితో ముగిసిన నాలుగవ త్రైమాసికానికి గాను రూ. 10 ఫేస్ వ్యాల్యూ కలిగిన ఒక్కో ఈక్విటీ షేరుకు రూ. 60 డివిడెండ్ ను కంపెనీ డైరెక్టర్ల బోర్డు సిఫార్స్ చేసిందని, అలాగే ఈ డివిడెండ్ కు జూన్ 28, 2024 ని రికార్డు తేదీగా కంపెనీ నిర్ణయించడం జరిగిందని, ఇక రికార్డు తేదీ నాటికి ఎవరి పేర్లు అయితే కంపెనీ వాటాదారుల జాబితాలో ఉంటాయో వారికి ఈ డివిడెండ్ ను జూలై 26 లేదా జూలై 27 న చెల్లించనున్నట్లు కంపెనీ ఎక్స్చేంజ్ ఫైలింగ్ లో తెలిపింది.సంబంధిత వార్తలు రానున్న రోజుల్లో 36 శాతం వరకు పెరిగే అవకాశమున్న 5 స్టాక్స్..త్వరలో 41 శాతానికిపైగా పెరిగే అవకాశమున్న 4 రియల్ ఎస్టేట్ స్టాక్స్. ప్రతి షేరుకు రూ. 2 డివిడెండ్.. మరో రెండు రోజులే అవకాశం.. పైపైకి దూసుకెళ్తున్న షేరు ధర..కంపెనీ షేర్ అవుట్ లుక్ ను ఒకసారి పరిశీలిస్తే, ఈరోజు ట్రేడింగ్ సెషన్ లో మహారాష్ట్ర స్కూటర్స్ లిమిటెడ్ షేరు ధర సుమారు 0.4 శాతం లాభపడి రూ. 8130 వద్ద ట్రేడ్ అవుతుంది. ఈ షేరు 52 వారాల గరిష్ట ధర రూ. 8608.40 గాను, అలాగే 52 వారాల కనిష్ట ధర రూ. 4480 గా ఉంది. గత ఒక వారం రోజుల్లో ఈ షేరు ధర సుమారు 9 శాతం లాభాన్ని, అలాగే గత నెల రోజుల్లో సుమారు 15 శాతం లాభాన్ని, అదే విధంగా గత ఆరు నెలల్లో సుమారు 1 శాతం లాభాన్ని, అదే గత ఏడాది కాలంలో సుమారు 76 శాతం లాభాన్ని, ఇక గత ఐదు సంవత్సరాలలో 112 శాతం లాభాన్ని తమ వాటాదారులకు అందించింది. ప్రస్తుతం ఈ కంపెనీ మార్కెట్ క్యాప్ సుమారు రూ. 9,290 కోట్లుగా ఉంది.

# ఆర్బీఐ కఠిన చర్యలు.. 10 శాతం పతనమైన కోటక్ మహీంద్రా బ్యాంక్ షేర్లు




కోటక్ మహీంద్రా బ్యాంకు షేర్లు గురువారం ఉదయం సెషన్లోనే 10 శాతం కుప్పకూలాయి. ఆన్ లైన్, మొబైల్ బ్యాంకింగ్ ద్వారా కొత్త కస్టమర్లకు చేర్చుకోవడంపై ఆర్బీఐ ఆంక్షలు విధించిన నేపథ్యంలో షేరు ధర తీవ్రంగా ప్రభావితమైంది. ఈ బ్యాంకు కొత్త క్రెడిట్ కార్డుల జారీని కూడా నిలిపివేయాని ఆర్బీఐ బుధవారం ఆదేశాలు జారీ చేసింది.ప్రముఖ ప్రైవేటు బ్యాంకు కోటక్ మహీంద్రా బ్యాంక్ షేర్లు ఈరోజు 10 శాతం పతనమయ్యాయి. రిజర్వ్ ఆఫ్ బ్యాంక్ ఇండియా కఠిన చర్యలు తీసుకోవడం షేర్లపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపింది. దీంతో గురువారం ఉదయం సెషన్లోనే కోటక్ బ్యాంక్ షేర్లు 10 శాతం పడిపోయి రూ. 1,658.75 వద్ద ట్రేడ్ అవుతున్నాయి. బ్యాంకు మార్కెట్ విలువ రూ. 3.30 లక్షల కోట్లకు తగ్గింది.కోటక్ మహీంద్రా బ్యాంకు ఆన్ లైన్ లేదా మొబైల్ బ్యాంకింగ్ ద్వారా కొత్త కస్టమర్లకు చేర్చుకోవడం నిలిపివేయాలని ఆర్బీఐ బుధవారం ఆదేశాలు జారీ చేసింది. అలాగే కొత్త క్రెడిట్ కార్డుల జారీని తక్షణమే నిలిపివేయాలని ఆంక్షలు విధించింది. ఈ బ్యాంకు ఐటీ వ్యవస్థలో 2022, 2023 లోపాలు ఉన్నట్లు గుర్తించి ఆర్బీఐ ఈ మేరకు కఠిన చర్యలు తీసుకుంది. తదుపరి ఆదేశాలు వచ్చే వారకు కోటక్ బ్యాంక్ ఆన్ లైన్ లో కొత్త కస్టమర్లకు రిజిస్టర్ చేసుకోవడానికి గానీ, కొత్త క్రెడిట్ కార్డులు మంజూరు చేయడానికి గానీ వీలు లేకుండా అయింది.అయితే ఆర్బీఐ ఆదేశాలు తమ బ్యాంకు మొత్తం వ్యాపారాన్ని ప్రభావితం చేయబోవని విశ్వసిస్తున్నట్లు కోటక్ మహీంద్రా బ్యాంకు ప్రకటనలో తెలిపింది. ఐటీ వ్యవస్థను బలోపేతం చేసేందుకు కొత్త సాంకేతికతలను ఉపయోగించుకోనున్నట్లు తెలిపింది. వీలైనంత త్వరగా సమస్యలను పరిష్కరించేందుకు ఆర్బీఐతో కలిసి పనిచేయనున్నట్లు ప్రకటనలో తెలిపింది. ప్రస్తుతమున్న కస్టమర్లకు మాత్రం నిరంతరాయంగా సేవలు కొనసాగుతాయని బ్యాంకు స్పష్టం చేసింది. ప్రస్తుత క్రెడిట్ కార్డ్, డెబిట్ కార్డుల యూజర్లకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని కోటక్ మహీంద్రా బ్యాంకు స్టాక్ ఎక్స్ఛేంజీ ఫైలింగ్ లో తెలిపింది.అయితే బ్యాంకు బ్రాంచీలలో మాత్రం కొత్త కస్టమర్లకు చేర్చుకోవడం యథావిధిగా కొనసాగుతుంది. కేవలం ఆన్ లైన్ ద్వారా మాత్రమే కస్టమర్లను చేర్చుకోవడం ఆంక్షలు ఉన్నాయి. ఆఫ్ లైన్ ద్వారా చేరే కస్టమర్లకు అన్ని బ్యాంకింగ్ సేవలు అందుబాటులో ఉంటాయి. అయితే కొత్త క్రెడిట్ కార్డుల జారీ మాత్రం ఉండదు.సంబంధిత వార్తలురానున్న రోజుల్లో 36 శాతం వరకు పెరిగే అవకాశమున్న 5 స్టాక్స్..త్వరలో 41 శాతానికిపైగా పెరిగే అవకాశమున్న 4 రియల్ ఎస్టేట్ స్టాక్స్.. ప్రతి షేరుకు రూ. 2 డివిడెండ్.. మరో రెండు రోజులే అవకాశం.. పైపైకి దూసుకెళ్తున్న షేరు ధర..ఆర్బీఐ ఆంక్షలు కోటక్ మహీంద్రా బ్యాంక్ వృద్ధిని ప్రభావితం చేస్తాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఆర్బీఐ ఆంక్షల నుంచి బయటపడేలా బ్యాంకు అన్నీ సరి చేసుకోవడానికి కనీసం 6 నుంచి 12 నెలల సమయం పట్టే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. దీని ద్వారా బిజినెస్ గ్రోత్ ప్రభావితం అవుతుందని పేర్కొన్నారు. ఆర్బీఐ ఆంక్షల నుంచి బయటపడేందుకు కోటక్ బ్యాంక్ వేగవంతమైన చర్యలు చేపట్టాల్సిన

# రయ్ రయ్ మంటూ దూసుకుపోయే అవకాశం ఉన్న మూడు స్టాక్స్.. వీటిపై ఒక కన్నేయండి..



రెండు లార్జ్ క్యాప్, అలాగే ఒక స్మాల్ క్యాప్ కేటగిరికి చెందిన మొత్తం మూడు స్టాక్స్ కు బై రేటింగ్ తో పాటు టార్గెట్ ప్రైజ్ ను ఇస్తున్నట్లు టెక్నికల్ రీసెర్చ్ అనలిస్ట్ వైస్ ప్రెసిడెంట్ వైశాలి పరేఖ్ ప్రకటించారు.రయ్ రయ్ మంటూ దూసుకుపోయే అవకాశం ఉన్న మూడు స్టాక్స్.. వీటిపై ఒక కన్నేయండి..ప్రముఖ స్టాక్ బ్రోకరేజ్ సంస్థ అయిన ప్రభుదాస్ లీలాధర్ కి చెందిన టెక్నికల్ రీసెర్చ్ వైస్ ప్రెసిడెంట్ వైశాలి పరేఖ్, రెండు లార్జ్ క్యాప్, అలాగే ఒక స్మాల్ క్యాప్ కేటగిరికి చెందిన మొత్తం మూడు స్టాక్స్ కు బై రేటింగ్ తో పాటు టార్గెట్ ప్రైజ్ ను ఇస్తున్నట్లు ప్రకటించారు. ఈ మూడు స్టాక్స్ జాబితాలో మొదటిది పర్సనల్ కేర్ ప్రొడక్ట్స్ సెక్టార్ కి చెందిన కోల్గేట్ పామోలివ్ ఇండియా లిమిటెడ్ కాగా, రెండవది ఆటో సెక్టార్ కి చెందిన అశోక్ లేలాండ్ లిమిటెడ్, ఇక మూడవది కెమికల్స్ సెక్టార్ కి చెందిన గుజరాత్ నర్మదా వీఎల్ఎఫ్ ఫెర్టిలైజర్స్ %డ% కెమికల్స్ లిమిటెడ్ ఉన్నాయి. ఈ రోజు ట్రేడింగ్ సెషన్ లో ఈ మూడు స్టాక్స్ మంచి లాభాలను అందించే అవకాశం ఉందని వైశాలి పరేఖ్ పెట్టుబడిదారులకు సూచించారు.కోల్గేట్ పామోలివ్ ఇండియా లిమిటెడ్ :లార్జ్ క్యాప్ కేటగిరికి చెందిన పర్సనల్ కేర్ ప్రొడక్ట్స్ సెక్టార్ స్టాక్ అయిన కోల్గేట్ పామోలివ్ ఇండియా లిమిటెడ్ షేరుకు బై రేటింగ్ తో పాటు టార్గెట్ ప్రైజ్ ను ఇస్తున్నట్లు ప్రముఖ స్టాక్ అనలిస్ట్ అయిన వైశాలి పరేఖ్ తెలిపారు. కోల్గేట్ పామోలివ్ ఇండియా లిమిటెడ్ షేరుకు రూ. 2865 టార్గెట్ ప్రైజ్ తో పాటు బై రేటింగ్ ఇస్తున్నట్లు వైశాలి పరేఖ్ పెట్టుబడిదారులకు సూచించారు. అలాగే ఈ షేరుకు రూ. 2690 స్టాప్ లాస్ ను కూడా వైశాలి పరేఖ్ అందించడం జరిగింది.నిన్నటి ట్రేడింగ్ సెషన్ లో కోల్గేట్ పామోలివ్ ఇండియా లిమిటెడ్ షేరు ధర సుమారు 2.2 శాతం లాభపడి రూ. 2751 వద్ద ముగిసింది. ఈ షేరు 52 వారాల గరిష్ట ధర రూ. 2815.90 గాను, అలాగే 52 వారాల కనిష్ట ధర రూ. 1540 గా ఉంది. గత ఒక వారం రోజుల్లో ఈ షేరు ధర సుమారు 2 శాతం లాభాన్ని, అలాగే గత నెల రోజుల్లో సుమారు 1 శాతం లాభాన్ని, అదే విధంగా గత ఆరు నెలల్లో సుమారు 33 శాతం లాభాన్ని, అదే గత ఏడాది కాలంలో సుమారు 76 శాతం లాభాన్ని, ఇక గత ఐదు సంవత్సరాలలో సుమారు 128 శాతం రాబడిని తమ వాటాదారులకు అందించింది. ప్రస్తుతం ఈ కంపెనీ మార్కెట్ క్యాప్ రూ. 74,830 కోట్లుగా ఉంది.అశోక్ లేలాండ్ లిమిటెడ్ :లార్జ్ క్యాప్ కేటగిరికి చెందిన ఆటో సెక్టార్ స్టాక్ అయిన అశోక్ లేలాండ్ లిమిటెడ్ షేరుకు బై రేటింగ్ తో పాటు టార్గెట్ ప్రైజ్ ను ఇస్తున్నట్లు ప్రముఖ స్టాక్ అనలిస్ట్ అయిన వైశాలి పరేఖ్ తెలిపారు. అశోక్ లేలాండ్ లిమిటెడ్ షేరుకు రూ. 187 టార్గెట్ ప్రైజ్ తో పాటు బై రేటింగ్ ఇస్తున్నట్లు వైశాలి పరేఖ్ పెట్టుబడిదారులకు సూచించారు. అలాగే ఈ షేరుకు రూ. 174 స్టాప్ లాస్ ను కూడా వైశాలి పరేఖ్ అందించడం జరిగింది.నిన్నటి ట్రేడింగ్ సెషన్ లో అశోక్ లేలాండ్ లిమిటెడ్ షేరు ధర సుమారు 1.3 శాతం లాభపడి రూ. 177.05 వద్ద ముగిసింది. ఈ షేరు 52 వారాల గరిష్ట ధర రూ. 191.50 గాను, అలాగే 52 వారాల కనిష్ట ధర రూ. 136 గా ఉంది. గత ఒక వారం రోజుల్లో ఈ షేరు ధర సుమారు 2 శాతం లాభాన్ని, అలాగే గత నెల రోజుల్లో సుమారు 5 శాతం లాభాన్ని, అదే విధంగా గత ఆరు నెలల్లో సుమారు 4 శాతం లాభాన్ని, అదే గత ఏడాది కాలంలో సుమారు 26 శాతం లాభాన్ని, ఇక గత ఐదు సంవత్సరాలలో సుమారు 100 శాతం రాబడిని తమ వాటాదారులకు అందించింది. ప్రస్తుతం ఈ కంపెనీ మార్కెట్ క్యాప్ రూ. 52,120 కోట్లుగా ఉంది.గుజరాత్ నర్మదా వీఎల్ఎఫ్ ఫెర్టిలైజర్స్ కెమికల్స్ లిమిటెడ్ :స్మాల్ క్యాప్ కేటగిరికి చెందిన కెమికల్స్ సెక్టార్ స్టాక్ అయిన గుజరాత్ నర్మదా వీఎల్ఎఫ్ ఫెర్టిలైజర్స్ కెమికల్స్ లిమిటెడ్ షేరుకు బై రేటింగ్ తో పాటు టార్గెట్ ప్రైజ్ ను ఇస్తున్నట్లు ప్రముఖ స్టాక్ అనలిస్ట్ అయిన వైశాలి పరేఖ్ తెలిపారు. గుజరాత్ నర్మదా వీఎల్ఎఫ్ ఫెర్టిలైజర్స్ %డ% కెమికల్స్ లిమిటెడ్ షేరుకు రూ. 742 టార్గెట్ ప్రైజ్ తో పాటు బై రేటింగ్ ఇస్తున్నట్లు వైశాలి పరేఖ్ పెట్టుబడిదారులకు సూచించారు. అలాగే ఈ షేరుకు రూ. 695 స్టాప్ లాస్ ను కూడా వైశాలి పరేఖ్ అందించడం జరిగింది.నిన్నటి ట్రేడింగ్ సెషన్ లో గుజరాత్ నర్మదా వీఎల్ఎఫ్ ఫెర్టిలైజర్స్ కెమికల్స్ లిమిటెడ్ షేరు ధర సుమారు 2.5 శాతం లాభపడి రూ. 711.05 వద్ద ముగిసింది. ఈ షేరు 52 వారాల గరిష్ట ధర రూ. 814.90 గాను, అలాగే 52 వారాల కనిష్ట ధర రూ. 522.70 గా ఉంది. గత ఒక వారం రోజుల్లో ఈ షేరు ధర సుమారు 5 శాతం లాభాన్ని, అలాగే గత నెల రోజుల్లో సుమారు 13 శాతం లాభాన్ని, అదే విధంగా గత ఆరు నెలల్లో సుమారు 10 శాతం లాభాన్ని, అదే గత ఏడాది కాలంలో సుమారు 34 శాతం లాభాన్ని, ఇక గత ఐదు సంవత్సరాలలో సుమారు 121 శాతం రాబడిని తమ వాటాదారులకు అందించింది. ప్రస్తుతం ఈ కంపెనీ మార్కెట్ క్యాప్




Printed,Published and Owned by GILAKARA SRIDHAR, Printed at M/S Kakatiya Printers ,H.NO. 24-91/72,73,74 IDA Uppal, Uppal Mandal,Medchal Malkajgiri District,Telangana, Published at,H.NO.1-5-631/276,Abedkar Colony,Old Alwal Village,Alwal Mandal,Medchal Malkajgiri District,Telangana,cell 6305539214,Editor GILAKARA SRIDHAR,RNI NO,TEL TEL/2016/71618. gmail: maroudayam20@gmail.com